ఆంధ్రసచిత్రవార

పత్రిక



23-12-66
35 పైసలు

ఉత్తరాలు

ప్రాణులూ - ప్రభావమూ

"ప్రాణులూ, ప్రభావమూ" అనే అనువాదం మీద విమర్శను 4 వ తేదీ వారపత్రికలో చదివాను. విమర్శకులు రచయిత అనువాదంలోని తప్పులు ఎన్నో చెప్పేటప్పుడు, తాము చాలా జాగ్రత్తగా వుండాలేందుకు ఈ విమర్శ ఒక చక్కటి నిదర్శనం. ఆ విమర్శలోని తప్పులను పరిశీలిద్దాం.

1. అచ్చు తప్పులు: ఇవి మన తెలుగుభాషలో అచ్చయిన ప్రతి పుస్తకంలోనూ వస్తున్నవి. ఈ అచ్చు తప్పులు రచయితకు చెందవు. అవి ప్రకాశకులకూ, ముద్రణాలయాలకు చెందినవి. ఉదాహరణకి, విమర్శకులు వ్రాసే మాతృక రచయిత పేరు "బార్కనర్ట్" అని తప్పుగా అచ్చయినది. అచ్చుతప్పులు రాకుండా వుండటానికి, ముద్రణాలయాలలో ప్రత్యేక శిక్షణ పొందిన వారుండాలి.

2. "ప్రాణులూ—ప్రభావమూ" అని రచయిత పెట్టిన పేరునే వ్యాఖ్యానిస్తూ [illegible] "Nature of living things in nature" అనే మాతృకను "ప్రాణులు ప్రకృతి" అను పేరుమార్చి వేయవలసిందన్నారు. విమర్శకులు సూచించిన పేరు ఆంగ్లంలో అర్థం "Living things in Nature" అవుతుంది. రచయిత పెట్టిన "ప్రాణులు—ప్రభావము" అన్న పేరు మాతృకలోని భావాన్ని పూర్తిగా ఇముడ్చుకుంటుందని నా అభిప్రాయం. "ప్రభావం" అనే పదానికి అర్థం "ప్రకృతి యొక్క (స్వ)భావము" అని. "స్వభావము" అంటే ఇష్టం, ఇష్టంతో వచ్చిన శక్తి ప్రభావము. అట్లా ఆలోచించిన అనువాద పద్ధతి "స్వభావము".

3. రచనా శైలిని గూర్చి విమర్శకులు [illegible] కొన్ని పుటలు అర్థం కావని విమర్శకులు వ్రాశారు. ఇది శాస్త్రగ్రంథాలన్నిటిలోనూ వుండే కష్టమే. మహామేధావులు వ్రాసిన గ్రంథాలను ఆంగ్లభాషలో చదువుతున్నప్పుడు, ఒకేసారి చదివి స్పష్టంగా అర్థం చేసుకోగలిగిన వారు చాలా అరుదు. దీనికి కారణం, శాస్త్రగ్రంథాలలో భాషకంటే భావమే ముఖ్యం.

4. సాంకేతిక పదాలకు అనువాదాలను విమర్శించడం జరిగింది. శాస్త్రీయ పదజాలాన్ని ఇదివరకే తెలుగులో నిర్వచించినట్లయితే తప్ప, ప్రతి రచయితా వాటిని సృష్టించవలసి వస్తుంది. ఇందుకు మన దేశంలో 14 ముఖ్యభాషలకూ, సంస్కృతానికి ఉన్న సంబంధాన్ని ఆస్కారంగా తీసుకుని, సంస్కృత ధాతువులను ఉపయోగించవలసి వుంది. అందువల్ల, సాంకేతిక పదాలు సరిగ్గా లేవని తోచినప్పుడు, సరియైన అనువాద పదాలను తెలియచెప్పవలసిన బాధ్యత విమర్శకులకుండాలి. ఇకపోతే జాడ్యము, అజాడ్యము, జాడ్యం గుణులు, జీవకణములు అనే పదాలు సరిసమానమైన అనువాదాలని నా అభిప్రాయం. carnivoraకు 'మాంసాహారులు' 'పూర్వదంతము'కు Premolars 'నరాలయము'కు Nervous system ''పరాహార శాస్త్రజ్ఞుల''కు Parasitologists అనేవి సరియైన అనువాదాలు కావనడం అన్యాయం. ఈ పదాలను సృష్టించిన చోట్లలో, వాటికి ఆంగ్లమూల పదాలకు ఉన్న ఉత్పత్యర్థాలను కూడా ఇచ్చివున్నారు. (ఉదా: పారా-ఇతర' సైటాస్-ఆహారము, పరుల ఆహారము తినేవి పరాహారులు). డాల్ఫిన్ మన ప్రాంతాలలో లేదు. 'గండు మీనా'న్న మాటను 'శంకర నారాయణ, Dictionary లో నుండి రచయిత [illegible] అది సరియైన అనువాదం కాకపోతే, డాల్ఫిన్‌కు తెలుగులో ఏమంటారో విమర్శకులు తెలియచెప్పవలసి వున్నది.

డా. రావుగారు తీవ్రమైన శీతోష్ణస్థితులలో కొన్ని ప్రాణులు ధాతు నిర్మాణ విధానాల కార్యముల సమన్వయము తగ్గివుంటవని చెప్పి, శీతాకాలంలో వుండే ఇట్టి స్థితిని హైబర్నేషన్ అంటారని చెప్పారు. దీని వ్యతిరేక స్థితి (అంటే ఎండాకాలంలో వుండే స్థితికి) ఈస్టివేషన్ అంటారని చెప్పారు. పూర్వాపర సంబంధము లేకుండా హైబర్నేషన్, ఈస్టివేషన్ వ్యతిరేక స్థితులని వ్రాసే [illegible] కాదని నా అభిప్రాయం.

ఇక అచ్చుతప్పుల వల్ల అర్థాలు వికటం కాలేదని విమర్శకులు మరికొన్ని ఉదాహరణలిచ్చారు.

స్పాంజిజాతి వృక్షము అనేది అచ్చుతప్పే అయి వుంటుంది. కాని పై పేరాలో (44 పే.) "బహుజీవకణ శరీరులైన జంతువులలో, అతి సంక్లిష్టము లైన శరీరములు కలవి స్పాంజీలు" అని రచయిత నిర్వచించి వున్నారనేది మనం జ్ఞాపకం వుంచుకోవాలి.

కుందేలు వంటి చిన్న జంతువు గుర్రంగా రూపొందడానికి జంతుశాస్త్ర శిక్ష్యా అవిధ్యమని విమర్శకుల అభిప్రాయం కాబోలు. ఈ ఉదాహరణను పేర్కొనడంలోని విమర్శకుల అర్థం పాఠకులకర్థం కావడం కష్టం.

కశేరుకము అనే పదం అమరంలో వాడబడి, 'వెన్ను తన్నులకంలో వెన్నెముక' (పేజీ 227) అని అర్థం ఇవ్వబడినది. "వెన్నెముకలేని జంతువులు" అనేకంటే "అకశేరుకములు" అనడం సమంజసమే. "వెన్నెముక గల జంతువులు" అనేకంటే "సకశేరుకములు" అనడం సులభం. ఇవి Invertabrata and Vertabrata అనే పదాలకు చక్కని అనువాదాలు.

ఎంటెరాన్ (enteron) అంటే ప్రేగుకాక మరేమిటి? Gastro-enteron (Gastro-stomach; enteron-intestine అని జంతుశాస్త్రంలో మేము నేర్చుకున్నాం. ఇక intestine అంటే ప్రేగు కాదంటే, సరియైన అర్థం విమర్శకులే మాకు నేర్పవలసి వుంటుంది.

"జాకాల్" అంటే నక్కజాతి జంతువనడం అశాస్త్రీయమే. కాని, శంకరనారాయణ నిఘంటువులో అట్లా పేర్కొనబడ్డది.

పక్షుల మలమును గ్వానో (Guano) అనడంలో నాకు తప్పేమీ తెలియడంలేదు.

విమర్శకులు తమ ఉదాహరణను పూర్తిగా ఇవ్వకుండా, వాక్యాలలో నుంచి కొన్ని పదాలను మాత్రమే వ్రాయడంవల్ల, విమర్శకుల అభిప్రాయాలు పాఠకులకు పూర్తిగా బోధపడలేదని కూడా నా మనవి.

ఇక చివరిమాట, పుస్తకంలో తప్పులు డా. రావు గారు సరిదిద్దించవలయునని కూడా నా కోరిక. అప్పుడు ఈ పుస్తకం మన తెలుగులోకానికి చాలా ఉత్తమమైన పుస్తకం కాగలదని నా అభిప్రాయం.

—కె. లా. శర్మ, ఎం.ఎస్.సి., పి.హెచ్.డి.
ఎంటమాలజిస్టు, ఇ.ఐ.టి. పోలి బి.మద్రాసు.

[illegible]

'చైనాలో నా అనుభవాలు' వ్యాసము పూర్తిగా చదివిన తరువాత, కాలక్రమేణం తెలుసుకోక వుండలేకపోయాను.

'చైనాలో' ఎంతటి వ్యక్త్యారాధన వుందో నాయకుడైన 'మావో'ను ఎంతగా అభిమానించి ఆరాధిస్తున్నారో చదివి తెలుసుకొని ఆశ్చర్యపోయాను.

రెడ్‌గార్డులు చేయుచున్న పనులు చదివి తుంటే.. ఆశ్చర్యము, అసహ్యం కలిగిస్తున్నాయి. వారి వింత వింత చేష్టలకు అక్కడక్కడ నవ్వు కూడ వస్తోంది. స్త్రీలకు చేసిన మంచి పనుల వల్లనూ 'మావో'ను ఆరాధిస్తున్నారని, జనాభా లెక్క లేకుండ పెరిగిపోవుచున్న (ప్రపంచములో అత్యధిక జనాభా కలిగిన దేశము) చైనాలో కుటుంబ నియంత్రణ పద్ధతులు కఠినముగా ప్రవేశపెట్టుట, కామశాస్త్రము, ఖండనము, నిషేధించుట మొదలైన పనులు చేసి 'మావో' చైనా ప్రజలను తోబరుచుకొన్నాడేమో! ఏమైనా ఇది గర్హించ వలసిన విషయమే.

జపనము మన సినిమా నిర్మాతలు (ఉత్తర సినిమా ప్రముఖులు చిత్రాలలో 'ముద్దులు' ప్రవేశపెట్టాలని కోరడము. విచారకరము.) ఈ విషయములో మాత్రము చిత్రాలలో 'నాయిక'లకు పొడువుగా బట్టలు వాడడము వంటివి చైనా నుండి ఎంతయినా నేర్చుకొను విషయములున్నవి. భారతీయ

ఉత్తరాలు

సంస్కృతిని, సౌన్దర్యాన్ని చాటి చెప్పేటట్లుగా చిత్రాలు తీస్తే ఇటు ప్రజల అభిరుచి మానసములు అటు అంతర్జాతీయ గౌరవము కలుగుటలో సందేహములేదు.

శ్రీ త్రిమూర్తి (పెనుకొండ)

న్యూఢిల్లీ లేఖ

శ్రీకృష్ణ గారి న్యూఢిల్లీ లేఖలు చదవని వారుండరు. ఎందుకంటే వారు వ్రాసే ప్రతి లేఖ ఎంతో చక్కగా, నేర్పరితనముతో వున్నది వున్నట్లుగా, నిజానిజాలని తెలియ జరుస్తూ వ్రాస్తారు. కాని 25—11—66 ఆంధ్రసచిత్రవారపత్రికలో ఢిల్లీలో నవంబరు 7 వ తేదీ జరిగిన దాని గురించి వ్రాసిన లేఖ, సత్యదూరముగాను, ఏదో ఒక రాజకీయ పార్టీని తుయ్యబట్టటానికి వ్రాసినదిగా వుంది మాత్రమే కాని, నిజానిజాలని తెలియచేస్తూ వ్రాసిన లేఖ మాత్రము కాదు. శ్రీకృష్ణ గారంటే ఎంతో గౌరవం వున్నప్పటికీ, వారిని ఇప్పుడు విమర్శించ వలసి వస్తున్నది. జనసంఘము వాళ్ళు గోవధ నిషేధము కొరకు 1 కోటి రూపాయలు వసూలు చేశారనేది పచ్చి అబద్ధము. ఆ పార్టీకి అంత స్తోమతే కనక వుంటే న్యూఢిల్లీ మునిసిపాలిటీలో ఆరుగురు సభ్యులు మాత్రమే వుండవలసిన అవసరము లేదు. ఇంక ఢిల్లీలో జరిగిన హత్యాకాండ అంతా జనసంఘమే చేసిందనటము సరికాదు. ఢిల్లీలో ప్రదర్శనకారులు పార్లమెంటు భవనము దగ్గరకు రాకపూర్వమే 11 గం. ఢిల్లీ గేటు దగ్గర అల్లర్లు మొదలయినాయి. ఈ సంగతి శ్రీకృష్ణగారు మరిచి పోయినట్లున్నారు. ఎవరో గుండగాలు, కామరాజ్ మీద జరిపిన హత్యాకాండకీ, జనసంఘానికి, దక్షిణాన వోట్లు రావటానికి అవినాభావ సంబంధము ఏమిటో? ఇదంతా ఒకళ్ళని సమర్థించి, లేదా హత్యాకాండని సమర్థించి వ్రాయుటముకాదు. మన పత్రికలు, పత్రికా విలేఖరులు, సాధ్యమైనంతవరకూ వున్నది వున్నట్లుగా వ్రాస్తే మంచిది. ఉత్తరాది వారు, దక్షిణాది వారనే భావాలని, తమ రచనల ద్వారా తీసుకొని రాకుండా వుండటము, దేశశ్రేయస్సు కొరకు ఈనాడు ఎంతైనా అవసరము వుంది. ఈ పై విషయాలని మరిచి, బాధ్యతా యుతంగా రచనలు చేయుటము, శ్రీకృష్ణ గారికి భావ్యముకాదు. ఇటువంటి రచనలు చేయుటము వలన వారి స్థాయి దిగజారి పోతున్నది.

టి. దిగంబరరావు (న్యూఢిల్లీ)

మెదడుకి మేత

బాలసాహితి సీరియల్ మెదడుకి మేత అనే శీర్షిక చాలా ఆసక్తిగా ఉన్నది. 21—10—66 సంచికలో మెదడుకి మేత ప్రారంభంలో మొదటి సమస్యని గురించి నాకు కలిగిన అభిప్రాయం తెలియ చేస్తున్నాను. 120 తులాలలోపు ఎన్ని తులాల వరకు కావాలన్నా తూచి ఇవ్వగలగాలంటే వర్తకుడి దగ్గర ఎన్ని తూనిక రాళ్ళు ఉండాలి అనే ప్రశ్నకు సమాధానాలు రాగానే వున్నవి కాని, ఆ విధముగావ రాక మొదటి విధానముతో 1,2,4,8,15 30,60 తులాల 7 రాళ్ళు, రెండవ విధానముతో 1,3,9,27,80 తులాల 5 రాళ్ళు ఉంటే రాజు చెప్పిన ప్రకారము 120 తులాలకు సరిగ్గా సరిపోతు ఎన్ని తులాల వరకు కావాలన్నా ఇవ్వవచ్చునని నా అభిప్రాయము. రచయితగారు అయిన డాక్టర్ మహీధర నళినీమోహన్‌గారికి నా అభివందనములు పత్రిక ద్వారా తెల్పవలసినదిగా కోరుచున్నాను.

చిలుకుర్తి అంజిబాబు (ఆరోగ్యవరం)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 23—12—'66

పరాభవ సం|| మార్గశిర శుద్ధ ద్వాదశి

సంపుటము : 59 సంచిక : 15

స్థాపితము :
1908

ముఖ్య సంపాదకులు :
శివలెంక శంభుప్రసాద్

సంపాదకులు :
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

చందా వివరాలు :
భారతదేశం

పోస్టుద్వారా

సంవత్సర చందా	19.25
6 మాసముల చందా	9.62
3 మాసముల చందా	4.80

ఇతరదేశాలకు
ఓడమీద (Sea Mail)

సంవత్సర చందా	32.00
అర్థసంవత్సర చందా	16.00

విషయానుక్రమణిక

ముఖచిత్రం: 'అడుగుజాడలు'లో జమున



ప్రజానాయకులు - పరిపాలన

1915 డిసెంబర్‌లో 'లండన్ సండే టైమ్స్' ఒక కార్టూను ప్రచురించింది. అది బ్రిటిష్ మంత్రివర్గానికి చెందిన కార్టూను. అందులో అందరూ 'మరీ ఆలస్యం....' అనే గీతాన్ని పాడుతుంటారు. ఆ గీతం ఇది:

'మేమంతా ఆలస్యం!
మేమెంతో ఆలస్యం!
ఇది గ్రహచారానికి సాదృశ్యం,
అవస్యం, దమ్ములున్నవాణ్ని నేనే—
నే నొక్కణ్ణే,
నే నెప్పుడూ, ఎప్పుడూ సంకోచించను
దేశ వ్యవహారాల నిర్వహణలో,
మేమంతా వేళాకళ్లదే—
వారే మా ఆలస్యానికి కారణం...,

ఇది కొంతవరకు మన కేంద్ర మంత్రి వర్గానికి వర్తిస్తుంది. ప్రతి మంత్రిగారూ నేనే దమ్ములున్నవాణ్ని, నాకే దమ్ములున్నాయి — అంటారు. అంతెందుకు? మేంమాత్రం తక్కువ తిన్నవాళ్లమా — అంటున్నారు ఉపమంత్రులు.

విపరీతమైన మరో వర్గముంది. అందులో ఖన్నా— శ్యామ్‌నాథ్ గ్రూపు ఒకటి. అధిష్టాన వర్గ సభ్యులే కాకుండా మంత్రి వర్గంలోని సభ్యులూ మళ్లీ ఎన్నిక కావడానికి హక్కుదార్లే నంటున్నారు. ఈ గ్రూపు కాంగ్రెసు హైకమాండుకు ఇది మాచించింది. ఈవిధమైన కోరిక 'స్వార్థాన్ని వీడి సేవచేయండి' అనే గాంధీ ఆదర్శాన్ని అనుసరించేదీ కాదు, 'అడిగేముందు అర్హత సంపాయించుకోండి' అనే పాశ్చాత్యుల అభిప్రాయానికి అనుకూలమైందీ కాదు.

నెహ్రూగారి పథకానికి ఇక్కడ కృతజ్ఞతలు చెప్పుకోవాలి. ఎందుకంటే ఉపమంత్రులకు కూడా పథకంలో ఎన్నో సదుపాయాలు చేసి పెట్టారాయన. ఒక మంత్రిగారు పర్యటనమనే యాత్రకు బయలుదేరుతున్నప్పుడు వారి శ్రీమతిని గాని లేదా కుటుంబంలో ఒక వ్యక్తిని కూడా తీసుకు వెళ్లవచ్చునూ— అని ఆయన ఉదహరించారు! బ్రిటిష్‌వారి కాలంలో అయితే, కార్యనిర్వాహక వర్గంలో ఏ సభ్యుడైనా సెలవుమీద స్వస్థలానికి వెళ్తున్నప్పుడు, పర్యటించడానికి వెళ్తున్నప్పుడు భర్యనొక్కర్తెను మాత్రమే కూడా తీసుకు వెళ్లవచ్చునవేవారు. ఇలాంటి ఆంక్షలు 'మంత్రుల్ని లూటీ' చేసేస్తున్నాయి పాపం! లాలా శ్యామ్‌నాథ్‌గారు సతీమణి తోడుగా కాశ్మీరు నుంచి ధనుష్కోడిదాకా, సోమనాథ్ నుంచి గౌహతీ దాకా ప్రయాణ భత్యాల ముక్కుపిండుతూ హిందూదేశమంతా యాత్రచేసి వచ్చారు. ఈ మహత్తరమైన యాత్ర అజంతాగుహల సౌందర్యాస్వాదనుతోను, రాష్ట్రానికి అతిథిగా వుంటూ కాశ్మీర్‌లోని ప్రకృతి సౌందర్యావలోకనంతోన పూర్తయింది. యాత్ర జరుగుతుండగా ఈ దంపతుల ముఖ్యబంధు వొకాయన వీరికి అడపాదడపా అతిథిగా వుంటూ వారి ఆనందంలో భాగం పంచుకున్నారు. ఇదంతా దేశ ప్రయోజనం దృష్ట్యానే జరిగింది!

లాలా శ్యామ్‌నాథ్‌గారు ప్రస్తుతం రైల్వే మంత్రిత్వశాఖలో ఉపమంత్రిగా వుంటున్నారు. ఆయనకు రైల్వేశాఖకు సంబంధించిన వ్యవహారాలు ఎంతో బాగ తెలుసు! ఆయన ఇంత ఘనమైన యాత్ర సాగించారేకాని, రైల్వేశాఖకు సంబంధించిన ఫలహార శాలల్లో ఆహారం తినడానికి కూర్చుంటే వికారం పుడుతోందని గాని, అక్కడ తేనీరు తాగ శక్యంగాకుండా వుందని గాని ఆయన వినవే లేదుట! ఆయన వైఖరినీ, చేసే సేవనీ పున: పరిశీలించకుండా ఒక కాంగ్రెసు టిక్కట్టు ఇచ్చెయ్యాలి? ఆయనకు కావాల్సినంత పలుకుబడి వుంది మరి! మవులానా ఫక్రుద్దీన్ అహ్మద్, విద్యాశాఖ మంత్రిగారు, కలకాంకర్ రాణిగారితోపాటు రాజాసాహేబ్ దినేశ్‌సింగ్‌గారు, న్యూఢిల్లీలోని శ్రీమహరాజ్ 108 ఇందర్‌జీ గుజ్రాతీగారు— వీరందరూ నెహ్రూగారి హయాం తర్వాత 'వంటింటి' మంత్రి వర్గానికి చెందిన సభ్యులు.

భారతదేశంలో ఇప్పుడు న్యాయ స్థానాలకు అంతకంతకు అన్యాయం జరుగుతోంది. అవాచారమైన, నిరంకుశమైన ప్రవృత్తులు తలెత్తి ప్రజాస్వామ్యం మీద దెబ్బ తీయటానికి తయారవుతున్నాయి. సాధువులు రాజకీయ రంగంలో చొరబడటం అనేది వక్రగతిని సూచిస్తోంది. కార్ల్ మార్క్స్ ప్రసిద్ధమైన కమ్యూనిస్టు ప్రకటనలో ప్రపంచంలోని పనివాళ్లు తెగ అంతా ఏకం కావాలి అని అర్థించారు. అందులో శృంఖలాలు విదిలించుకోవడం తప్పితే పోయేదేమీ లేదు. సాధువులు విదిలించుకోడానికి అవి కూడా లేవు. నెహ్రూ, కామరాజుల ముద్దుబిడ్డ లాలా గుల్జారీలాల్ నందా ఈ సాధువుల రాజకీయ ప్రవేశానికి ముఖ్య కారకులు.

పంజాబీసుబా వ్యవహారం

మాస్టర్ తారాసింగ్ సిక్కిస్తాన్ కావాలంటూ పోరు పెట్టారు. ఆయన సర్దార్ పటేల్ కాలంలో 'మోర్చా' అనే ఆందోళనతో ఢిల్లీకి వచ్చి శత్రుత్వాన్ని సాధించబోయారు. సర్దార్‌గారు అప్పుడేంచేశారని? మాస్టర్‌జీ ఢిల్లీలో అడుగు పెట్టీపెట్టగానే అరెస్టు చేయించి పదిలంగా పంజాబ్ పంపించి, భద్రంగా జైల్లో కూర్చోపెట్టి ఐజ్ఞాపాయనా అన్నారు. కేంద్ర మంత్రి వర్గంలో ద్వితీయస్థానాన్ని అలంకరించిన లాలా గుల్జారీలాల్ నందా 'నా హయాంలో శాంతి... శాంతి' అంటూ రాజకీయ చదరంగం ఆటాడారు. ఈ వివాదంతోనేపూర్వం బ్రిటన్ ప్రధాని ఛాంబర్‌లీన్ తొలగించబడ్డారు. 'నువ్వు చాలాకాలంగా వుంటున్నావు, దయవుంచి ఇక వెళ్లు' అని ఆయనవా పదవిలో నుంచి తొలగించడం జరిగింది. దీనికి కారణం ఆశ్రిత పక్షపాతం అనడం వుంది. అలాగే లాలా గుల్జారీలాల్ నందా గారూను. సాధు శిఖామణులు చెక్కభజన చేసింతర్వాత కేంద్రమంత్రి వర్గంలోంచి బయటికి నెట్టబడ్డారు.

శ్రీమతి గాంధీ ప్రభుత్వం ఎంత ఛిన్నాభిన్నమైందో తెలుసుకుని, ఎంత నీరసంగా వుందో పసిగట్టిన సంత్‌జీ తమ సిక్కిస్తాన్‌లో చండీగర్ చేర్చాలని పట్టుబట్టారు. ఉక్కులా గట్టిదిట్టంగా వున్న ప్రభుత్వం కొంత చనువిచ్చింది. ఎన్నికల తర్వాత ఇద్దరు

గవర్నర్లుంటారని, రెండు హైకోర్టులుంటాయని, కాని ఒకే రాజధానితో సర్దుకుపోవాలనే కొన్ని వాగ్దానాలు సంత్‌జీకి ప్రభుత్వం ఇచ్చివుంది. సంత్‌జీ శ్రీమతి ఇందిరాగాంధితో, ప్రభుత్వం గడ్డితింటుందా తింటుంది లేదా నాకు నేను కాల్చుకు చచ్చిపోతాను— అన్నారు.

ధర్మసూత్రాలకీ, న్యాయానికి విరుద్ధమైన ఈ విధానం చోద్యంగా కన్పిస్తుంది. హిందూ సాధువులు, ముస్లిమ్ ముల్లాలు, సిఖ్ సంత్‌లు, జైన మునులలో ప్రబలుతున్న ఈ విధమైన ప్రకృతి ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయగల అపాయకరమైన విషబీజం! ఇటువంటి సమస్య ఎప్పటికీ తీరేదిగాలేదు. అది స్వాతంత్ర్యానికి పూర్వం ఎలా నిలిచివుందో, స్వాతంత్ర్యానంతరమూ అలానే వుంది.

పద్నాలుగేళ్ల మంత్రి వర్గంలో స్వరణ్ సింగ్‌గారు, లోక్‌సభ స్పీకర్ సర్దార్ స్వరణ్ సింగ్‌గారు, పంజాబీసుబా కమిటీ అధ్యక్షులు సర్దార్ హుకుంసింగ్‌గారుఉన్నారు. 'వీరిలో ఎవరి తరఫున పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ గురుముఖ్ సింగ్ ముసాఫిర్ పనిచేస్తున్నట్టు? అనగా అనగా ఒకనాటి కథ: మౌలానా అబుల్ కలామ్ అజాద్ నాయకత్వంలో ముసల్మాను సోదరులందర్నీ ఒక త్రాటి మీద నడిపించి తద్వారా దేశ విభజన జరగకుండా చూడాలని మహాత్మాగాంధి ఆశించారు. ముసల్మాను లెంత దేశభక్తి పరాయణులో దేశానికి తెలియందేమీ కాదు. అలానే సిక్కు సోదరులు— అకాలీవారంత సౌమ్యులూ జాతీయవాదులూను. కాని అటువంటి అభిప్రాయం కలగడానికి ఒక్క ఉదాహరణా కన్పించడం లేదు.

సందర్భవశంగా మహారాజ్ దినేశ్ సింగ్, లాలా ఇందర్ గుజ్రాల్, పంజాబ్ ప్రభుత్వం ఏర్పడేందుకు ఎంతో కృషి చేసినవారు గనక సంత్‌జీ బెదిరింపును ఉపసంహరించుకోమంటే బాగుండేది. గోసంరక్షణోద్యమం ప్రభుత్వంలో ఎలా చోటు చేసుకుందో అలానే ఈ ఉద్యమ ప్రభావమూ ప్రభుత్వం మీద పని చేస్తుందనడానికి అవకాశం లేకపోలేదు.

లోక్‌సభ చర్చలు

డిశంబరు 5 తో లోక్‌సభ చర్చలు ముగిసినట్టే. తత్పూర్వం సభా వ్యవహారాల్ని ఒకసారి సింహావలోకనం చేద్దాం.

సెప్టెంబరు సభా నిర్వహణలో మొత్తం నలభై నాలుగు బిల్లులు ఎటూ పరిష్కరించకుండా అట్టే పెట్టి వుంచారు. అందులో ఏడు బిల్లులు రాజ్యసభ ప్రవేశ పెట్టినవే. మూడు బిల్లులు సెలెక్ట్ కమిటీ ద్వారా సూచించబడినవి. ఈ బిల్లుల విషయం అట్టో ఇట్టో తేల్చిపారేయాలనుకున్నారు. ప్రవేశ పెట్టడమంటే జరిగింది గాని బిల్లుల్ని అంగీకరించేందుకు వాయిదా వేయబడింది. ఇప్పటి కొలువు కూటమి, పదహారు పెండింగ్ బిల్లులతో మొదలయింది. ఒక విధంగా చెప్పాలంటే, సుమారుగా ఇరవై ఎనిమిది పెండింగ్ బిల్లుల దాకా ప్రభుత్వం ఉపసంహరించేసింది. లిస్టులో మరో పన్నెండు కొత్త బిల్లులు చేర్చబడ్డాయి. చట్టం మరోసారి 'హా పరువా' అంటూ మొర పెట్టుకుంది. చాల తక్కువ ప్రాముఖ్యం గల విషయాలకోసం ఆవేశమైన తగాదాలు లేచాయి. ప్రతిపక్షంవారు క్రిందటిసారి రక్తం రుచి చూశారనే చెప్పాలి. వారిప్పుడు మరింత బలంగా ప్రభుత్వాన్ని ఓ వూపువూపి వేశారు. ఒకళ్ల పరువు ప్రతిష్టలొకళ్లు తీసుకోవడం వినోదమైపోయింది. ఇది కొందరు కాంగ్రెసు నాయకుల ఆనందం మేరకు ప్రతిపక్షంవారు చేసిన పని!

సభలో ఇలాంటి మునుగులో గుద్దులాటకు కారణం ప్రభుత్వమే. లార్డ్ మౌంట్‌బాటెన్ పండిట్ నెహ్రూగారికో సలహా యిచ్చారు. అప్పటినుంచి ఆత్మరక్షణకు రెండోమార్గంగా ఉపమంత్రుల సంఖ్య పెరిగిపోయింది. ఇక్కడ మనం 'పర్కిన్సన్స్ లా' కు కృతజ్ఞత అర్పించుకోవల్సివుంటుంది. ప్రయోగాత్మకంగా పరిశీలించి చూసినట్టయితే ఈ ఉపమంత్రులు సచివాలయంలోని మామూలుగాజరిగేపనిలో అభివృద్ధికి ఆటంకంగా నిలబడుతున్నారు. అంతకంటే మరో ప్రయోజనమేమీ వున్నట్టులేదు!

తమ ఉద్యోగుల కిచ్చిన కార్ల సంఖ్య ప్రభుత్వానికి ఇసుమంతకూడా తెలియదుట! మరీ నిరనుకూల వాతావరణంలో ఇబ్బంది పడిపోయి—'ఈ విషయమైన సమాచారం సేకరించబడుతోంది. కొద్ది రోజుల్లోనే సభముందుంచుతాం.' అంటూ నిరంతరంగా జాప్యంచేస్తూ వస్తోంది ప్రభుత్వం. ఇలాంటివే మంత్రుల యాత్రలు, మంత్రుల యిళ్లలో గృహోపకరణాలు, వారి వారి ఎలక్ట్రిసిటీ, టెలిఫోన్ బిల్లులూను. వీటన్నిటికీ ప్రభుత్వ సమాధానం ఒకటే ఒకటి. మంత్రుల పర్యటనలో ఎంతమందినైనా, ఎవరినైనా కూడా బెట్టుకు వెళ్లవచ్చునా అనేది వివరణ కోరే విషయం.

'చట్టానికి సంబంధించిన వ్యవహారాలు చాలా చక్కబెట్టాల్సినవున్నాయి! ఎంతకన్నా ప్రాముఖ్యమైన విషయాలు కొం డున్నాయి! అత్యవసర విషయాలకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి గనక—భాషా చట్టాన్ని ఆవలికి నెట్టండి' అని దేశీయాంగమంత్రి ఇటీవలి లోక్‌సభకు చెప్పారు. భాషావాదంతో దక్షిణాదిన అల్లకల్లోలం చెలరేగినప్పుడు, లాల్‌బహదూర్ శాస్త్రిగారు భాషా చట్టాన్ని వాగ్దానం చేసివున్నారు. అప్పటినుంచి ఢిల్లీకి సంబంధించిన బిల్లులు సుమారు పన్నెండుదాకా ప్రతిపాదించబడ్డాయి. అందులో చాలావరకూ అంగీకరించబడ్డాయి! ఆందోళనకి కూడిన వాదానికి ఆత్మరక్షణ కాదిది. కాని, ప్రభుత్వం మంచి కార్యాల్ని సాధించుకోవాలి అంటే ఆందోళనే శరణ్యమనే ధోరణి ఇది.

గాంధిజీ పవిత్ర సత్యాగ్రహాల అండతో గోవధ నిషేధ కార్యక్రమం ఇంకా కొనసాగుతూనేవుంది. ఈ ఆందోళన మూకుమ్మడి దౌర్జన్యాలకు, నందాగార్ని కేంద్ర మంత్రివర్గంలోంచి వెలివేసేందుకు దారి తీసింది. ప్రధాని ఈ సందర్భంలో మంత్రుల పునర్విభజన చేయాల్సివచ్చింది. అందుకోసమని ఆర్థికమంత్రి శచీన్‌చౌధురి గారిని, వాణిజ్యమంత్రి మనూభాయ్ షా గార్ని రాజీనామా చేయమన్నారట. అదే సందర్భంలో, కృష్ణమీనన్‌గారు ఉత్తర బొంబాయినుంచి ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆమె కోరికకూ బలం చేకూరలేదు. దీనివల్ల మనకు తెలుస్తున్నదేమిటీ అంటే విచ్ఛిన్నమైపోయిన 'సిండికేట్' మళ్లీ బలాన్ని కూడదీసుకున్నదీ అని.

పార్లమెంటులో క్రొత్త విధానాలుగాని, దేశంలో ఆర్థిక పరిస్థితిగాని, శాంతి భద్రతల విషయంగాని ప్రధాని సొంత

[illegible] తృప్తికరంగా [illegible] అంగీకరించినదానికంటె ఇప్పుడున్న పరిస్థితి మరింత అధ్వాన్నమయివుంది. కాంట్రాక్టు కుదిరిన విధానానుసారంవల్ల, కాంట్రాక్టుల్లో విపరీత భావాలవల్ల, కార్యనిర్వాహకశక్తిలో దక్షత శూన్యమైనందువల్ల దేశానికి వాటిల్లిన నష్టం ఇంతా ఇంతాకాదు. ఈ నష్టాన్ని ప్రధానమంత్రి ఇప్పటికీ తీర్చలేరు. ఇప్పుడు కావాల్సింది కరిపాలనేచ్ఛలో పటిష్ఠ విధానావలంబన.

తుత్తునాగం పరిశ్రమ

విదేశీ నిపుణుల అభిప్రాయం ప్రకారం జింకు, తగరము మనదేశంలో విరివిగా దొరుకుతుంది. ఈ సమృద్ధి హిందూ దేశానికి స్వయంపోషకంగావుంటుందని కూడా కొందరంటున్నారు.

సీసం ఇప్పుడు ఎక్కువగా దొరకడం లేదు. అందుచేత ఈ పూత పూసిన మొలికలు తిరిగిన ఇనపరేకుల (గాల్వనైజ్డ్ కారోగే

సర్వాధిక్లిష్టం

టెడ్ ఐరన్‌షీట్స్) వాడకం తగ్గిపోయింది. ఇప్పటివరకు ఇవి వాడుతున్నవాళ్లందరూ పాదా రేకుల్ని ఉపయోగిస్తున్నారు. ఎక్కువ కాలం మన్నేందుకు పైటివిూద రంగులు పూసి ఏదోరకంగా ప్రయోజనం పొందుతున్నారు.

1965—66 సంవత్సరానికి మొత్తం 7,14,214 టన్నుల 'జి. పి. షీట్స్' కావాలని దేశంలోని వివిధ సంస్థలు తెలిపాయి. దేశవాళీ రకం 60,000 టన్నులు మాత్రమే సప్లయి చేయబడ్డాయి. దిగుమతి చేసుకున్న 1,665 టన్నుల షీట్స్‌తో కలిపి 1965—66 సంవత్సరంలో మన దగ్గర 85,855 టన్నుల జి. పి. షీట్స్ వున్నాయి. పూర్వం వున్న అవసరాల్ని తీర్చడానికని ఈ 60,000 టన్నులు సప్లయి చేయబడ్డాయి.

దేశంలో పలుచోట్ల ఖనిజాల్ని శోధించేందుకు ప్రభుత్వం 1966 లో సంకల్పించింది. అమెరికా ప్రభుత్వం 3.5 మిలియన్ డాలర్లను ప్రాజెక్టుకయ్యే విదేశీ మారకద్రవ్యాన్ని సమకూర్చేందుకు అంగీకరించింది. మొత్తం నలభై సంవత్సరాల్లో అప్పు తీర్చే పథకం ఇది. మొదటి పది సంవత్సరాలకు ఒకటిశాతం వడ్డీ, తర్వాతి ముప్పయి సంవత్సరాలకు 2.5 శాతం వడ్డీతో అరవైవక్క దఫాలుగా అప్పు తిరిగి ఇచ్చేవిధంగా ఈ ఒడంబడిక జరిగింది. ఖనిజానికి సంబంధించిన సర్వే వ్యవహారమంతా చూడ్డానికి అమెరికాకు చెందిన ఒక సంస్థ పూనుకుంది.

ఉదేపూర్‌లోని ప్రాజెక్టు పూర్తయిందని ఖనిజాలశాఖకు సంబంధించిన మంత్రి పార్లమెంటులో చెప్పారు. ఇది 1965 కు సంబంధించిన పరిశ్రమ. ఇటీవల ఒక ఫ్రెంచి సంస్థ కూడా యిలాంటి ఒప్పందం ఒకటి చేసుకుంది. కొద్దికాలంలోనే కావాల్సినంత సీసాన్ని దేశం సమకూర్చుకో గల్గుతుందని ఈ వేర్వేరు సంస్థలు పేర్కొన్నాయి.

మరో కాంట్రాక్టు ఈ సంవత్సరారంభంలో జరిగివుంది. పోలెండుకు చెందిన ఒక సంస్థ దీని అధ్వర్యం వహించింది. ఈ ప్రాజెక్టు విశాఖపట్టణంలో నెలకొల్పాలని ఉద్దేశించింది. నాల్గవ ప్రణాళికలోనే నెరవేర్చాలనే ఒక అభిప్రాయం వుంది. ఈ ప్రాజెక్టు గురించిన రిపోర్టుల్ని 1966 సెప్టెంబరులో ప్రభుత్వం ఉపసంహరించింది. అందుకు కారణం నాల్గవ ప్రణాళికలో దీనికి అవకాశం లేకపోవడమే అని వేరుగా చెప్పక్కర్లేదు.

కెనడాకు చెందిన మరోసంస్థ కూడా ఒక ప్రాజెక్టు నెలకొల్పేందుకు చూస్తోంది. వచ్చే సంవత్సరంలో కొన్ని ఏర్పాట్లు జరగడానికి అవకాశం వుంది. ఇది పూర్తిగా ప్రయివేటురంగానికి చెందిన వ్యవహారం.

బ్లూ సీల్

టాల్క్

శరీర దుర్గంధనివారిణి అయిన
*హెక్సక్లోరోఫీన్‌తో కూడినది

బ్లూ సీల్ టాల్క్ సాధారణమైన శరీర దుర్గంధ నివారిణులు ఇవ్వలేని రక్షణను ఇచ్చే ప్రత్యేకమైన శరీర దుర్గంధ నివారిణి అయిన హెక్సక్లోరోఫీన్‌తో కూడియున్నది. సుగంధపూరితమైన బ్లూ సీల్ టాల్క్‌ను ప్రతిరోజూ ఒంటిమీద జల్లుకోండి ... అది అతి చక్కని కొలోన్ వలె తాజా హాయి నిస్తుంది. మృదువుగా, హాయిగా ఉంచుతూ చర్మమునకు రక్షణయిచ్చి కాపాడుతుంది.

*హెక్సక్లోరోఫీన్ అంటే ఏమిటి:

మన దేశమువంటి ఉష్ణోగ్రత ఎక్కువగల దేశాల్లో చెమటకు సంబంధించిన సమస్యలు అతి కఠినమైనవి. చెమట పట్టడంతో చర్మముపైన సూక్ష్మజీవులు కలిగించే దుర్గంధమునకు దారి తీస్తుంది. బ్లూ సీల్ టాల్క్ జల్లుకొంటే అది చర్మాన్ని సూక్ష్మ జీవులనుండి చెడ్డ వాసనలనుంచి కాపాడుతుంది.— దీనికి కారణం బ్లూ సీల్ టాల్క్ హెక్సక్లోరోఫీన్‌తో కూడి ఉండడం. హెక్సక్లోరోఫీన్ ప్రపంచమంతటా అంగీకరింపబడిన శరీర దుర్గంధ నివారిణి.

— తాజా హాయి
గొల్పుతూ
రక్షణయిచ్చే టాల్క్

బ్లూ సీల్ టాల్క్ మీడియం,
ఫ్యామిలీ సైజుల డబ్బాలలో దొరుకుతుంది

చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్
(పరిమితమైన బాధ్యతతో
యు. ఎస్. ఏ.లో స్థాపితము)

WTP 4360





ఊరంతటినీ చలిగాలి చల్లగా కౌగిలించుకుని లాలిస్తోంది. అప్పుడు రాత్రి ఒంటి గంటయింది. వెన్నెల పచ్చని నైలాన్ శాలువలాగ రోడ్డుమీద పరుచుకుంది. ఊరంతా చలిగాలి ఒడిలోపల ఒదిగి నిద్రపోతోంది. ఆ వెన్నెల చలిరాత్రిలో ఊరంతా వణుకుతున్నా, అప్పుడే రెండో ఆట సినిమా చూసి, సైకిపచ్చి నిలబడ్డ ప్రభాకరం మాత్రం ఏమాత్రం వణకటం లేదు. సినిమా హాల్లోంచి వచ్చిన జనం అంతా ఆతృతతోబాటు వెళ్ళిపోయేదాకా అతడలాగే నిలుచుని, వెన్నెలనీ, చలినీ చూసి చాలా ఆనందించేడు. అందుక్కారణం అతను ఆ వేళ వేసుకున్న తెల్లకోటు. ఆ కోటు పుటెన్ తోనో, మూగ్ మల్ తోనో, లేక రెండిటి మిశ్రమంతోనో చేసిన దానిలాగ చాలా అందంగా వుంది. ముత్యాల పొగుడి ముచ్చటగా పేర్చినట్టు చాలా బావుందా కోటు. ముంజేతులని పూర్తిగా అధిరోహించి ... తొడుక్కున్నా, ఆ ఆనందంతో అందుకున్న మంచు ముక్కలాగ చాలా మనోహరంగా వుందది. అలాగే మరో ఐదు నిమిషాలు నిలబడి, చాలా చల్లదనాన్ని కూడగట్టుకుని వచ్చినా ఏమీ చెయ్యలేని చలిని చూసి నవ్వుకుని, కొస్త దూరంలోనే వున్న అతిథ్యైన హోటల్ వేపు నడిచేడతను.

* * *

ప్రభాకరానికి పంథొమ్మిదేళ్ళున్నాయి. అతను బి. ఏ. ఆఖరి సంవత్సరం చదువుతున్నాడు. అవేలో తిరిగొచ్చిన వాళ్ళన్నయ్య సంవత్సరం క్రితం స్కాలర్‌షిప్ మీద ఫారిన్ వెళ్ళకముందు, రెండు సంవత్సరాల క్రితం ప్రభాకరం ఓ ఇంగ్లీషు సినిమా చూసేడు. ఆ సినిమాలో గొప్పతనాన్ని అతను మెచ్చుకోడమే కాక, ఆ సినిమా అంతటికీ హీరో వేసుకున్న తెల్లని కోటు చూసి చాలా అబ్బురపడ్డాడు. మైమరిచిపోయేడు. అతని మనసునిండా ఆ కోటు ... కప్పుకుని ముత్యాల హారంలా పెనవేసుకుపోయింది. ఆ ఒక్క 'కోటుసీను' కోసమే అతనా సినిమా మూడు సార్లు చూసేడు. నాలుగోసారి చూడలేకపోయినందుకు చాలా విచారించేడు. అతని జీవితంలో మరచిపోలేని స్మృతుల్లో అదొకటి "అలాంటి కోటుంటేనో?" అనిపించిందతనికి. "వుంటే ఇంకేం కావాలి? స్వర్గం ఆ కోటులోకాక ఇంకెక్కడుంది?" అని కూడా వెంటనే అనిపించిందతనికి. ఆ కోటు నతను చలిగాలిలో వెచ్చని తోడుగానూ, ప్రియాతి ప్రియమైన ప్రేయసిగానూ వూహించుకున్నాడు. ఆ కోరిక నతను హృదయంలో పదిలంగా దాచుకుని, ఆ కోటు లేనందుకు బాధపడుతున్నా— ఆ కోటు లేనితనమనే అసంతృప్తికి, నిత్య నూతనంగా తల్పుకొనే సినిమాలో పాతస్మృతిని పొరగా అడ్డువేసి తృప్తి పడేవాడు. అప్పుడప్పుడు కలల్లో ఆ కోటు వేసుకుని, కొన్నేపు విహరించి కళ్ళు తెరిచి నిట్టూర్చేవాడు.

అందమైన ప్రభాకరంలో, చాలా అందమైన ఆ కోరిక రెండేళ్ళు పెరిగేక, నగిలిన మబ్బులలోంచి వచ్చిన వెన్నెల వెలిగినట్టు అదృష్టం వాళ్ళన్నయ్య స్కాలర్‌షిప్ రూపంలో వచ్చి పలకరించింది. వాళ్ళన్నయ్య ఫారిన్ వెడుతూ "నీకేంకావాల్రా?" అని అడిగినప్పుడు అతవాకోటుని అంగుళంగుళం వర్ణించి "ఆ కోటు— అమ్మ అలాంటి కోటే కావాలన్నయ్యా!" అన్నాడు. వాళ్ళన్నయ్య, "తప్పకుండాన్రా! కానీ అంత చిన్న కోరికా?" అన్నాడు. అప్పుడు ప్రభాకరం "అంతే నన్నయ్యా! అమెరికా అంతటినీ తెచ్చినా వాకొద్దు. ఆ కోటే కావాలి. మర్చిపోకు నీ." అన్నాడు.

ఆ తరవాత సంవత్సరం పాటు అతను, భక్తాగ్రేసరులు దేవుడికోసం తపస్సు చేసినట్టు ఆ కోటుకోసం తపస్సు చేసేడు. పన్నెండు నెలల పాటు ఆశా, ఆతృతా రెండు ముఖమల్ రెక్కలుగా మారి ఆ కోటు రూపంతోబాటు అతని మనసులో విడుపు లేకుండా విహరించేయి.

"అంత పెద్దదేశం వెళ్ళిన అన్నయ్యకి ఇంత చిన్న, తమ్ముడి కోరికా జ్ఞాపకం వుంటుందో లేదో" అని ప్రభాకరం మొదట సందేహించాడు.

కాని, "నువ్వు బాగా చదవరా. నువ్వడిగింది తెస్తాలే!" అని వాళ్ళన్నయ్య మొదటి ఉత్తరంలో రాసింది మొదలు, ఆ ముందు రోజుదాకా అతను ప్రతిరాత్రి పన్నెండుదాకా గదిలో బల్బుతోబాటు బోలెడు ఆశని కూడా వెలిగించుకుని చదివేడు. ఆకోటు రూపం అతనిలోకి తెల్లని చక్కని ఉత్సాహాన్ని విపరీతంగా ఉత్పత్తి చేసింది.

ఆఖరికి ఆవేళ అన్నయ్యొచ్చేడు. ప్రభాకరం కాలేజీనుంచి ఇంటికి వెళ్ళేసరికి అన్నయ్య వున్నాడు. ఇదివరకన్నా అందంగా తయారయ్యేడు. అతను, ప్రభాకరాన్ని తన గదిలోకి తీసికెళ్ళి, భుజంమీద తట్టి, తన పెట్లోంచి కోటు తీసి ఇచ్చినప్పుడు, ప్రభాకరం కళ్ళకి ఇంకా అందంగా, తపస్సు ఫలించిన తరువాత ప్రత్యక్షమైన దేవుడంత అందంగా కనిపించేడు.

అంతకు ముందు, వోసారి ప్రభాకరం కోటు కోసం పడే ముచ్చట చూసి వాళ్ళింట్లో యాభై రూపాయలిచ్చి కోటు కొనుక్కోమన్నారు. అతను కొనబోతూ కోటు కొనటానికి బయల్దేరుతుంటే, ఓ స్నేహితుడొచ్చి, "ఒరేయ్ ప్రభూ! పరీక్ష ఫీజు! ఆఖరి రోజు." అని చెప్పేడు. వాడి గుండె ప్రభాకరం గుండెల్లో బాధపెరిగి పోయి, అతనికా డబ్బు ఇచ్చేసింది. ఆ తరువాత డబ్బు పోయిందని ఇంట్లో చెప్పి తిట్లు తిన్నాడతను. మరోసారి వాళ్ళ నాన్నగారే ఓ తెల్లని కోటు తెచ్చేరు. ఆ కోటు బాగానేవుందిగాని.. అతని కోర్కె స్థాయికి దూరంగానేవుంది. అతడా కోటుతోనే తృప్తి పడదామని సిద్ధపడేసరికి దాన్ని చుట్టపు చూపు కొచ్చిన ప్రభాకరం మామయ్య కొనుక్కెళ్ళేడు. ప్రభాకరం ఆలోచించి, కాదనలేక నవ్వి, ఇచ్చేసేడు.... అందువల్ల అతను ఇప్పటిదాకా వూహల్లో తప్ప, కోటు వేసుకోడం జరగలేదు. ఆ కోర్కె విత్తనం అతని మనసులో మొలకెత్తి, పెరిగి మహా వృక్షంగా మారి పోయింది.

కాని, చిన్నచిన్న గ్రామాలు పోయినా మహాసామ్రాజ్యాన్నే ఒక్కసారి జయించినట్టు అవకాశాలు రెండు మూడు పోయినా, అమెరికానుంచి అన్నయ్య తెచ్చిన అతి అందమైన కోటు అతనిదైంది. అన్నయ్య చాలా మంచివాడు... చెల్లికి రిస్టువాచీ తెచ్చేడు. అమ్మకి దంతపు నగిషీ పెట్టె తెచ్చేడు. నాన్నగారికి చక్కని చేతికర్ర తెచ్చేడు. అందరికీ సంవత్సరం పాటు పెరిగిన అప్యాయత తెచ్చేడు. తనకి తనడిగిన కోటుతో బాటు ఎంతో సంతోషాన్ని తెచ్చేడు. అంతేకాక సినీమాకి వెళ్ళమని పది రూపాయలిచ్చేడు. ఆరాత్రి అమ్మ చేసిన స్వీట్లతో బాటు హాయిగా భోంచేసి, చలిగాలిలో, ఇంట్లో వద్దంటున్నాసరే ఆ కోటు వేసుకొని ప్రపంచాన్నంతటినీ జయించినంత గర్వంతో సినీమాకి బయల్దేరేడు ప్రభాకరం. చలి హెచ్చుగా చల్లగా వున్నాసరే, అతనికి వెచ్చగా హాయిగా వుంది. పచ్చని వెన్నెల ఆ తెల్లని కోటు మీద పడి తెల్లగా విరిసింది.

* * *

ప్రభాకరం మనసులో పట్టని ఉత్సాహం ఒలికిపోయి ప్రపంచమంతా పాకిపోయింది. సినిమాహాల్లో అందరూ ఆ కోటు వంకే చూసేరు. ఆ తరువాతకూడా అతనెప్పుడు వేసుకున్నా, అందరూ ఆ కోటు వంకే చూసేవాళ్ళు. "ఇది నా జీవితానికి వెలుగు. నా వస్త్రాలంకరణం. వేసుకునే కోరికే ఈ చలిలో ఇది నా ఒంటికి చక్కని వెచ్చని ప్రేయసి. నా ప్రాణంపోయినా ఈ కోటు వదలను." అనుకున్నాడు ప్రభాకరం. అలా అనుకుని కాస్త లాగి కుడివైపు చుట్టి పోయినా, సంతృప్తిగా నడవటం ప్రారంభించేడు.

అతను తెల్లని చలిలో వెచ్చగా నడుస్తూ స్వాగతం ఫంక్షన్ గురించి, తను చేయబోయే పాటల గురించి ఆలోచించేడు.

"ఈ కోటు వేసుకుని 'డాన్స్' చేస్తే అందరూ ఆశ్చర్యంతో పడిపోతారు. అమ్మాయిలు ప్రేమతో పడి చస్తారు. అబ్బాయిలు గుమ్మెత్తిపోయి తనకే ప్రైజిస్తారు. ఫంక్షన్లో ఈ కోటు వేసుకొని స్టేజెక్కి ప్రైజ్ తీసుకుంటాను. మర్నాడే, తను ప్రేమిస్తున్న, తన నింకా ప్రేమించని అమ్మాయి వచ్చి తనని ప్రేమించకపోతే, "కోటు మీద ఒట్టు" అంటుంది..."

పెరిగిపోతున్న మల్లెపందిరిలాంటి కోటు పునికి నీడల్లో, ప్రతి ఆలోచనా అందంగా విశ్రమిస్తోంది.

వెచ్చదనం లేని వెన్నెల చలితో బాటు కలిసి చల్లగా కాస్తోంది. కుబేరుడికి కోపం వచ్చి విసిరేసిన ముత్యాల్లాగ ఆకాశంలో నక్షత్రాలు మెరుస్తున్నాయి. చలి, మంచి వాడి మనసంత చల్లగా వీస్తూ, శత్రువుల పగంత జోరుగా కమ్మేస్తోంది.

ప్రభాకరం మెయిన్రోడ్డు లోంచి టర్నింగు తిరిగేడు. ఓ నాలుగైదడుగులు నడిచేడు. వాళ్ళింటికి ఇంకా రెండు సందులూ, మూడు ఫర్లాంగులూ వుంటుంది. ఇంతలోనే ఆ చలిగాలిలోంచి అస్పష్టంగా, "బాబూ!" అన్న పిలుపు వణుకుతూ వచ్చి అతని చెవిలో పడింది.

ప్రభాకరం ఆగిపోయాడు. వెనక్కి చూసేడు. అతనికి నాలుగైదడుగుల దూరములో మ్యునిసిపల్ కాలువ పక్కని, ఓ ముసలివాడు పడున్నాడు. అనుకోకుండానే ప్రభాకరం అటు నడిచేడు.

ఎందుకోగాని, ఆవేళ మ్యునిసిపల్ దీపం వెలిగే వుంది. చాలీచాలని దీపపు కాంతి వెన్నెలతో బాటు అతని మీద పడుతోంది.

అతని వయసు ఎంతో సరిగా చెప్పడం కష్టం. అతని శరీరం సగం వంగిపోయింది. [illegible] పెరక్కపోవడం వల్ల

చలి

అది పెను చలిగాలికి కూలిపోయిన చెట్టు మొదలులా వుంది. అతని కళ్లు ఎన్నాళ్ల క్రితమో వెలుగుని మర్చిపోయి, చావుకోసం— ఒక్క చావు కోసం మాత్రమే ఎదురు చూస్తున్నట్టున్నాయి. అతను—ఎన్నోవందల ఏళ్ల క్రితం, తను జీవితం కంటే ఎక్కువగా ప్రేమించిన వ్యక్తి మరణ వార్త విని, విచారంలో లీనమైపోయి, ఇంకా కొంచెం కూడా తేరుకోని వాడిలా వున్నాడు.

చిరుగులే బట్టకన్న చాలా ఎక్కువగా వుండి అతని వొంటి మీద వుండలేక చలికి అదిరిపోతున్న చొక్కా, ఎప్పుడో రైలుకింద బుర్ర పెట్టేసిన వాళ్ల నాన్నదై వుంటుంది. అతని మోకాళ్ల దాకా వున్న చిరుగుల పంట్లాం, చేతికి ఎదిగివచ్చి కష్టాల్నీ, ఇంట్లో దరిద్రాన్నీ భరించలేక పారిపోయిన అతని పెద్దకొడుకుదై వుంటుంది. అతని ముందున్న డొక్కు అతనిదే ఐవుంటుంది. ఎన్నో రోజులనించీ అన్నం ఎలా వుంటుందో చూడకపోయినా, అతనింకా ఆ ఘోరమైన చలిలో, రాలిపడానికి సిద్ధంగా వున్న ఎండుటాకులా వణుకుతూ బతికే వున్నాడంటే ఆ గొప్పతనం దేవుడిదై వుంటుంది. ఇలా, కష్టాలని తప్ప మరి వేటినీ ఎరుగక, దరిద్రం, నిరాశ తప్ప మరేవీ తెలియక, ఎందుకు బతుకుతున్నాడో జవాబు తెలిసికోలేక, పగలూరాత్రీ తన మీద ధూళిని వదిలేసి పోతున్న కార్లని చూస్తూ, అందని సుఖాలని చూడలేక చూస్తూ, నిప్పుల గుంపులాంటి ఎండల్నీ, బాణాల్లాంటి వర్షాలనీ, ఇప్పుడు త్రాచుపాము కాటుల్లాంటి కటిక చలినీ అనుభవిస్తున్న అతను ఇంకా ఇలా బతికే వున్నాడు. ఆ తప్పూ దేవుడిదే ఐ వుంటుంది.

అతను ఆ పెను చలిగాలికి విపరీతంగా, ఆ వూరి జమీందారు గారు ఫేను ముందు నిలబడిలెక్క పెడుతున్న వంద రూపాయల కాగితాల్లాగ వణికిపోతున్నాడు. పెనుపులి నోటికి చిక్కిన చిలకలాగ అతను భయంకరమైన చలిలో నాదిగిపోతూ కదిలిపోతున్నాడు.

అతన్ని చూడగానే ప్రభాకరం మనసు అదోలా ఐపోయింది. అతని గుండెల్లో ఏదో మాటల కందని భావం మసగ్గా మెదిలి, మరునిముషంలోనే మనసునంతటినీ కమ్మేసింది. అతనొక్క సారిగా తన వున్నా హోన్నంతటినీ మరచిపోయేడు. కోటు వేసుకున్నాక, అతను మహారాజైనట్టు ఫీలయేడు. కాని ఇప్పుడలా లేదు. తను మహారాజైన తరవాత, సామ్రాజ్యంలోని ప్రజలందరూ చచ్చిపోయి, రాజ్యమంతా శ్మశానంగా మారిపోయినట్టుంది.

"అతనికీ పెళ్లాం పిల్లలూ వుండి వుంటారు. వాళ్ల కళ్లలోనూ నిరాశ నిర్నిమేషంగా మెదులుతూ వుండి వుంటుంది. వాళ్లు బహుశా, మరొక్కరోజు తిండిలేకపోతే చచ్చిపోయేందుకు సిద్ధంగా వుండి వుంటారు." వాళ్లన్నా లేకపోయినా అతన్ని చూస్తుంటే ప్రభాకరం ప్రపంచాన్ని మరిచిపోయేడు. అతనికి అనుకోకుండానే దుఃఖం వెల్లువలా పొంగి వచ్చింది. ఎన్నో ఆలోచనలు అతని మనసులో పరమ వేగంగా పరిభ్రమించేయి. అతను జేబులోంచి పావలా కాసు తీసి చేతిలో పట్టుకుని, మరొక్కసారి వంగి ఆ ముష్టివాడి కళ్లలోకి చూసేడు.


చలిగాలి చాలా జోరుగా వేస్తోంది. ఆ పెనుచలిగాలికి అతను మంచుముక్కలు మీదకి వేస్తున్నట్టు భయపడిపోతున్నాడు. విపరీతంగా బలంలేని చెట్టు ఆకు భయంకరమైన సుడిగాలికి వణుకుతున్నట్టు, వణికిపోతున్నాడు. ఏదో చెప్పుదామని చెప్పలేకపోతున్నాడు. ఏదో చెయ్యాలని చెయ్యలేకపోతున్నాడు. ఆ చల్లని పెనుచలితో అతను అప్పుడే పరీక్ష పాసైన పదహారేళ్ల కొడుకు, ఒక్కడే కొడుకు చచ్చిపోతే, ఆ దుఃఖాన్ని భరించలేని అమ్మ పెదవుల్లాగ వణుకుతున్నాడు.

అప్పుడతని కళ్లలోకి చూసిన ప్రభాకరం మనసులో పెద్ద దృశ్యం మెదిలింది. ఎన్నో వేలమంది ఆర్తనాదాల నణచుకొంటూ చలికి వణికిపోతూ, ఆకల్ని అణచుకోలేక బాధన్ని భరించలేక వరదల్లాంటి కన్నీళ్లతో ఏమీ తోచక అలమటించిపోతున్నారు. వాళ్లందరూ అస్తిపంజరాల్లా వున్నారు. జీవంలేని కళ్లతోనూ, జీవితాలతోనూ, వాళ్లంతా శవాల్లాగున్నారు.

"మరి వీళ్లందరి గతి ఏం కావాలి?" అని అతని మనసు పెద్దకేక పెట్టింది.

ఆ తరవాత ఆ కళ్లలోంచి ప్రభాకరం మనసులోకి ఏ మానవత్వపు కిరణాలు ప్రసరించి కమ్ముకున్నాయో, ఏ త్యాగపు విత్తనాలు మొలకెత్తి మహావృక్షాలుగా విస్తరించి, ఏ దేవత్వపు పూవుల్ని పూసేయో, ఏ గుండెల్లో నిద్రపోతున్న కరుణరసపు కమ్మని కలలు మేల్కొని యదార్థ దృశ్యాలుగా మారేయోకాని, అతని మనసులో ఓ చక్కని తెల్లని మెరుపు మెరిసింది.

అప్పుడు ప్రభాకరం చేతిలోని పావలా కాసుని తిరిగి కోటు జేబులోనే పడేశాడు. ఆ తరవాత అతను తన ప్రియాతిప్రియంగా ప్రాణంతో సమానంగా ప్రేమించిన తెల్లని,



చలి

శాయాని కోటు విప్పేడు. విప్పి, కాగితంలా వణుకుతూ చిరిగి ఎగిరిపోతాడేమోననిపించే ఆ ముష్టివాడి మీద కప్పేడతను. కప్పి ఓ ఐదు నిమిషాల పాటు అతని కళ్ళ పక్కే చూస్తూ వుండిపోయేడు.

ఆ కళ్ళలో వెలిగిన భావాల భాషని ప్రభాకరం మనసు చదివింది. ఆ కళ్ళలోని వెయ్యిదీపాల వెలుగుని అతని మనసు చూడ గలిగింది. ఆ కళ్ళలో కదిలిన కమ్మని సంతృప్తిని, అతని మనసు కడలి పొంగు లాటి సంతోషంతో కౌగలించుకుంది.

మరి కాస్సేపటికి ఆ కళ్ళలోంచి మానవత్వపు మకరందాన్ని గుర్తుకు తెస్తూ కదలిన కన్నీళ్ళలో అతనికి మనిషి జీవితంలో పరమార్థం కనిపించింది.

వణకడం మానేసినా, ఏమీ మాట్లాడ లేని అతని పక్క ఆఖరిసారి చూసి, అతని భుజం మీద తట్టి, వెనక్కి తిరిగి నడవడం ప్రారంభించేడు ప్రభాకరం.

లోకాన్నంతటినీ మంచులో ముంచి నట్టు చాలా చల్లగా వుంది. చలిగాలి వెర్రెత్తినట్టు విపరీతంగా వేస్తోంది.

ఐనా ప్రభాకరానికి చలి వేయడంలేదు.

చలిలో కూడా ఎంతో హాయి, చాలా ఏళ్ళ తరవాత కలుసుకున్న అమ్మ చేతో ఇచ్చిన వెచ్చని పాలు తాగి, అమ్మ గుండెల్లో తలదాచుకుని పడుక్కున్నట్టు చాలా హాయి గానూ, వెచ్చగానూ వుందతనికి. అంత చలిలోనూ అతనికి చక్కని వెచ్చదనం తోచింది.

అతని తెల్లని చొక్కా చలితో ఆడు కుంటూ ఎగురుతోంది. చలితో బాటు కలిసిన వెన్నెల, అతని మీదపడి అందంగా మెరిసింది. ●





టప్పా టైము కావచ్చిందని కవర్ల మీద హడావుడిగా ఎడ్రసులు రాస్తున్న డిస్పాచింగ్ గుమాస్తా వెంకప్ప పక్కనజేరి అతని చెవి తెగకొరికేస్తున్నాడు. టి. యె. పెద్ద గుమాస్తా దశరథరామయ్య. అతి రహస్యంగా, "బుచ్చిలింగం ఇంకా ఆఫీసుకి రాలేదు కారణం తెలుసా?" అని ప్రశ్నార్థకంగా కళ్లల్లోకి చూశాడు

"ఏమో నాకేమి తెలుసూ?" అని నోరు వెళ్లబెట్టాడు వెంకప్ప.

"పట్టి బుద్ధావతారం!" అని విదిల్చి కొట్టి తన సీట్లోకి వెళ్లిపోయాడు దశరథ రామయ్య.

"పీడిల్లు బంగారంగానూ! సంగతి చెప్ప కుండా ఉడాయిస్తావేమిటీ?" అని సణుక్కున్నాడు వెంకప్ప ఆమట్న, చేతిలో పేనా చేతిలోనే వుంచుకుని, ముహమ్మాద క్రాపు ఎగసన దోసుకుంటూ, ఉత్సాహంగా లేచి దశరథరామయ్య దగ్గరికి వెళ్లి, టేబిలు అంచున వేళ్లాన్చి వొంగి నిల్చున్నాడు.

"ఒరేయ్ క్యాంపుక్లార్కుగా వేయించు కుందామని వెదుకుతున్నావాయేమ నీకు తెలివితక్కువా, తెలితక్కువా! ప్రయత్నం తక్కువా, పాకులాట ఎక్కువాను. కసింత పరిస్థితులు పరజూచుకోనక్కర్లా? ఆఫీసులో అరుణ తారక వస్తే, సూర్యోదయానికి కూకుని అర్కోదయానికి లేస్తావు. ఏమి లాభం? ఎక్కడున్నావే గొంగళీ అంటే వేసిన చోటనే ఉన్నానందిట" అని మళ్లీ తోమి, తోమి వదలిపెట్టాడు దశరథరామయ్య. బుచ్చిలింగం ఇంకా ఆఫీసుకి రాకపోవటానికి తను కచేరీలో అన్సురుస్సురుమంటూ మణిగి పోటానికి లంకె ఏమిటో, ఎంతకీ లంగ రందక, తలగోక్కున్నాడు వెంకప్ప.

కొత్త మేనేజరు రాగానే సూపరెంటు దొర దగ్గర క్యాంపుక్లార్కుగా వేయించు కుందామని కాచుక్కూచున్నాడు వెంకప్ప. అది మేనేజరు చేతిలో పని. పాత మేనేజరు దగ్గర పాచిక పారలేదు. కొత్త మేనేజరు నయినా మంచి చేసుకుందామని ఆశ. గుమాస్తా లోకంలో క్యాంపుగుమాస్తా అంటే కొంత హోదా గల ఉద్యోగం, మొట్టికి క్లార్కులో సరిసమానమైనా క్యాంపు క్లార్కు అంతస్తు వేరు. దివాణంలో కుక్కకి సమేతగా ఒక దాబా దర్పమూ ఉంటుంది. అట్లానే, క్యాంపుక్లార్కు అన గానే, దొరగారి అంతరంగిక కార్యదర్శి అన్న హుందాగిరీలో నలుగురిలోనూ అను తుంది. సబ్ ఇన్‌స్పెక్టర్ల దగ్గరా, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ల దగ్గరా, పబ్లిక్కులోనూ ఒక మర్యాదా, ఒక మన్ననా పుణికి పుచ్చుకునే హోదా అది. అందులో పని తక్కువ పలుకుబడి ఎక్కువ. ఉన్నపళంగా దొరగారికి వొత్తులు వొత్తడం, బంగళాలో వున్న ప్పుడూ, క్యాంపుల్లో వున్నప్పుడూ, దొరగారి కూడా కూడా వుండాలి. వారి కెప్పుడేవి కావాల్నో అవి చూసుకోవాలి. అమర్చి పెట్టాలి. దొరగారి సమక్షంలోకి ఎవరేపని మీద వచ్చినా సర్వసాధారణంగా క్యాంపు క్లార్కు ద్వారానే వ్యవహరించాలి. దొరగారు ఎవరినైనా నేరుగా చూసినా, పలకరించినా, హోదాకి తగని పని కింద లెక్క. దొరగారు నిద్రపోతున్నారా? మేలుకొని వున్నారా? దొరగారు ఖుషీగా వున్నారా?, చిటపట లాడు తున్నారా?— ఇట్లాంటి సమాచారానికి, బంగళా ముందు గదిలో బైఠాయించిన క్యాంపుక్లార్కు మహాశయుడు ఒక టెలి విషన్ సెట్టులాంటి వాడు. ఇకపోతే— అదొక చిదంబర రహస్యం.— కాస్త చెయ్యి తడిజేసు కుందుకు వీలూపాలూ వున్న తేనె మాగాణి అది. ఆఫీసు గుమాస్తాలలో ఎవరో ఒకర్ని

[illegible] మేనేజరు గారి దాక్షిణ్యాలకొగ్గా చేస్తుంటారు.

దానికి వెంకప్పకి పోటీగా బుచ్చిలింగం తయారయ్యాడిప్పుడు. అతి వచ్చిన అతి కొత్త.

బుచ్చిలింగం మెయ్యబోతే ఆవుల్లోకి, తన్నబోతే దూడల్లోకి దూరి తలాయించే రకం. ఏ మేనేజరొచ్చినా కాకాపట్టి తనకే సీటు కావలిస్తే ఆ సీట్లో వేయించుకుని, కడుపులో చల్ల కదలకుండా అంగరంగ వైభవంగా కాలక్షేపం చేసుకుంటూ వస్తున్నాడు. అతగాడి ఆట కట్టించడం బ్రహ్మ ప్రళయంగా వుంది.

కొత్త మేనేజరు అవ్వాళ మెయిల్లో దిగాడు. బుచ్చిలింగం స్టేషనుకి వెళ్లి ఆయన్ని ప్లాట్‌ఫారం మీదనే అందిపుచ్చుకుని, స్వాగతం పలికి, అప్పుడే తోటావాళీన్ ప్రారంభించాడు. వెంకప్ప సరేసరి. ఆఫీసులో జుట్టు పిరబోసుకుని, కాళ్లు విరగదొక్కుకుంటున్నాడు. దశరథరామయ్య తట్ట లేవగానే ఉలిక్కిపడి మేలుకుని, గబగబ రిజిస్టరు కవర్లు టపాలార్డర్లికిచ్చేసి పెన్ను ముడిచి జేబులో పెట్టుకుని, ఇన్‌ఛార్జి ఎక్కవుంటెంటు గారి అనుమతి తీసుకుని, ఒక్క బిగిని ఆఫీసునించి బైట పడ్డాడు.

దశరథరామయ్య సర్వీసయిన సీనియర్ అప్పర్ డివిషన్ గుమాస్తా. సలహాకనీ సంప్రదింపుకనీ, వెంకప్పే కాదు చాలామంది లోయర్ డివిషన్ గుమాస్తాలు ఆయన మీదనే ఆధారపడుతుంటారు.

మేనేజరు వస్తూనే సకుటుంబంగా కేసరి పల్లి వారి సత్రంలో దిగారు. వెంకప్ప వెళ్లేటప్పటికి మేనేజర్ తిరువెంగళాచార్లుగారు రిపాటు ముగించి, హాలులో గుమ్మానికి ఎదురుగా వాలుకుర్చీ మీద ఆసీనులై మాగన్నుగా కోడి నిద్రపోతున్నారు. వారి ఛాతీ కింద పొత్తికడుపు వగైరా తానలు తానలుగా మడతలు పడి వున్నాయి. పైన దృష్టి సారిస్తే తప్ప ఆపడుకున్నది వృద్ధాప్యంలోకి జారుకుంటున్న ఒకానొక విశ్వస్తు కాదుగదా అన్న సందేహం తీపట్టాన తీరదు. తిరువాళ్ళనకి ముందు దిద్దితీర్చిన కొట్టేవామాలు ఫాలభాగాన్ని అతిక్రమించి, మిరిసే నున్నని బట్టతల మీదకి ఎగబ్రాకేందుకు ఉద్యమిస్తున్నాయి. వెంకప్ప గుమ్మం దగ్గర నిలబడి చిన్న దగ్గు దగ్గాడు. అది [illegible] అదెవర్నిగారి [illegible] కాదు, "[illegible] వారు?" అని పోరగా చూశారు. ఒక గుడ్ మార్నింగ్ కొట్టి, "నేను వెంకప్పని సర్. డి. పి. ఒ.లో డిస్పాచింగ్ గుమాస్తానండి" అని తెలియజెప్పుకున్నాడు. డి. పి. ఓ అంటే జిల్లా పోలీసాఫీసు. కూచోమని సైగ చేశారు మేనేజరుగారు. వెంకప్ప పక్కనే బెంచీ మీద కూచున్నాడు. చాలాసేపు పిచ్చాపాటీ మాట్లాడుకున్నారు. మేనేజరుగారు. పాయిలా పోయిలాగా వున్నారని మురిశాడు వెంకప్ప.

ఆ సాయంత్రం పేట పేటంతా గాలించి, పవర్‌పేటలో ఐడేటిపార్కు దగ్గర, జి. యన్.టి. రోడ్డు పక్క సందులో వుంచి వసతయిన ఇల్లొకటి కుదిర్చిపెట్టాడు. చకచక మేనేజరుగారి సామానొగ్గట్టా రిక్షాల మీద కెక్కించి తెల్లవారేసరికల్లా ఆ యింట్లో ప్రవేశపెట్టాడు. మర్నాడు దశరథరామయ్య చెవిలో, "పునాది కట్టుదిట్టం చేసుకున్నాను గురో" అని వూదాడు. "శుభం" అని తృప్తిగా నవ్వాడు దశరథ రామయ్య.

నాలుగురోజులు పోయింతర్వాత "కార్యక్రమం ఎందాకా వచ్చిందిరా వెంకా?" అని పలకరించాడు దశరథరామయ్య. "ఏదో దేశవాళీ పద్ధతులున్నాయిగా మనకి—మేనేజర్ గారు ఆఫీసు పని ముగించుకుని బైట అడుగుపెట్టగానే కామవరపు జీడిలా పట్టుకుంటున్నా. ఇంటికి వెడుతుంటే పెంపుడు అల్సేషియన్ కుక్కలా కూడా పడుతున్నాను. ఇంటిదాకా వప్పగించి, "సెలవండీ" అని తలవంచి, గూడలెత్తి నమస్కారంపెట్టి ఇష్టంగా నవ్వి చక్కా వస్తున్నా— అప్పుడప్పుడు కాస్త చేతి చమురు భాగోతమున్నా, మొహమాటపెట్టి, తోవలో హోటలికి లాక్కెళ్లి కన్నీటి నీళ్లు కతికిస్తున్నా" వొంగి చెవిలో ఏకరువు పెట్టాడు వెంకప్ప.

"అదగ్గదీ— హృదయానికి అడ్డదారి పొట్టలోంచి వుందిరా అబ్బీ" అని భుజం తట్టాడు దశరథరామయ్య.

"మారి దేవుడు మేలుచేస్తే చిన్న క్లాసులు చదువుతున్న పిల్లకాకు లెవరేనా ఉన్నారేమోనని కూపీ తీస్తున్నా ట్యూషన్ పెడదామని...చాలా?"

"ఇవన్నీ పాసిరకం కాకాపట్లురా వెంకులూ.. క్లాస్‌గా పోవాలి. అసలు ఆ బుచ్చిలింగం తన బ్రహ్మాస్త్రం ప్రయోగించాడో... [illegible] తన [illegible] రామయ్య.

"అదేమిటి గురో?" [illegible] చూశాడు వెంకప్ప.

"ఏ మేనేజర్ని పట్టినా [illegible]డురా వాడు. ఇంద్రుడంటాడు. చంద్రుడంటాడు. మీ వర్చస్సు బ్రహ్మవర్చస్సంటాడు. మీరు బుద్ధికి బృహస్పతులంటాడు. దానితో, ప్రతిమేనేజరూ వాడి గాలానికి తగులుకుంటున్నాడు" [illegible] సీలింగు వేపు చూసి దవడలు గీరుకున్నాడు దశరథరామయ్య.

"అయితే నేనూ అవెత్తు [illegible]" అన్నాడు వెంకప్ప ఆవేశంగా.

"ఏ ఎత్తు?"

"అదే.. వెళ్లి.. ఏక [illegible] ముందూ చూడకండా".

అది వెంకప్పవల్ల కాదని దశరథరామయ్యకి తెలుసును. బుచ్చిలింగాని [illegible] అది కొట్టిన పిండి. మాటలతో [illegible] రేస్తాడు. ఒక్కొక్కసారి వాడు [illegible] తున్నట్టే అగుపించదు కూడా. దశరథరామయ్య కళ్లజోడు తీసి, చేత్తో పట్టుకుని, చిటికెల వేలితో చుట్టనుసి [illegible] వెంకప్ప చెవిలో ఒక చిన్న ఉపాయం చెప్పాడు.

"అంతేకదా..బస్" అని చక్కా [illegible] వెంకప్ప.

బుచ్చిలింగం, ఇదివరకు మేనేజర్ల దగ్గర నువ్వెంత వాడవంత వాడవని తైరుగొట్టి తన పబ్బం గడుపుకుంటూ వస్తున్న దావతు ఒక చిన్న చాడీ చెప్పాలి కొత్త మేనేజరుకి చెప్పి ఆ ఇంద్రజాలంలో మేనేజరు పడిపోకుండా ముందే జాగ్రత్తపడాలి. మర్నాడు సాయంత్రం కాఫీహోటల్లో మసాలాదోసె బిగించి, గ్లాసులోసేమ్యా పాయసం చెంచాతో కలుపుకుంటున్న గోరువెచ్చని [illegible]యలో మేనేజరుగారి చెవిలో మెల్లిగా ఊదాడు వెంకప్ప.

"అట్లాగుటోయ్' అప్పుడే నా దగ్గర వల్చపల్చగా పొగడ్తలు ప్రారంభించాడప్పీ!" అని నొప్పేసుకుని, ముక్కు పొడుందట్టీ తీసి ఒక్కఘాటైన పట్టు పీల్చి కండవా మీద పడిన దుమ్ము చిటికెన వేలితో దులుపుకున్నారు మేనేజరుగారు.

"అంతేసాక.. నేను చెప్పలేదండి? ప్రతి మేనేజర్నీ ఇట్లాగే కుషామత్ చేస్తూ వుంటా

ఉండి... ఇప్పుడు యస్. పి. దగ్గర క్యాంపు క్లార్కు నియామక మొకటుంది గదా సార్" అని ఎగసన దోశాడు వెంకప్ప. పనిలో పనిగా నాలుగు సమిధలు తగిలించాడు కూడా. "నీ కెందుకూ? ఆ ముఖస్తుతికి లొంగనుగా నేనూ" అని హామీ యిచ్చారు మేనేజరుగారు నవ్వుతో. అప్పుడే, గరంగరంగా పట్టించిన సేమ్యా పాయసంలోని తరితీపులు తళుక్కున మెరిశాయా నవ్వులో. మీసాల కొసల నంటుకున్న తడి, జేబు రుమాలుతో తుడుచుకుంటూ, మేనేజరుగారు యధోచితంగా పరాకుగా వున్నట్లు అభినయిస్తున్న సమయంలో, సెర్వరు దించిన బిల్లు చేజిక్కించుకున్నాడు వెంకప్ప. ఇద్దరూ కవుంటరు దగ్గరకి దారితీశారు.

అయితే, తాడిదన్నే వాడి తలదన్నే నేర్పరి బుచ్చిలింగం. ఏ మాట కామాటే చెప్పుకోవాలి. బుచ్చిలింగం మాటుకు ఒకళ్ల మీద చాడీలు చెప్పే తన పని సాధించుకునే కుచ్చితాలకి మాటుకుపోడు. అందుచేత ఆఫీసులో ఎవళ్ళకి వాళ్ళు "వాడికి ఉచ్చమూ నీచమూ లేదు. ఛత్రాణా పొగడ్తలు వాడికే చెల్లును వాడి తంటాలు వాణ్ణి పడనిస్తే సరిపోయె. వాడితో పోటీకి దిగాల్నంటే, అతి నికృష్టంగా, చేతులు నాకే వాడి పక్కని మూతులు నాకే వాడల్లే తయారు కావాలి" అని ఉపేక్షించి వాడి మానాన వాణ్ణి వదిలి ఊరుకున్నారు.

కొత్త మేనేజరు రాగానే బుచ్చిలింగం మామూలు తంత్రంగా స్తోత్రపాఠాలతో ముంచెత్తడం ప్రారంభించాడు.

ఒకనాడు మేనేజర్ చకచక కాగితాలు చూచుకుంటున్నాడు. టేబిలు పైన ప్యాడ్ మీద ప్యాడ్ పెట్టేస్తున్నారు గుమాస్తాలు. పక్కని టెలిఫోన్ తిరుగుతుంటే నెత్తిపైన తెల్లవెంట్రుకల గుత్తి విడిపోయి, కదన్నవంటి పెట్టుకుని ఉండలేక, ఊడిపోనూలేక ఏక తొక్కిసలాడుతున్నాయి. విడిపోయిన చొక్కా గుండీల మధ్యనించీ జంఝం పోగు తొంగి చూస్తోంది. బుచ్చిలింగం వచ్చి నిలబడ్డాడు. టెరీకాటన్ పాంట్, టెరిలిన్ ఓపెన్ షర్టు మీదకి వేసుకున్నాడు (క్రాస్ కటింగ్ మీసకట్టు—పాపిడి కటూ మిటూ కెరటాలు కెరటాలుగా మిసమిసలు చిమ్మకొంటో దిగజారిపోతున్న క్రాఫ్ టిప్‌టాప్‌గా వున్నాడు. మేనేజరు గారు కాస్సేపటికిగాని తలెత్తలేదు. తలెత్తగానే బుచ్చిలింగం అటెన్షనయి, "తమరు పేపర్లు చూస్తుంటే ప్రపంచం మరిచిపోతారు సార్.. ఎంత దీక్ష! ఎంత పట్టుదల! ఏ మేనేజర్లో వుండదు సార్ ఇంత ఏకాగ్రత? తపస్సంటే ఇదీ అని అర్థమవుతుంది. సార్ ఇన్నాళ్ళకి నాకు" అని వెంకటేశ్వర సుప్రభాతమల్లె వల్లించాడు. ముసిముసి నవ్వుకున్నారు మేనేజరుగారు. చిత్రమేమిటంటే, అట్లాంటి సందర్భంలోనే వెనక ఓసారి అతగాడి ప్రసంగం మరోలా నడిచింది. అప్పుడు బుచ్చిలింగం తన గదిలోకి రాగానే వ్రాసుకుంటున్న కాగితాల్లోంచి తల పైకెత్తి, "ఏమిటిలా వచ్చావ్?" అని పలకరించారు. "అర్జంటు కాయితముంది సార్" అని తన చేతికిచ్చి "అబ్బ ఎంత పనిలో మునిగిపోయినా, అన్ని వేళలకీ నికారున్న పహారాయిస్తోనే వుంటుంది సార్..కవిత్వంలో అష్టావధాన మెరుగుదు కాని, కచేరీలో అష్టావధానం మీకే చెల్లింది సార్" అని డమడమాల బండిలాకూడా పడ్డాడు. హఠాత్తుగా వెంకప్ప సేమ్యా పాయసమీద ఇచ్చిన హెచ్చరిక గుర్తుకొచ్చి, ఠీంగా నవ్వబోయి నవాడల్లా గమ్మున మువునంలోకి తిరోగమించి, మొదలకుండా ఊరుకున్నారు మేనేజరుగారు. అక్కడికీ, రెండుమూడు తడవలు, బుచ్చిలింగం తనని అంతరిక్షాని కెత్తుతుంటే, తను ఇబ్బందిగా, "ఇటా టోయ్?" అనీ, వ్యంగ్యంగా, "అంత గొప్పవాడినటోయ్ నేనూ?" అనీ, తల పంకించి వెనక పక్క గదిలో నించి పరకాయించి చూస్తున్న వెంకప్పకేసి ఒక్కసారి కండ తిప్పి కన్ను గీటి, సాభిప్రాయంగా నవ్వి "అతని మాయాజాలంలో పట్టంలేదులే" అని మూగసైగగా హామీలందిస్తోనే, వచ్చాడు. "అమ్మయ్య" అనుకుని నిబ్బరంగా ఊపిరి తీసుకుంటోనే వున్నాడు నిప్పటికప్పుడు వెంకప్ప. అయినా, మేనేజరుగారి అప్పుడప్పుడూ ఏమాత్రం ఫుంఖత్వం జరుగుతూనే వుంది.

* * *

ఆవేళ సూపరింటెండెంటు దొర క్యాంపుకి వెళ్ళాడు. అంచాత, ఆఫీసు చప్పున మూసి, ఇంటి కొచ్చేశారు ఆచార్లుగారు. స్నానాదికాలు ముగించుకుని నిపిట్టుగా తరవాత పేముకుర్చీలో కూచుని పక్కనే ట్రిపాడ్ మీద పాన్దాను పెట్టుకొని, నాగపూర్ సున్నం రాసుకుని, ఆవేళ తుని సబ్ ఇన్‌స్పెక్టరు అస్తారుబడంగా తెచ్చియిచ్చిన కవటాకులు నములుతో, లవంగమూ, జాపత్రి జాజికాయా, కాచూ, కాస్తంత కవిరిముక్కా ఒక్కొక్క అరలో నించి తుంపి నోట్లో వేసుకుని, పంచపాళీలో పచారు చేస్తున్నారు. కిటికీ పూచలలో నించీ గచ్చుమీద పడుతున్న ట్యూబులైటు వెలుగు గళ్ళుగళ్ళుగా విభాగమై, ఆయన అడ్డు వచ్చినప్పుడు చెరిగిపోయి, అడ్డు తొలగగానే మళ్ళీ చారలు చారలుగా విచ్చుకుంటోంది. గుమ్మం ముందు, "మాతా అన్నపూర్ణేశ్వరీ", అంటో మాదా కవళం వాడు. ఇంట్లో ఇల్లాలింకా అన్నం పెట్టకముందే మంచి చేసుకుంటున్నాడు. "ఫో ఫో" అంటో ఒక్క కసురు కసిరి ఆచార్లుగారు ఆలోచనలో పడ్డారు. మధ్యాహ్నం బుచ్చిలింగం విసిరిన విసురు బుడగ లేస్తోందాయనలో. బుచ్చిలింగం ఆవేళ ఒక డ్రాఫ్టు లెటర్ పెట్టాడు దొరగారి సంతకానికని. అది సరిగాలేదనిపించి దానిని పూరాగా కొట్టేసి తను సొంతంగా వ్రాసి పెట్టాడు. చేర్పులూ మార్పులూ లేకుండా అది దొరగారి సంతకమై వచ్చింది. ఆ కాయితం భుజమ్మీద వేసుకుని ఏకాయెకీ తన దగ్గరకొచ్చి "చూశారా సార్. ఒక్క తుడుపు లేదు స్మండీ.. మీ డ్రాఫ్టింగ్ చూచి యస్. పి. దంగయి పోతున్నాట్ట సార్" అని కోశాడు బుచ్చిలింగం.

"ఎవరు చెప్పారోయ్?" అని ప్రశ్నించాడు తను.

"అదేమిటి సార్.. కొత్త మేనేజరు గారొచ్చారని, జిల్లాలో వున్న పోలీసు సిబ్బంది యావత్తూ మల్లగుల్లాలు పడిపోతుంటేనూ" అని చక్కాబోయాడు బుచ్చిలింగం.

నిజానికి బుచ్చిలింగం మాటిన ప్రశంసా వాక్కులో అంత అతిశయోక్తి లేదు. తను మంచి వ్రాతగాడినని తిరువెంగళాచార్లుగారికి గట్టి నమ్మకం. ఆమాట కొస్తే కొందరు దొరలచేత "బాగా వ్రాశావయ్యా మిస్టర్ ఆచారీ" అని ముఖప్రీతిగా కాక మనఃపూర్వకంగానే అనిపించుకున్న ఘట్టాలు కొన్ని లేకపోలేదు తన సర్వీసులో. అదస్తే వెయ్యనిదానికి కాట్లకుక్కల్లా మీదబడ్డ

తిరికే కన్పించని ప్రతి ఉదయము
కల్గే మానసిక సంక్షోభాన్ని
తొలగించుకోండి






ప్రెస్టీజ్‌తో నిమిషాలమీద వంట చేయండి

పొద్దుట - ఇంట్లో అందరికి తినిపెట్టుతుంటూ వంటవండి పెట్టాలి. మతి చలించచేయడానికిదిచాలు. అందుకే ప్రెస్టిజ్ ప్రెషర్ కుక్కరుతో సునాయాసంగా నిమిషాలమీద వంట తయారుచేయవచ్చు.

శీఘ్రత, భద్రత, సౌలభ్యత అతి త్వరగా ఒకే విధంగా వంట చేయడానికి అవసరమయ్యే పరిశుభ్రమైన ఆవిరి ప్రెస్టిజిలోనిండా ఉంటుంది. కాలము, డబ్బు, ఇంధనపు ఖర్చుకూడా మామూలు కన్న వంతుకు తగ్గిస్తుంది అంతేగాక భద్రతతో సౌలభ్యతతో కూడినది. 12 ఏళ్ల వయస్సు పిల్లలుకూడా దీనిని ఉపయోగించవచ్చు. ఈనాడు 300,000 గృహిణులు సగర్వంగా ప్రెస్టిజ్ సదుపాయాలను అనుభవిస్తున్నారు-నేడే ఒకటి కొనండి.



Prestige

ప్రెస్టిజ్-జీవితాంతరం
ఉపయోగపడే
ప్రెషర్ కుక్కర్

– తయారుచేయువారు: టి. టి. (ప్రైవేట్) లిమిటెడ్ ప్రెస్టీజ్ గ్రూప్ లిమిటెడ్ ఇంగ్లండ్ వారి లైసెన్సుతో

చేయిందానికి "ఎవడి కోసం చేస్తున్నావ్" అన్న ధోరణిగా దులిపి పారేసే ఒక చెత్త ఒక మొహర్బాని లేక మహాకర్కోటకుడులని పించుకున్న దొరలచాత. అంచాత, బుచ్చి లింగం తన 'సెన్‌మెన్‌షిప్' అంటే కలం పోటు పటిమని గురించి పలికిన ప్రశంసా వచనం ఏదో ఆషామాషీగా, కేవలం తనని కాకా పట్టడానికేనని నమ్మబుద్ధి కాలేదు. మొట్టమొదటి సారి అతని చిత్తశుద్ధిని శంకించాలిసిన పని లేదనిపించింది. దొరగారు నిజంగానే మెచ్చుకుని వుండాలి. ఈ గాను గెద్దు పేనుగ బ్రతుకులో చెయ్యని పనికి మరక అంటించే వాడేగాని, చేసిన పనికి ఘనం చేట్టే వాదుడేడి? అట్లాగని తనలో దుర్గుణాలూ, లోపాలూ లేవని, ఆచార్లు గారికి అనుకోబుద్ధి కాలేదు. ఉండవచ్చు. అవి తన అవగాహనకి దూరంగా ఉండి ఉండ వచ్చు. తన వ్యక్తిత్వంలోని గరిజ పైవాళ్ళ కళ్ళల్లో నెరుసులుగా మెరమెరలాడుతూనూ ఉండవచ్చు. కాని, తనలో కొన్ని చెప్పుకోదగ్గ సుగుణాలున్నమాట మాత్రం నిజం. అవిప్పుడు ఆసాములెవరయినా మెచ్చుకోలుగా వేలు పెట్టి చూపినప్పుడు, తను ఎగిరి గంతెయ్యకపోయినా, అంతర్గతంగా ఏదో ఒక విధమైన తృప్తి కలగడం సహజం. దానిని అహంకారం కింద, ఆత్మశ్లాఘ కింద లెక్క పెట్టుకో నవసరంలేదు. ఇకపోతే ఈ బుచ్చి లింగం తనని మాటిమాటికీ అగ్గిసోత్ వుంటుం ఈ వెంకప్ప కెందుకు అంబష్టంగా పరిణమించాలి అని? ఒకవేళ బుచ్చిలింగం తనని క్యాంపుక్లార్కు పోస్టు కోసం మంచి చేసుకుందామని ఈ ఎత్తు ఎత్తుతున్నాడని అనుకున్నా, వెంకప్ప మాత్రం తక్కువ తిన్న దేమున్నది? ఆ మాటకొస్తే, 'అతగాడు అడపాదడపా సందు దొరికినప్పుడల్లా తన గొంతు కాస్త కాస్త తడిజేస్తూ రావడంలోని అంతర్యమేమిటి లేకపోతే? మనస్సు మహా చెడ్డది. అటు తిరిగి, ఇటు తిరిగి బుచ్చిలిం గానికి సుముఖంగా తన అంతరాత్మ అర్జీ లెంట్లు పేర్చి పెడుతోందా తన ముందు ఆ వెంకప్ప వార్నింగివ్వనే ఇచ్చాడు ముంద స్తుగా.

'గీ' అని మ్యునిసిపాలిటీ సైరన్ మోగింది. పక్క సర్దుకుని, ఆవలింత లొస్తుంటే, చిటికలు వేసుకొంటూ "రామానుజ" అనుకొంటూ దోమ తెర దించారు మేనేజరుగారు.

ఉబ్బులింగడు

ఆదేసమయంలో, బుచ్చిలింగం బోనులో పెద్దపులిలా తన గదిలో గాబరాగా తచ్చాడు తున్నాడు. బుచ్చిలింగం, బ్రహ్మచారి. బెర్కిలీ సిగరెట్టు పీకలు గదిమూలల ఒకటొకటే పోగుపడుతున్నాయి. మధ్యమధ్య పేము కుర్చీలో కూలబడుతున్నాడు. కాలిన సిగ రెట్టు కిటికీలో నుంచి గిర్రున గిరాటు కొట్టి రివ్వున లేచి కొత్త సిగరెట్టు వెలిగి స్తున్నాడు. విడుస్తున్న సిగరెట్టు పొగ మెలికలలో చిక్కుపడినట్టు ఆలోచనలు పరిపరి విధాల పోతున్నాయి. పీడలంటర్లు కునికిపాట్లు పడుతున్నాయి. మేనేజరు కొరుకుడు పట్టంలేదు. తన పొగడ్తలు కృత్రిమంగా మోగుతున్నాయేమో గదా! ఎప్పుడూ గురి తప్పలేదు మరి. వెనక కాసు రాజుగారని ఓ మేనేజరుండేవాడు. మనిషి అష్టవంకర్లుగా ఉండేవాడు. అమూలం నుంచీ ఈ మూల దాకా నోరూ, అందులో గులకరాళ్ళు పేర్చినట్టు గొగ్గిగొగ్గిగా పళ్ళదొంతరా, పొక్కుతా గోరిల్లా పోలికలతో ఉండేవాడు. ఆయన్ని పట్టుకుని "సార్! తెలియదుగానండి మీరు అందమైన వారు సార్" అన్నాడంతే. "ఒక కోణంలో నుంచి చూస్తేనేగాని మీ అందం కళ్ళకి కట్టదు" అన్నాడు. "సృష్టిలో ఏ ప్రాణికయినా సరే దానిని అందంగా చూచే కన్ను ఎక్కడో ఒకచోట ఉండితీరిందే" అన్నాడు. దాంతో ఉల్లాసీదా అయిపోయి "రైట్" అన్నాడు. ఆ మేనేజరు. ఆయన సంతసేపు మభ్య పెట్టడం? నేల మునగ చెట్టుకి ఎంతకాలు కట్టాలి? ఆ తరవాత ఆ మేనేజరు బుచ్చి లింగాన్ని చాటుకి పిలిచి అంతరంగికంగా తాను ఎప్పుడో సాధించిన దండయాత్రల రొమాన్సులు వర్ణించి చెప్పాడు కూడాను. తన పొగడ్తలు పనిజేసినట్టు ఇంతకు దాఖలా ఏమి కావాలి?

అక్కడికీ, ఇష్టాగోష్ఠిలో ఉండగా ఒక సారి యధాలాపంగా, "క్యాంపు క్లార్కుగా ఎవరిని వేస్తారు సార్" అని తను బైట పడ్డాడు కూడాను కొత్త మేనేజరు దగ్గర. "ఎవరివో ఒకరిని వెయ్యాల్సిగా" అని కప్పదాటు వేశాడు. ఇట్లాగయితే ఇంకం కప్ప గద్దలా తన్నుకుపోగలడు!

* * *

ఆరోజు రానే వచ్చింది. మేనేజరుగారి సిఫార్సుతో ఆవేళే కాయితం సూపర్నెంటు దొరగారికి టపాల్లో వెడుతుంది. మేనేజరు గారు ఆఫీసు కొచ్చారు. పది గంటలకే గుడ్‌మార్నింగ్ కొట్టి హాజరుగా నిలబడ్డాడు బుచ్చిలింగం. టేబిలు మీద వున్న హాజరు పట్టీలో ఒక పొడి సంతకం గిలికేసి గుమాస్తాలంతా, ఒకరి తరవాత ఒకరు "చెక్క భజనకి ఉపక్రమించావా నాయనా?" అన్నట్టు బుచ్చిలింగం వంక ఒకసారి చురు క్కున చూచి తమతమ సీట్లలోకి జారు కుంటున్నారు. రాగానే ఆచార్లుగారు కుర్చీకి జారగిలబడి, కాస్సేపు అలుపు తీర్చుకోవడం ఆనవాయితీ. ఆసందున, వింజామరలుపట్టి కైవారాలకి దిగుతుంటాడు బుచ్చిలింగం. ఆవేళ ఆచార్లుగారి శుచీశుభ్రతలల్ని గూర్చి ప్రసక్తి వచ్చింది. "మొన్నటి మేనేజర్ని సార్—" అంటూ ఎత్తుకున్నాడు. మేనేజరు గారు తమ దంతాల సందుల్లో ఇరుక్కున్న తాంబూల శేషాన్ని అగ్గిపుల్లతో కెక్కిరించు కుంటున్నారు. వారిక మీదకి తెచ్చుకున్న పక్క పలుకుల్ని తుబుకు తుబుక్కున వూస్తూ ఒక సన్న తుప్పర విడుస్తున్నారు. ఆ జడివానకి గురి కాకుండా అసింటా సర్దుకోవాలిసిన మెళుకువలు వారి సమీ పంలో వున్న తాబేదార్లు చూచుకోవలిసిందే మరి. అంత పరిశుభ్రమైన అలవాట్లు శ్రీవారివి. బుచ్చిలింగానికి మాత్రం తిరువెంగళాచార్లుగారి ప్రసన్నమూర్తిలో కలిక బంగారమూ, కడిగిన ముత్యమూ మెరుస్తూ ప్రకాశిస్తున్నయి.

ఉన్నట్టుండి ఒక బాంబ్‌షెల్ విసిరారు మేనేజరుగారు.

"ఏమోయ్ బుచ్చిలింగం నీ పురాణం కట్టిపెట్టేహను. నీ పొగడ్తలకి ఉబ్బి తబ్బిబ్బై పొయ్యేదిలేదు తెలిసిందా?" అని దళసరి కళ్ళద్దాలపై అంచుల మీద నుంచీ, చిమ్మెట్టు మీదకి దూకబొయ్యే ముందు గోడ మీద బల్లి పాటుగా చూశారు. అంతవరకూ కోటలో పాగా వేశానని మురుస్తున్న బుచ్చిలింగం, ముయ్య తప్పుతుంటే దెయ్యా లైటి కొచ్చిందేమో అనుకుని, ఒక్కసారి గతుక్కుమన్నాడు. ఆపట్న, బిక్కచచ్చిపోయిన కంఠస్వరంలో గుడ్లు మిటకరిస్తూ, "అదేమిటి సార్ అట్లా అంటున్నారు?" అని పలాయనం చిత్తగించబోయి, అట్లాకాదని, కాస్సేపు

కాలు నిండా కుక్కుకున్నాడు.

"ఇదివరకు మేనేజర్ల చుట్టూ కూడా ఇట్లాంటి పొగడ్తల్లే అల్లేవాడివట నువ్వు ఒప్పుకుంటావా?" అని నిగ్గదీస్తున్నారు మేనేజరుగారు పైపెచ్చు.

ఎవరో తన రహస్యం ఆచార్యులుగారికి నివేదించి వుంటారని గుండె కలుక్కుమంది కాని, క్షణంలో తేరుకున్నాడు బుచ్చిలింగం. గోదాలో దెబ్బతిని పడిపోయినా ఎదురు దెబ్బకి తయారుగా వుంటాకున్న వస్తాదులే సీరియస్‌గా మొహం పెట్టాడు. నోరుంటే తల కాస్తుందని అతనికి గట్టి నమ్మకం.

"డొంకతిరుగుడెందుకు సార్ క్రితం మేనేజర్ని నేను పొగిడిన మాట కాదనను సార్. ఆమాట కొస్తే మేనేజర్లని మంచి చేసుకోకపోతే మాకెట్లా గడుస్తుందండీ? నేనేమీ నంగనాచినీ, తుంగబుర్రనూ కాదండీ. కాని..."

"అంటే నొప్పుకుంటున్నావన్నమాటేగా?"

"మనవి చేస్తా.. క్రితం మేనేజర్లలో వున్న సుగుణాలతోపాటు లేనిగుణాలు కూడా కొన్ని రంగరించే వాడిననుకోండి.. కాని..."

అర్థోక్తిలో తుంచి, "కాని నా విషయంలో మటుకు నాలో వుండుకున్న సుగుణాలే నోట పలుకుతున్నా నంటావు కదూ? నక్క ఒకచోట కూసి ఒకచోట గొరికక్క్యాలం పాడుతుందిటోయ్? ఎట్లాగూ అసాధ్యుడవోయ్ నువ్వు.. ఓ పట్టాన అంకెకీ రావు" అన్నారు మేనేజరుగారు.

"అట్లాకాదు సార్.. దేనికదే.. పందిని పంది చేసి క్రితం మేనేజర్ల దగ్గర మాట్లాడానన్నారు. కరెక్టు.. కాని పందిలేదు పొడూ లేదు నాలిక మీద నందీశ్వరుడ్ని సృష్టిస్తున్నానంటే ఎట్లాగండీ ఖర్మ? మీరు మహా సున్నితమనుకోండి.. ఇదివరకు నరి హాహాహీహీలని ఎడాపెడా పొగిడేశాను నమ్మండి.. అంతేగాదు.. నేను ఆలోచించిన గొప్పతన మంతా తమలో రాశీగా వున్నదని వాళ్లు భ్రమించేలా చేసేవాణ్ణి కూడా నండి. ఇంతవరకూ ఎవరి చెవిలోనూ నా పొగడ్తలు బోలుగా మోగిన పాపాన పోలేదండి మరి. కాని.."

మెల్లి తిరిగిన వెయ్యోమో ఒక్కక్షణంలో గుక్కతిప్పుకున్నాడు బుచ్చిలింగం.

"చెప్పు చెప్పు" కుర్చీకి జారగిలబడి మేనేజరుగారు వినోదంగా వింటున్నారు.

ఎంత వాగుడు కట్టించినా, బుచ్చిలింగం ఆత్మస్తుతి పరనిందా చెయ్యడు పాపం. కోత పొరకాయలు కొయ్యనూ, కూరుపుల పెట్టి తలలు మార్చనూ అతని కంటా వంటా లేదు. అంచాత సహజంగా వినబడ్తుంది. మేనేజరు ఖలాసా బాకీలో పడ్డారు. వెనకనించి వింటున్న వెంకప్పకి, ప్లేటు మారుస్తున్నాడా కొంపతీసి అని గుండె గుబగుబ లాడింది

ఉదాహరణలతో సంయుతం ఉపన్యాసం దొర్లించేస్తున్నాడు బుచ్చిలింగం.

"ప్రతిసారీ కాని, కాని" అని ముగిస్తావు, ఆ 'కాని' తరవాత కథరాసి మరి" అని మేనేజరుగారు కవ్వించగా.

"ఒక్క కామరాజుగారినే ఏమిటండీ ఎంతమంది మేనేజర్లని పొగడానండీ, పొగడుతున్నట్టు అనుమానం రాకకుండా కాని మీ దగ్గర మాత్రం పట్టుబడిపోయాను సార్.. చిత్రం! ఉన్న సుగుణాలు ఉటంకించిన ముక్కట్టుకున్నారు మీరు!" అని ఓటమి అంగీకరించిన వాడి వైఖరిగా జాలిగా నిల్చుండిపోయాడు బుచ్చిలింగం.

"ఇంతకీ నీ మెచ్చుకోలు దేనిలో పడలేదంటావు?" అని నవ్వుకున్నారు మేనేజరుగారు. అతన్ని మరీ చిన్నబుచ్చడం మంచిదికాదనిపించిందాయనకి.

"అంతే కదండీ మరి? మీ దగ్గర మాత్రం సాగరా లేదండి నా అంబువాయి గారడీలూ మెరమెచ్చులూను. నిజానికి మిమ్మల్ని పొగడ్తలతో చిచ్చికొట్టలేనన్న సత్యం నాకు ఆదిలోనే తెలుసండి. అందుకనే మిమ్మల్ని అంత అదియింతగా పొగడలేదు కూడాను. నమ్మండి."

"ఎందుకని?"

"అమ్మో మీరాండి? మా అట్టుపట్టు అనవాళ్ళన్నీ పట్టుబడులేకదండీ మాకు ఏమాత్రం కుషామత్ చేదామని ప్రయత్నించినా, ఎవడు ఎందుకు పొగుడుతున్నాడు, ఏ సమయంలో తైరుకొడుతున్నాడు, ఏ దారి కాస్తున్నాడో, ఏమి దండుకుందామని పథకం వేస్తున్నాడో, అంతా, తోకకి తోక, ఈకకి ఈకా చీల్చి చూసుకుని గాని అడుగు వెయ్యరు కదండీ మీరు? మీ దినుసే వేరండి. ఆమాట కొస్తే మా పప్పులు మీ దగ్గరుడాండి ఉడికేదీ? అమ్మయ్యా! మిమ్మల్ని మభ్యపెట్టగలమాండి? అగ్రహారంలో తంబలి జోస్యమా? వెనకటి మా సుబ్రావధాన్లతో, 'నమస్కారం పంతులు

ఉబ్బులింగడు

గారూ' అంటే 'నా కివ్వాలిసిన పాత బాకీ ఏమి చేశావు' అనే వాడండి. మీరు ఆవలిస్తే పేగులేమిటి నరాలే లెక్క పెడదారాయెను.

మేనేజరుగారి ముఖ కవళిక మారింది గదా అని దోమాడ కరణంలా, కూడ పడ్డాడు బుచ్చిలింగం. ఒక్కొక్కటీ హారతి చేస్తున్నాడు. ఆయన్ని దొరకబుచ్చుకుని తెగపొగిడేస్తున్నాడు. ఏమనీ? మీరా పొగడ్తలకి లొంగేది? అని. ఆయన చేతితో ఆయన కన్నే పొడిచేస్తున్నాడు చిటుకూ చిటుకూ.

"అయితే నేను వేరంటావు?" అని ఒకానొక సంతృప్తి తొణికిసలాడగా, జంబంగా నవ్వుకుంటూ కాంతాలలో మునిగిపోయారు మేనేజరుగారు. బుచ్చిలింగం తక్కుతో తారుతో నిష్క్రమించాడు.

మేనేజరుగారు ఏదో మైకంలో వున్నట్టనిపించి, వెనకాల గదిలో, గోడవారగా వింటున్న వెంకప్పకే దిగ్భ్రాంతి కలిగింది. పై మీద పంచె పక్క తెత్తుకపోయినట్టు కలవరపడి, "పొగడ్తలు మామూలు రస్తా నించి తప్పించి కొత్త మలుపులు తిప్పుతున్నాడా" అనుకుని ఉక్కిరిబిక్కిరవనూ అయ్యాడు. ప్రతిమనిషిలోనూ అంతో యింతో అహం గూడుకట్టుకొని ఉంటుందేమో గోల. ఉబ్బులింగడి రూపేణా ఆ జంతువు మాగన్నుగా నిద్రపోతుండగా మాలు. దానికి ఏమూల నించి ఎవడు సన్నగా కాస్త మేత అందించినా, వాలిక జాపి చట్టున అందుకుని పళ్ళు పికిలించుకోక మానదు దాన్నుంపతెగా. "పొగడ్తలలో పడకండి సార్" అని హెచ్చరించాడు గాని వెంకప్ప, "పొగడ్తలకి మీరు లొంగరు సార్" అన్నది కూడా పొగడ్తలలో కళ్ళ పొగడ్తని మేనేజరికి తెలుసునా? అదీ చిక్కు.

మర్నాడు సూపరింటెండెంటు దొరగారి దగ్గరనించీ ఆర్డర్లు సంతకమై వచ్చినై ఎస్టాబ్లిష్మెంటు గుమాస్తా చుట్టూతా మూగారంతా. బుచ్చిలింగం క్యాంపు క్లర్కుగా నియమించబడ్డాడు.


గబగబా దశరథరామయ్య దగ్గరికి పరిగెత్తుకెళ్ళి, "గురో.. పడిపోయాడు మేనేజరు పడిపోయాడు" అని దిక్కుమోహం పెట్టాడు వెంకప్ప.

"విన్నానురా నాయనా విన్నాను.. ఖర్మ" అని పెన్ క్యాప్‌తో నొసలు కొట్టుకున్నాడు దశరథరామయ్య.

"మరింకేమిటి దారి?"

ఆముదం తాగినట్టు మొహంపెట్టిన వెంకప్ప కేసి తర్జని జళిపించి:

"తూర్పుదిక్కు కటు కాదు అటు" అని చప్పరించాడు దశరథరామయ్య. ●



ఉన్నవ విజయలక్ష్మి

జరిగిన కథ

స్కూలు ఫైనలు పరీక్షలకు ఇన్విజిలేటర్‌గా వచ్చిన సారథి, పరీక్షరాస్తున్న ఇందిరను ఆకర్షిం చాడు. ఫలితంగా వాళ్ళిద్దరికీ పెళ్ళయింది. కొద్ది కాలంలోనే మగపిల్లాడు జన్మించాడు. ఇందిర ప్రయి వేటుగా చదివి బియే పాసయింది. ఇంకా పైకి చదివేందుకు సారథి ప్రోత్సహించాడు. 'పరో అనుమా నం' కూడా కల్గింది. సారథి తనొప్పి జ్వరంగా మారి అతన్ని హతంచేసింది.

4

ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతూ కూర్చొని కొంచెం పొద్దుపోయి ఇంటికి వచ్చిన ఇందిర తలుపుకి వున్న తాళం చూసి తెల్లబోయింది.

"చెప్పకుండా ఎక్కడికీ వెళ్ళదే" అనుకుంటూనే తన దగ్గర వున్న తాళంతో తలుపు తెరచి లోపలికి వెళ్ళింది. కాళ్ళు కడుక్కొని కాఫీ ప్రయత్నం చేస్తుంటే పద్మ వచ్చింది.

"ఇంత ఆలశ్యం అయిందేం?"

"అనుపమ మూడురోజుల నుంచి కాలేజీకి రావటంలేదు. వాళ్ళమ్మకి జ్వరం వచ్చిందంటే చూద్దామని వెళ్ళాను."

"అయ్యో పాపం ఎలా వుంది."

"వాళ్ళమ్మతో పాటు తమ్ముడికి కూడ జ్వరమే. ఇద్దరికీ ఇవాళ తగ్గిందిలే. ఈ మూడురోజులు మందు తేవటం, ఇంట్లో పని, మనస్సులో భయం వీటితో తనే లంఖణాలు చేసినట్లయిపోయింది అనుపమ."

"ఇంట్లో ఎవరో వున్నారన్నావ్. నువ్వయినా నిన్నామొన్నా వెళ్ళి చూడాల్సింది."

"వెళ్దాం వెళ్దాం అనుకుంటూనే, అశ్రద్ధ చేశాను. తల్లి చేతిలో కాఫీ కప్పు అందుకుని "మొన్న తను డాక్టరు దగ్గరికి వెడుతూంటే వాళ్ళ బాబాయి కనిపించాడుట. చెప్పిందిట. ఆఫీసు పని మీద అర్జంటుగ ఎక్కడికో వెళ్తున్నానని సాయంకాలం వచ్చి చూస్తానని చెప్పాడుట. ఇంతవరకు అతని జాడేలేదు. అతని సంగతి తెలిసీ వుండి ఎందుకు చెప్పావా అని ఇదయిపోతుంది" అంది పద్మ.

"అంటే?"

"డబ్బేమయినా అడుగుతామేమోనని భయపడి వుంటాడు అంటుంది అనుపమ."

"ఏమోలే. ఆఫీసు పనిలో తీరిక లేకపోయిందేమో. ఏదో మామూలు జ్వరమేలే అని అశ్రద్ధ చేసివుంటాడు."

"అదేంకాదమ్మా. వీళ్ళ బీదతనం చూస్తేనే వాళ్ళకి భయం. ఏమాత్రం రాకపోకలు సాగించినా చనువు ఎక్కువయి డబ్బేమయినా అడుగుతారేమోనని వాళ్ళు భయపడుతుంటారుట. 'నన్ను నా పిల్లల్ని పోషించుకోగలిగే శక్తి భగవంతుడు నాకు ఇచ్చాడు. ఎవరి ముందు చేయి జాపాల్సిన అవసరం నాకు రాదు' అంటారు వాళ్ళమ్మ" ఇంకా ఏదో చెప్పబోయి ఉదాసీనంగా మారిపోయిన తల్లి మొహం చూసి, ఖాళీ కప్పు అక్కడ పెట్టేసి వెళ్ళిపోయింది పద్మ.

వంట పనిలో మునిగిపోయింది ఇందిర. "ఎవరి ముందు చేయి జాచాల్సిన అవసరం నాకు రాదు." అన్న మాటలే గుర్తు వస్తున్నాయి. బహుశ బాధ్యత మీద పడిన ప్రతి తల్లీ అదే కోరుకుంటుందేమో. వంటలక్కగా పనిచేసి, నీళ్ళ బిందెలు మోసి పిల్లల్ని పెంచి పెద్ద చేసిన తల్లులున్నారు. తెలివి, చదువు, అవకాశాలు వీటిని బట్టి చేపట్టే వృత్తి మారినా ధ్యేయం ఒక్కటే. అయితే ఆడది కష్టపడి పని చేస్తోంది అంటేనే అది తమ కుటుంబ గౌరవానికి భంగకరం అని భయపడే మనుష్యులు కూడ వున్నారు. మారుతున్న కాలంతో వాళ్ళ అభిప్రాయాలు కూడ మారవచ్చు. కాని ఆ రోజులలో....

శూన్య హృదయంతో, రిక్తహస్తాలతో ఇద్దరు పిల్లల్ని తీసుకుని పుట్టింటికి వచ్చేసింది ఇందిర. ఆమె పెళ్ళికి ముందు వున్న పరిస్థితులకీ ఇప్పటికీ ఇంట్లో చాలా మార్పు వచ్చింది.. ఇద్దరాడపిల్లలకి ఒకేసారి పెళ్ళిళ్ళ తలపెట్టినప్పుడు, అందులోనూ కట్నం రూపంలోనే ఆరువేలు ఇవ్వాల్సి వచ్చినప్పుడు గత్యంతరం లేక రెండెకరాలు అమ్మేశారు వైకుంఠంగారు. ఆ డబ్బు చాలకపోతే పెళ్ళి ఖర్చులకి కొంత అప్పు కూడా చేశారు. పిల్లలు పెద్దవాళ్ళవుతున్న కొద్దీ వాళ్ళకి పెద్ద చదువులు, ఏవో అవసరాలు ఖర్చు ఎక్కువే అవుతోంది. సావిత్రికి పెళ్ళి అయిందగ్గర నుంచి ఏవో వేడుకలు పురుళ్ళు పుణ్యాలు అంటూ బోలెడు ఖర్చు అవుతూనే వుంది. రెండోవాడు చంద్రం కాలేజీలో చదువుతున్నాడు. వాడికి నెలనెలా హాస్టల్ ఫీజు అదీ పంపించాలి. వీటన్నింటికి మరి కొంత అప్పు చేయాల్సి వచ్చింది. పెద్ద

వాడు చేతికి అందాడు గదా అనుకుంటే అతనికి వచ్చే పాట ఖర్చైకి సరిపడే ఖర్చు అతనికే వుంటోంది. ఇంక ఈ అప్పు తీర్చే మార్గం ఏమిటా అని ఆలోచనతో ఆయన సతమతమవుతూంటే, డబ్బు ఇచ్చిన ఆసామీయే ఆ ఉపాయం కూడ చెప్పాడు.

“మా అమ్మాయికి పెళ్లి నిశ్చయం అయింది. నా కిప్పుడు డబ్బు అర్జెంటుగా కావాలి.” అంటూ వచ్చి కూర్చున్నాడొ ఓ సాయంత్రం.

“అప్పులన్నీ తీర్చుకుని నిశ్చింతగా వుండాలని నాకూ వుంది. కాని డబ్బే కనిపించటంలేదు.” అన్నాడు వైకుంఠంగారు దిగులుగా.

“మీ అమ్మాయిల పెళ్లికి కావాలంటే అప్పటికప్పుడు సర్దుబాటు చేశాను—ఇప్పుడు నా పిల్ల పెళ్లికి మాట దక్కించరా? ఎలాగో చూసి ఇచ్చెయ్యండి.” అంటూ నెమ్మదిగానే మొదలు పెట్టిన అతను చివరికి పొలం అమ్మి అయినా అప్పు తీర్చమని ఒత్తిడి చేశాడు.

వైకుంఠంగారు అయోమయంగా చూస్తూంటే, “మీరు ఏమీ అనుకోనంటే నేనో మాట చెప్తాను. మా అమ్మాయికి కట్నంగా రెండెకరాల పొలం ఇద్దామనుకుంటున్నాను. నా పొలంలోదే ఇద్దామంటే, తరువాత ఎందుకైనా తగూలు వచ్చినా కొడుకులూ, అల్లుడూ తన్నుకుంటారేమోనని భయంగా వుంది. అలాగని రొక్కం వాళ్ల చేతిలో పోస్తే అమ్మాయికి ఏమీ దక్కనిచ్చేటట్లులేరు. అందుకే, నేనే ఏదైనా మంచి పొలం చూసి కొని యిద్దామనుకుంటున్నాను. మీది మంచి పొలం, దగ్గరలోనే వుంది. నేను వెళ్లి చూసుకోడానికి వీలుగా వుంటుంది. అయినా నాకు అనుకూలంగా వుంది కదా అని నేను మిమ్మల్ని అమ్మమనటం లేదు. మీరా బోలెడు అప్పులో మునిగి వున్నారు. పొలం అమ్మితే తప్ప అది తీరే మార్గంలేదు. ఇంకెవరికో అమ్మే బదులు నాకే ఇస్తే సంతోషిస్తాను. మీకు పైన వచ్చే బేరం కంటె వంద ఎక్కువే” ఇస్తాను. అన్నాడు.

వైకుంఠంగారికి నోట మాటరాలేదు. లోపలే పళ్లు పటపట లాడించుకున్నారు.



అంతస్తులు - అభిమానాలు

కాని తను కోపగించుకుని, అభిమానపడి లాభంలేదని, వివేకంతో ఆలోచించి ఏదో ఒక నిర్ణయానికి రావాలని తోచింది ఆయనకి. అంతలోనే ఆ నిర్ణయానికి వచ్చే తీరుబాటు లేకపోతోంది.

ఆయన మొహం చూసి, "తొందరేం లేదు. ఇంట్లో వాళ్లతో కూడ ఆలోచించి రేపు కబురు చెయ్యండి. కాని ఒక్క విషయం, పొలం ఇచ్చే వుద్దేశ్యం లేకపోతే డబ్బయినా వెంటనే ఇచ్చే ఏర్పాటు చెయ్యండి. అది పెట్టి ముహూర్తంలోపునే ఎక్కడో అక్కడ అమ్మాయికి కొంటాము." అని శలవు పుచ్చుకుని వెళ్లిపోయాడు అతను.

వెంకటరత్నంగారు దిగులుపడుతూ లోపలికి వచ్చి అన్ని విషయాలు భార్యతో చెప్తూంటే వింటున్న ఇందిర మనస్సు అవ్యక్తమైన బాధతో బిగుసుకుపోయింది.

"ఉండడానికి ఇల్లు, తిండిగింజలు పోను కాస్త కూస్తో పైఖర్చుకి కూడ మిగిలే ఆదాయం వచ్చే పొలం, ఇద్దరి సంపాదన ఇన్నీ వుండి కూడ ఖర్చులు భరించలేక కళ్లు తేలవేస్తున్నారు. ఆ బాధలు చాల వున్నట్లు నేను కూడ వచ్చేశాను. నాకేముంది. చేతిలో పది రూపాయలైనా లేవు. పెంచి పెద్ద చేయాల్సిన పిల్లలున్నారు. నేను ఏ ధైర్యంతో బ్రతుకుతాను. ఏం పెట్టి పిల్లల్ని పెంచుతాను." అనే వూహ వస్తూనే భయంతో వళ్లు జలదరించినట్లయింది.

"పిల్లలకి నాకు తిండి బట్ట సర్వం కావాలి. గిరిని స్కూలుకి పంపించాలి. పద్మకి పాలడబ్బాలు కొనాలి. ఈ ఖర్చులన్నీ వీళ్లు ఎన్నాళ్లు భరిస్తారు. ఎన్నాళ్లయినా తప్పదన్నట్లు, పైకి ఏమీ అనరేమో. కాని లోలోపల వాళ్లెంత విసుక్కుంటారో నేను వూహించుకోగలను. వాళ్లు అనుకోకపోయినా ఏళ్ల తరబడి వాళ్ల మీద ఆధారపడి వాళ్లకి భారంగా వుండలేను. ఏమీ చేతకాని దానిలా చేతులు ముడుచుకు కూర్చుని నా పిల్లలు ప్రతి పైసాకి ఇతర్ల దయాధర్మం మీద ఆధారపడాల్సిన దుస్థితి కలిగించలేను. వారు మనసుపడి, నా సరదా తీర్చడానికి చెప్పించిన చదువు ఈ విధంగా సద్వినియోగం చేస్తే కోవాలి—ఆలోచనలని ఒకదారిలోకి తీసుకవచ్చి ఒక స్థిర నిశ్చయానికి వచ్చింది. ఆ నిశ్చయాన్ని పైకి వెల్లడించే అవకాశం కోసమే ఎదురు చూస్తోంది.

ఓ సాయంకాలం గదిలో చాప వాల్చుకుని పడుకుంది. పాత జ్ఞాపకాలతో కళ్లు చెమరుస్తున్నాయి. కొంచెం సేపటి నించీ పద్మ ఏడుపు వినిపిస్తున్నా, ఆలోచనల బరువుతో మునిగిపోయి, లేచి వెళ్లి పిల్లని తీసుకోవాలన్న దృష్టి లేనట్లు ఓ చెవితో ఆ ఏడుపు వింటూనే కళ్ల మీద చేయి ఆన్చుకుని అలాగే పడుకుంది.


"పిల్ల ఏడుస్తున్నట్లుంది. కాస్త చూడండర్రా." అంటోంది తల్లి పెరట్లోంచి కాబోలు.

"ఇప్పుడే పాలు కలిపి పట్టాను. ఎత్తుకోకుండా పడుకో బెట్టేశానని ఆ ఏడుపు. అస్తమానూ ఎత్తుకు కూర్చోవాలంటే ఎలా. నా చెయ్యి పూరుకోలేదు. కాస్సేపు ఏడవనివ్వండి ఫరవాలేదు. వాళ్లమ్మ లేచి, వస్తుంది. అయినా భోగిగా ఏమీ చూసుకుండా ఎప్పుడూ తలుపు వేసుకుని ఏడుస్తూ కూర్చుంటే ఎలా..." తల్లి అన్న ఒక్కమాటకి సమాధానంగా సాగిన వదినగారి ధోరణి వింటూ, తప్పదన్నట్లు లేచికూర్చుంది. "వదిన తప్పేంలేదు. ఏ పని చెయ్యకపోయినా కనీసం నా పిల్లలనయినా చూసుకోకపోతే ఎలా. ఇన్ని రోజులనించి నేను నిర్లక్ష్యం చేస్తున్న బాధ్యతని గుర్తు చేసింది ఆవిడ. కళ్లు తుడిచేసుకుని, ఊడిపోయిన జుట్టు ముడి గట్టిగా వేసుకుని ఇవతలకి రాబోతూంటే, అవతల తలుపు తోసుకుని లోపలికి వచ్చి 'పూర్ణయ్య మేష్టారు వచ్చారక్కా" అంది. ఆయన నాన్నగారితో తండ్రితో మాట్లాడుతున్నట్లున్నారు. ఏవో మాటలు వినిపిస్తున్నాయి.

ఒక్క అడుగైనా ముందుకి వేయలేక అలాగే గడప దగ్గర కూలబడిపోయింది ఇందిర.

తడి చేతులు తుడుచుకుంటూ వస్తున్న కామేశ్వరమ్మగారు అతని చూసి, "పద్మానాన్నా. మాటమాన్న ఒక్క నిముషం ఎత్తుకో. అయిపోయింది వచ్చేస్తున్నాను" అని నాటకం మాటలు వింటూ ఇవరు అన్నట్లు చూసింది





గెల్చేదాని మీదే పందెం కాయండి

రుచి, సువాసనల పందెంలో మీరూ చేరండి. అసంఖ్యాకులకు ప్రియమైంది బ్రూక్ బాండ్ A-1 డస్ట్. ప్రశస్తమైన తేయాకులనుండి బ్లెండు చేయబడింది. ఓ ప్యాకెట్టు ఎన్నో కప్పుల కమ్మని టీ నిస్తుంది. బ్రూక్ బాండ్ A-1 డస్ట్ మీకూ ప్రియమైనదిగా చేసుకోండి.

"పూర్ణయ్య మేష్టారు. అక్కని చూడ్డానికి వచ్చారు." అంది లలిత వుయ్యాల లోంచి పిల్లని అందుకుంటూ.

తండ్రి మేష్టారిని వెంట పెట్టుకు వస్తున్న అలికిడి విని, గుండెలు దడదడలాడుతూండగా, ఆయనకి తన మోహం చూపించలేక మోకాళ్ల మీద తల ఆన్చుకుని కూర్చుంది ఇందిర.

"ఏమిటమ్మా ఈ ఘోరం— నాకసలు తెలియనే లేదు. ఇందాక లలితని పలకరిస్తూ, మామూలుగానే మీరంతా కులాసాగా వున్నారా అని అడిగాను. అప్పుడు చెప్పింది. అది విన్న తరువాత నిన్ను చూడకుండా ఒక్కక్షణం కూడ ప్రాణం నిలవలేదు." అన్నారాయన. ఏరాయి వాళ్ల మాటలు పడవకూడదు అని మనస్సు ఎంత దృఢం చేసుకున్నా అది నిలవలేదు. తండ్రి లాంటి ఆయన వాత్సల్యపూరిత వాక్యాలతో ఇంతవరకు ఇంతా చెప్పా అదిమి పట్టిన దుఃఖం ఒక్కసారిగా పొంగి వచ్చింది. ఆమె బాధ చూసిన ఆయనకి దుఃఖం ఆగలేదు. ఉత్తరీయంతో కళ్లు అద్దుకుంటూ, "ఇంకా నువ్వు పుస్తకాలు పట్టుకుని స్కూలుకి వస్తున్నట్లే వుంటుంది. ఇంతలోనే అన్నీ జరిగి పోయాయి." అన్నాడు.

"ఇదంతా నా దురదృష్టం— అసలు తప్పట్లో అన్యాయి పెళ్లి అనుకోనేలేదు.

ఆతత స్టైలు -

అభిమానాలు

ఇంకా ఎప్పుడో ఏదో చూసి చెయ్యాలను కుంటుంటే, అతనంతట అతనే ముక్కువ పడి ఖబురు చేశాడు. అన్నీ బాగానే వున్నాయి కదా అని వెనకా ముందూ ఆలోచించకుండా ఇచ్చేశాను." అన్నారు వైకుంఠం గారు, దుఃఖంతో ఆయన గొంతు బొంగురు పోయింది.

"బనకోడమే కాని మన చేతిలో ఏముంది చెప్పండి. చూడటానికి చెయ్యటానికి ఆదసికేం లోపమని మీరనుకూ నుస్తారు. మా స్కూలుకి వచ్చినప్పుడు నేను చూశాగా— తెలివి, వినయం విధేయత మంచితనం అన్నీ వున్నాయి. కుర్రవాడు మంచి అభివృద్ధిలోకి వస్తాడను కున్నాను. అతనికే మన ఇందిరని ఇస్తున్నారని విని పొంగిపోయాను— ఏమిటో, భగవంతుని లీలలు మనం ఎప్పుడం అర్థం చేసుకోలేం." అన్నారు.

వైకుంఠంగారి దృష్టిలో సారథికి ఆస్తి లేకపోవటమే పెద్ద లోపమని ఆ సంగతి తెలిసి కూడా కూతుర్ని ఇచ్చానని ఆయన బాధ పడుతున్నారని బహుశ పూర్ణయ్యగారు గ్రహించుకుని వుండరు.

ఆ సమయంలో అంతకన్న విపులీకరించి చెప్పటం ఆయనకీ భావ్యం అనిపించలేదు.

కాస్సేపు ఈ మాట ఆమాట చెప్పి ఇంక వెడతానంటూ, "చూడమ్మా జరిగి పోయినదానికి విచారించి ఏమీ ప్రయోజనం లేదు— చదువుకున్న దానివి అన్నీ తెలిసిన దానివి నువ్వే ఇలా బాధపడటం ఏం బాగుండ లేదు." అన్నారు అనునయంగా.

ఆయన మాటలు వినగానే ఇందిరకి కొత్తగా ధైర్యం వచ్చినట్లయింది. అంతకు ముందు చేసుకున్న నిర్ణయం బైట పెట్టాలన్నా అది ఆచరణలో పెట్టాలన్నా ఇదే సమయం అనిపించింది. కొండంత ధైర్యంతో గొంతు పెగల్చుకుని,


"మాష్టారూ మిమ్మల్ని ఒకటి అడగాలనుకుంటున్నాను." అంది తలవంచుకునే.

"ఏమిటమ్మా. అది." అన్నారు ఆయన ఆదరంగా. బహుశ ఏ వేదాంత విషయమైనా అడుగు తుందేమో ననిపించి వుంటుంది ఆయనకి.

"ఇలా ఇంట్లో ఎన్ని రోజులు కూర్చుంటే ఈ జీవితం గడుస్తుంది— నేను పెంచి పెద్ద చేయాల్సిన పిల్లలు కూడ వున్నారు. బాధ్యతని మరచి రాత్రింబగళ్లు ఏడుస్తూ కూర్చున్నందు వల్ల లాభం లేదు— కాలక్షేపం కోసం అయితేనేం, రోజులు గడవ దాని కయితేనేం నేను ఏదైనా ఉద్యోగం చేయాలను కుంటున్నాను. మీ స్కూల్లో ఏదైనా వేకెన్సీ వుంటే నా కిప్పించండి. నేను ట్రైనింగు కాలేదు కాని బి. ఏ. ప్యాసయ్యాను." అంది మెల్లిగా స్థిరంగా.

శ్రోతలిద్దరూ తెల్లబోయారు. ఒక్క క్షణం నోట మాటరాలేదు ఇద్దరికీ. రోషంతో, అవమానంతో ముఖం ఎర్రగా చేసుకుని వైకుంఠంగారు తల పక్కకి తిప్పేసు కున్నారు.

"విన్నావమ్మా. నీ చదువు సంగతి ఎప్పటి కప్పుడువిని ఎంతో పొంగిపోయేవాడిని— ఏమిటో, భగవంతుని ఏర్పాటు ఎలా వుంటుందో తెలుసుకోలేం— ప్రస్తుతం మా స్కూల్లో ఖాళీలేం లేవు. అయినా ఇంతవరకూ వున్న మాష్టర్లందరూ మొగ వాళ్లే. గర్ల్స్ స్కూల్లో ఒక టీచరు అవసరం వుంటుందని విన్నాను. వాకబ్చేసి చూస్తాను." అన్నారు పూర్ణయ్యగారు,



ఎలాగో నాలుగు మాటలు మాట్లాడి ఆయన్ని వీధిదాకా సాగనంపివచ్చిన వైకుంఠం గారు, అప్పుడేవచ్చి తండ్రిద్వారా విషయం విన్న సూర్యం, ఆమె అనుకోని విధంగా ఇందిరమీద విరుచుకుపడ్డారు.

"ఇంట్లో సంపాదించే మొగవాళ్ళం ఇద్దరం వుండగా నువ్వుకూడ వీధినపడి ఉద్యోగం చెయ్యాలనుకోడం మమ్మల్ని అవమానపరచాలనేగా— అయినా ఏడుస్తున్న నీపిల్లల్ని సముదాయించుకోలేవు కాని వూళ్ళోవాళ్ళ పిల్లలందరికీ చదువు చెప్పగలవా?" అన్నాడు సూర్యం కాస్త ఆవేశపడుతూ.

"ఫలానా ఆయన కూతురు గతిలేని దానిలా ఉద్యోగం చేసుకుంటోందంటే నాకెంత అప్రతిష్ఠ?" అన్నారు వైకుంఠం గారు.

ఒక్కక్షణం తెల్లబోయి వాళ్ళ మొహాంలోకి చూసిన ఇందిర ఏదో చెప్పబోతుంటే—

"దాని మనస్సు బాగుండక ఏదోఅంది ఇప్పుడు నిజంగా ఉద్యోగం దొరికిందా అది చేస్తుందా? ఏమీ లేనిదానికి అనవసరంగా మీరంతా గొంతు చించుకోడం ఎందుకు?" అంటూ కామేశ్వరమ్మగారు తెలివిగా భర్తని కొడుకుని అవతలకి పంపేసింది.


"మనస్సు బాగుండక అనడం కాదు నేను నిజంగానే చెప్తున్నాను" అనాలనిపించింది ఇందిరకి. కాని సమయం వచ్చినప్పుడే తన స్థిరసంకల్పాన్ని బయటపెట్టి అది నెగ్గించుకోవచ్చుననిపించి వూరుకుంది. ఆ ప్రస్తావన అంతటితో ఆగిపోయింది.

తరువాతి నెలలో సావిత్రి వచ్చింది చెల్లెల్ని పరామర్శించడానికి.

పిల్లల అల్లరితో ఏడ్పులతో ఇల్లంతా గందరగోళంగా సందడిగా వుంది. అందులో బాగా నడకవచ్చి అటూ ఇటూ తిరుగుతూ అల్లరి చేయగల్గిన వాళ్ళు ముగ్గురు. ఆ ముగ్గురికీ ఇందిర ఆఖరి తమ్ముడు గోపి లీడరు. వాళ్ళకి కొత్త కొత్త ఆటలు అల్లరి నేర్పుతూ కాస్సేపు వాళ్ళని ఏడిపిస్తూ, కాస్సేపు నవ్విస్తూ కులాసా కాలక్షేపం చేస్తున్నాడు వాడు.

"జ్ఞానం వచ్చిన నువ్వుకూడ పసివాళ్ళతో సమంగా ఏమిటిరా ఈ అల్లరి." అని ఎంతమంది చెప్పినా వాడు లక్ష్యపెట్టకుండా తల ఎగరేసి వెళ్ళిపోయేవాడు.

(సశేషం)




(క). రెండు సరిసమానమైన గ్లాసులున్నాయి. ఒకదాంట్లో పాలు, రెండవ దాంట్లో నీళ్లు సరిగ్గా సగానికి పోశారు. ఇవి సత్తెకాలపు నీళ్లు కలవని పాలు సుమా! ఒక ఉగ్గు గిన్నెడుపాలు మొదటి గ్లాసులో నుంచి తీసి, రెండవ గ్లాసులో పోసి, బాగా కలిపి, మళ్లీ ఆ మిశ్రమంలో నుంచి ఒక ఉగ్గు గిన్నెడు మిశ్రమం తీసి పాల గ్లాసులో పోశారు.— ఇప్పుడు చెప్పండి: పాలగ్లాసులో నుంచి పాలు ఎక్కువ బయటికి పోయాయా? లేక నీళ్లగ్లాసులో నుంచి నీళ్లు ఎక్కువ బయటికిపోయాయా?

అన్నట్లు, నీళ్ల గ్లాసులో ఉగ్గు గిన్నెడు పాలుపోసి, బాగా కలిపి, ఆ మిశ్రమాన్ని మళ్లీ ఉగ్గు గిన్నెడు తీసి, పాల గ్లాసులో పోసినట్లుగా పైన చెప్పేను. మిశ్రమాన్ని బాగా కలపకపోతే ఏవి ఎక్కువ బయటికి పోయినట్లు?

(చ). పగిలిన కోడిగుడ్లు:

పొలంనుంచి ఒక ముసలమ్మ వస్తోంది.



ఆమె నెత్తిమీద గంప. గంపలో కోడిగుడ్లు. దారిలో ఒకడు గంప దింపించి, గుడ్ల బేరం చేశాడు. అతడికి గంపలో ఉన్న కోడిగుడ్లలో సగమూ, పైగా ఒక గుడ్డులో సగమూ అమ్మి ముందుకు సాగింది. కొంత దూరం వెళ్లేసరికి మరొకడు ఎదురయ్యాడు. అతడికి మిగిలిన గుడ్లలో సగమూ పైగా ఒకగుడ్డులో సగమూ అమ్మి, ముందుకు నడిచింది. తరవాత ఎదురైన మూడోవాడికి మిగిలిన గుడ్లలో సగమూ, ఒక అరగుడ్డు అమ్మింది. ఇంకా గంపలో మూడు డజన్ల గుడ్లు మిగిలేయి. అసలు ఎన్నిగుడ్లు తెచ్చింది.



(ట). ఎంతలాభం?

ఒకడు ఆవును సంతకు తోలుకెళ్లి 200 రూపాయలకి అమ్మేడు. మళ్లీ వారం సంతలో దానినే 150 రూపాయలకు కొని, మళ్లీ మరొకడికి 230 రూపాయలకి అంటగట్టేడు. మొత్తంమీద ఆగడసరికి ఎంతలాభం?

(త). ఐస్‌క్రీమ్

కొందరు పిల్లలు ఒక దుకాణానికి వెళ్లి తలొక ఐస్‌క్రీమ్ కొనుక్కొని మొత్తం 2 రూపాయల 3 నయాపైసలు చెల్లించారు. పది పైసలకు లోపున అసలు ఐస్‌క్రీమేరాదు.





ఇంతకీ వాళ్లుకొన్న ఐస్‌క్రీమ్ ఒక్కొక్కటి ఎంత ఖరీదు?

మొత్తం ఎందరు పిల్లలు దుకాణానికి వెళ్లారో చెప్తే ఐస్‌క్రీమ్ ఖరీదు చెప్తానంటావా? అది చెప్పేస్తే ఇంక ప్రత్యేక కత ఏముందీ? భాగహారం చేతయిన రెండో తరగతి పిల్లకాయ కూడా చెప్పేస్తాడు. కనుక, ఎందరు పిల్లలు దుకాణానికి వెళ్లారో కూడా నువ్వే కనుక్కో చూద్దాం.



(ప). నత్తనడక

20 గజాలలోతు ఉన్న ఒక నూతిలో నుంచి ఒక నత్త బయటికి రావాలని ప్రయత్నిస్తోంది. ప్రతి రోజూ పగటిపూట శ్రమపడి 7 గజాలు పైకి ఎక్కుతుంది. పోతం రాత్రి వేళ 5 గజాలు కిందికి జారిపోతుంది. ప్రతిరోజూ ఇల్లా జరుగుతున్నట్లైతే పట్టు విడువని విక్రమార్కుడిలాంటి ఆ నత్త ఎన్నాళ్లలో నూతి బయటికి రాగలుగుతుంది?.

(జవాబులు 64 పేజీలో)

తప్పిపోయిన కల

సుధాంశు



కాలానికి రైలు తప్పిపోయింది. కులపర్వతాలు కుంగిపోయినట్లూ భూమండలం బ్రద్దలైనట్లూ, సూర్యచంద్రులాకులు తప్పినట్లూ అనిపించింది. శేఖరానికి రోజు ఆఫీసులో, ఆ వృద్ధ జంబుకాన్ని మెప్పించి ఒప్పించి, ఆదివారం వాడు హెడ్ క్వార్టర్స్ వదిలి పెట్టటానికి పర్మిషన్ తీసుకొని బయటబడేసరికి తాతలు దిగి వచ్చారు. శేఖరం వాచీ చూసుకున్నాడు. సరిగా ఏడుగంటలైంది. మసక మసకగా చీకటి పడుతున్నది. పల్లె పట్టణంగాని ఆ దిక్కుమాలిన ఊళ్ళోకి ఈమధ్య దిగుమతి అయిన ఏడు రిక్షాలలో ఒక్కటి కూడా కనుచూపు మేరలో కనబడి చావలేదు. ఇక తప్పదనుకొని ఏడుంబావు అయ్యేసరికే ఉరుకులా పరుగులా పెట్టే ఒళ్ళంతా దిగచెమటలు పట్టే స్టేషన్‌కు చేరుకున్నాడు శేఖరం. అదేం పొయ్యేకాలమోగాని ఎన్నడూ టైముకు రాని రైలు ఆనాడు కొంప మునిగినట్టు అయిదు నిమిషాలు ముందుగానే దయచేసింది. శేఖరం టిక్కెట్ కొనుక్కొని, ప్లాట్‌ఫారం మీద అడుగు పెట్టేసరికి "ఆగు బాయనా! ఆగు. నీవు ఆర్చుకొని తీర్చుకొని వచ్చే దాకా నేనెక్కడుండేది!" అన్నట్లు తిరస్కారంగా పొగలు గక్కుతూ స్టేషన్ దాటిపోయింది రైలుబండి. ఆ విధంగా తనవొక్కణ్ణే నిర్దాక్షిణ్యంగా వదలిపెట్టి వెళ్ళిపోతున్న ఆ రైలుబండిని చూస్తున్నకొద్దీ కోపం, అసహ్యం, ద్వేషం, దుఃఖం పొంగి వస్తున్నాయి శేఖరానికి. తన తొందర గుర్తించకుండా ఏడు గంటల దాకా జీడిలాగా పీడించుకుతిన్న ఆఫీసర్ మీద పట్టరాని కోపం వస్తున్నది. అయినా ఇక ఇప్పుడు ఏమనుకొనీ తాను చేయగలిగింది ఏమీలేదు. చేతిగుడ్డతో ముఖం తుడుచుకొని ఉస్సురంటూ ఆ పక్కన ఉన్న సిమెంటు బల్ల మీద చేరగిలబడ్డాడు శేఖరం. అతని మనస్సంతా వికలమైపోయింది. రైలుదిగిన నలుగురైదుగురూ మూటాముల్లె సరుకొని తమ దారిన తాము వెళ్ళిపోయారు? అంతా శేఖరం మనస్సులాగానే శూన్యం అయిపోయింది. సమాంతరరేఖల్లాగా ఒకదానితో ఒకటి కలవకుండా ఉన్న రైలు పట్టాల వైపు చూపు ఆనిందాకా చూశాడు శేఖరం. జేబులో ఉన్న సిగరెట్ తీసి ముట్టించాడు. గట్టిగా దమ్ము పీల్చి ఉంగరాలు ఉంగరాలుగా పొగవదులుతూ అంతులేని ఆలోచనల్లో మునిగిపోయాడు శేఖరం.

"ఒక్క నిమిషంలో తనకు రైలు తప్పిపోయింది. ఇక తమ ఊరికి వెళ్ళాలంటే రేపు ఉదయం దాకా బండి లేదు. తను తప్పకుండా ఈ బండికే బయలుదేరి వస్తున్నానని నాన్నగారికి ఉత్తరం రాసివేశాడు! తన కోసం అక్కడ ఎంతో ఆశగా ఎదురు చూస్తూ ఉంటారు. ఏంలాభం! ఇప్పుడు తన ప్రయాణం ఇలా అయిపోయింది!

ప్రయాణానికి ఏ ఆటంకం రాకుండా ఉండాలనే తను నాలుగురోజులనుంచి ఆఫీసులో రోజుకు మూడుగంటలు వంతున ఎక్కువ పని చేశాడు. తీరా పర్మిషన్ అడిగే సరికి ఆ ఆఫీసర్ ఏం అడ్డం వేస్తాడో అని ఈమధ్య ఆయన చెప్పిన పనల్లా కిక్కురు మనకుండా చేశాడు. ఏ ఫైలూ పెండింగ్ లేకుండా క్లియర్ చేద్దామని విశ్వప్రయత్నం చేశాడు. అయినా సరే, ఆ ఆఫీసరు ఇవ్వాళ అయిదు గంటలకు తను రైలుకు బయలుదేరుదామని అనుకుంటూ ఉండగానే, ఒక దిక్కుమాలిన పాతఫైలు బూజు దులిపి అర్జంట్‌గా నోట్‌రాసి తెమ్మని ఇచ్చి పంపాడు. అది చదివి నోట్ పెట్టి, దానితో పాటు పర్మిషన్ కోసం కాగితం కూడా పట్టుకెళ్లి ఆయన ముందుపెట్టి అతివినయం చేతులు కట్టుకొని నిలబడ్డాడు తను. ఫస్టుక్లాస్ ఎం. ఏ. అయిన తను ఆ యస్. యస్. యల్. సి. ఆఫీసరు ముందు కాలం, కర్మం కలిసి రాక అంత వినయంగా నిలబడినందుకైనా మెచ్చుకొని తక్షణం పర్మిషన్ ఇచ్చి పంపవలసింది ఆఫీసరు. అబ్బే! అంత వివేకం ఆయన కెవరు అప్పిస్తారు? ఆ మహానుభావుడు అయిదు నిమిషాలు తనని ఆపాదమస్తకం పరీక్షించి చూసి, సవాలక్ష చొప్పదంటు ప్రశ్నలు వేసి, ఎట్టకేలకు తన సర్వస్వం దానం చేస్తున్నట్టు ఆదివారం నాడు ఊరికి వెళ్లటానికి పర్మిషన్ ఇచ్చాడు. అసలు ఆయన తనని ఆ విధంగా చిన్నచూపు చూడటానికి ప్రబలమైన కారణం ఒకటి లేకపోలేదు కూడా. తను ఎక్కడా దిక్కు లేక, ఏ ఉద్యోగం దొరక్క ఇక్కడ చేరిన సంగతి గ్రహించిన వాడు కావటం వల్లనే ఎంత ఇన్‌సల్టు చేసినా తను చచ్చినట్టు పడి ఉంటాడని ఆయన నమ్మకం. ఆ సంగతి తెలిసే తనుకూడా ఆయన దగ్గర ఎంతో వినయంగా ఉంటున్నాడు తప్ప ఎన్నడూ పొరపాటుగా ప్రవర్తించలేదు. అటువంటి తనకు ఒక్కరోజుకి పర్మిషన్ ఇవ్వటానికి ఆయనకి మాత్రం అంత ఆలోచనెందుకో? ఆఁ. అసలు సంగతి ఇప్పుడు జ్ఞాపకానికి వస్తున్నది. తను సర్వీస్‌లోచేరిన కొత్తల్లో ఈ ఆఫీసరు అప్పుడప్పుడూ "అదేమిటోయ్! ఫస్టుక్లాస్‌లో యం. ఏ. ప్యాసైన వాడివి ఈ దిక్కుమాలిన గుమాస్తా ఉద్యోగానికి వచ్చావు ఎవరినో పట్టుకొని ఏ మంచి ఉద్యోగమో చూసుకోక." అని కూడా వల్లమాలిన సానుభూతి ఒలకబోస్తూ ఉండేవాడు. ఒకరోజున ఆఫీసులో అందరూ వెళ్లిపోయిన తరువాత ఒంటరిగా పని చేసుకుంటున్న తనని ఇంటికి రమ్మని బలవంతపెట్టి తీసుకెళ్లాడు. ఇంటికి చేరగనే "కూర్చో ఇది ఆఫీస్ కాదుగా!" అని వరండాలో ఉన్న కుర్చీలో తనను కూలదోసి, తనుకూడా తాపీగ పడకకుర్చీలో వాలిపోయాడు. "ఏమిటబ్బా! ఈవిపరీతానికి కారణం" అని తను ఆశ్చర్యపడిపోతూ ఉండగా ఆయన "అది సరేనోయ్ శేఖరం! ఎంత పిచ్చివాడివోయ్ నువ్వు! నిజంగా ఈ రోజుల్లో పుట్టవలసిన వాడివి కావు! ఈ కాలంలో అనుకున్న పని కావాలంటే పెద్దవాళ్లని ఆశ్రయించాలి! తగిన వాళ్లకు చెప్పించాలి! కార్యసాధనం చేసుకోవాలి! అంతేగాని, మన ఇంట్లో మనం కూర్చుంటే మన పనులు మరొకడు చేసిపెడతాడా? మన అవసరాలు మరొకడు తీరుస్తాడా? చూడు. నీలాగానే మా పెద్దల్లుడు కూడా పెళ్లి కాక ముందు ఉద్యోగం సద్యోగం లేకుండా డిగ్రీ కాగితం చంకన బెట్టుకొని ఆఫీసులన్నీ తిరుగుతూ ఉండేవాడు! ఒకనాడు నా కంటబడ్డాడు. తన అవస్థ అంతా చెప్పుకున్నాడు. నాకూ "మంచి బుద్ధిమంతుడు. పనికి వస్తాడు" అనిపించింది. వెంటనే ఏదో తగు ప్రయత్నం చేశాం. మూడువందల రూపాయల ఉద్యోగం అంతడి కాళ్ల దగ్గరకు నడిచి వచ్చిందనుకో. అదీ పద్ధతి పైకి రావాలంటే! తెలిసిందా?" అన్నాడు గుక్క తిప్పుకోకుండా.

తను ఏం మాట్లాడాలో నిర్ణయించుకోలేక తప్పనిసరిగా తలవూపాడు. "చిన్నమ్మాయ్! చిన్నమ్మాయ్! రెండుకప్పుల్లో కాఫీ తీసుకురావమ్మా!" అని లోపలికి చూచి కేకపెట్టాడు ఆఫీసరు. కొంతసేపటికి ఒక గున్న ఏనుగు లాంటి కన్యారత్నం పై పెదవితో దీర్ఘదంతాలని కప్పిపుచ్చుకోటానికి వ్యర్థప్రయత్నం చేస్తూ రెండు కప్పులు కషాయం తెచ్చి అక్కడ పెట్టి పరుగెత్తిపోయింది. "తీసుకోవోయ్ తీసుకో! మరీ అంత పరాయి వాడిలాగా మొగమాట పడకు." అంటూ ఒక కప్పు తన చేతి కిచ్చి రెండో కప్పు తానందుకున్నాడు ఆఫీసరు. కాఫీలు కాగానే మళ్లీ అందుకున్నాడు ఆయన ఉపన్యాసం. "చూశావుటోయ్ శేఖరం! అది మా చిన్నమ్మాయి! చాలా బిడియస్థురాలు. అందుకే అలా పరుగెత్తిపోయింది. తొందరలో నీలాటి బుద్ధిమంతుడ్ని చూసి మూడు ముళ్లూ వేయించేద్దామని అనుకుంటున్నాను. ఆడపిల్లలకిగానీ మగపిల్లలకిగానీ చిన్నతనంలోనే పెండ్లిండ్లు చేసేస్తే ఉభయులకూ ఎంతో శ్రేయస్కరం అని నా అభిప్రాయం. అమ్మాయికి ఇంకా పదిహేడు దాటలేదనుకో. మొన్న అక్టోబర్‌లో యస్. యస్. యల్. సి. పూర్తి చేసింది. మన సంసారపక్షంలో ఆడపిల్లలకి అంతకంటే పెద్దచదువు లెందుకూ? ఏమంటావ్?" అని లావుపాటి కళ్లద్దాలలోంచి తన కళ్లల్లోకి సూటిగా చూశాడు ఆఫీసరు. తను అప్పుడు 'ఊఁ' ఏం అంటే ఏమవుతుందో అని అవునన్నట్టు చిరునవ్వునవ్వి వూరుకున్నాడు. మళ్లీ ఆయనే ప్రారంభించాడు. "అది సరేగాని శేఖరం అసలు సంగతి మరిచేపోయాను. నీకు ఇప్పట్లో పెళ్లి చేసుకునే ఆలోచనేమైనా ఉందా? అహా. ఈకాలంలో "నాకు పెళ్లి వద్దు" అనటం ఆడామగా అందరికీ ఒక ఫ్యాషనైపోయిందిలే! అందు కడుగుతున్నాను. ఏమీ అనుకోకు. నిన్ను చూస్తుంటే నా కెందుకో 'ఆత్మీయుడు' అనే భావం కలుగుతున్నదిలే!" అంటూ, 'కొంచెం ఆలోచించుకొనే సమాధానం చెప్పాలే' అన్నట్టు ఈజీచైర్‌లో అలా వాలిపోయాడు ఆఫీసరు. ఇక వ్యవహారం ముదురుపాకంలో పడుతున్నదని గ్రహించుకున్నాడు తను. మరి కొంచెం సేపుంటే ఆ గున్నఏనుగు సంగతి స్పష్టంగా ప్రస్తావించేటట్లు ఉన్నాడు మహానుభావుడు! అందువల్ల ఇక ఆ ప్రసంగానికి ఫుల్‌స్టాప్ పెట్టాలని నిశ్చయించుకున్నాడు తను. అటువంటి ఆపత్కాలంలో, అందులోనూ వివాహ విషయంలో అసత్యం ఆడినా దోషం లేదనే శుక్రనీతి తెలిసినవాడు కాబట్టి అప్పటి కప్పుడు ఆత్మరక్షణ కోసం అవలీలగా ఒక అబద్ధం ఆడేసి ముప్పు తప్పించుకోవాలని అనుకున్నాడు తను.

అసలు తన పెళ్లి సంగతిని గురించి నిజం చెప్పాలంటే — "ఆ

మీటో సార్! చిన్నతనం నుంచి గూడా నాదంతా అదోక తత్వం సార్! ప్రబంధాలన్నీ కూడా చదువుకున్నానేమో అచ్చంగా ప్రబంధ సుందరి లాటి పిల్ల దొరికితేనే చేసుకోవాలని నిశ్చయించుకున్నాను సార్! పద్మాల వంటి కళ్ళూ, చంద్రబింబం లాంటి ముఖం, శంఖం వంటి కంఠం, నువ్వు పువ్వులాంటి ముక్కూ, శ్రీకారాల వంటి చెవులూ, పిడికిలికి ఇమిడే నడుమూ, తామరతూళ్ళ వంటి చేతులూ, కమలాల వంటి కాళ్ళూ కలిగి ఉన్న పిల్ల అయితేనే నాకు నచ్చుతుంది సార్! అంతే కాకుండా నాకు కాబోయే భార్య లలితకళల్లో నైపుణ్యం, పాకశాస్త్రంలో ప్రావీణ్యత ఉన్న మంచి జాతకురాలు కావాలి. నా అభిరుచికి తగినట్టు అన్ని లక్షణాలూ సమగ్రంగా లేకపోవటం వల్లనే, పుట్టిన దగ్గర్నుంచీ నాకే ఇవ్వాలని ఆశ పెట్టుకున్న మా మామకూతురు జానకిని చేసుకోవటానికి ఇటీవల దాకా నేను ఒప్పుకోలేదు సార్! ఆ విషయంలో నాన్నగారు ఒత్తిడి చేసినా, అమ్మా బామ్మా బతిమాలినా నేను ఏమాత్రమూ మెత్తబడకుండా, నేను కోరే ఊహాసుందరి కోసం ఎక్కని గడప తొక్కకుండా పది పన్నెండు మంది పెళ్ళికూతుళ్ళను పరిశీలించి ప్రయోజనంలేక ఊరుకున్నాను సార్!" అని ఉన్న విషయం పొంగోపొంగంగా ఆఫీసర్‌తో వివరించి చెప్పాలి గదా! ఆ విధంగా ఉన్న సంగతి దాచకుండా చెప్పటం ఆఫీసర్‌ని చిన్నబుచ్చటమే అవుతుందని ఆలోచించి, అనుకున్న అబద్ధం ఆడేశాడు తను. "నాకు చిన్నతనంలోనే, అంటే నేను ఫిఫ్త్‌ఫారం చదివే రోజుల్లోనే మా మామకూతురితో పెండ్లి అయిపోయింది సార్! అందువల్ల ఇక ఆ ప్రశ్నే లేదు." అన్నాడు తను జాగ్రత్తగా. ఆ మాట వినగానే ఆఫీసర్ ముఖం పెనంత అయిపోయింది. ఆయన కుర్చీలో నుంచి అదిరిపడి లేచి ముఖం చిట్లించి "సరేసరే. అలా చెప్పు. అయినా ఈ కాలంలో పెద్దవాళ్ళకి కూడా మరీ మతిలేకుండా పోతున్నదోయ్! కాకపోతే పుట్టీ పుట్టక ముందే పెళ్ళిళ్ళు చేసెయ్యటం ఏమిటి కొంప మునిగినట్టు? సరేగాని ఇక నీవు వెళ్ళు. పొద్దుబోయింది. రేపు పొద్దున 8 గంటలకి ఆఫీసుకురా. ఆదివారం గదా అని నిద్రపోకు. అవసరంగా పైకి పంపే కాగితాలు కొన్ని చూడాలి." అంటూ లోపలికి వెళ్ళిపోయాడు ఆఫీసరు. తను కూడా 'బతుకుజీవుడా!' అని బయటబడ్డాడు.

ఆ మర్నాటి నుంచీ ఆఫీసర్‌కి తన మీద చాలా గుర్రుగా ఉంది. చీటికీ మాటికీ చీదరించుకోవటం, ఎక్స్ట్రావర్కు ఎక్కువగా చేయించటం, ఆదివారం కూడా ఆఫీసుకు రమ్మని ఆజ్ఞాపించటం, అన్నివిధాలా తనని పీడించి చంపుతున్నాడు. అయినా తను మంచిగానే అన్నీ సర్దుకుపోతున్నాడు. ఏం లాభం! తన మంచితనం ఏ రాణింపు కొచ్చింది! తను ఇవ్వాళ ఇంత ముఖ్యమైన ప్రయాణం పెట్టుకుంటే అన్యాయంగా పాడు చేశాడు ఆఫీసరు. తను రైలుకి వెళ్ళాలని ఎంత తొందరపడుతున్నా లెక్కచెయ్యకుండా పట్టుబట్టి తనని అనవసరంగా ఎక్కువ సేపు ఆఫీసులో ఉంచి రైలందకుండా చేశాడు. నిజంగా ఈ రోజు అంటే తనకెంత విలువైందో ఆ ఆఫీసర్‌గాడికేం తెలుస్తుంది? ఇంతకుముందు కూడా తనకు ఎన్నోసార్లు రైలు తప్పిపోయింది. అయినా తనెప్పుడూ ఇంత బాధపడలేదు. ఇంతకుముందు రైలు తప్పటానికీ ఈ రోజు తప్పిపోవటానికీ కొండంత వ్యత్యాసం ఉంది. ఈరోజు రైలులో తను తప్పకుండా ఇంటికి వస్తున్నానని రాశాడు. ఉత్తరం అంటే అది మామూలు ఉత్తరమా? ఆ ఉత్తరం చూడగానే నాన్నగారు అపారమైన ఆశ్చర్యానందంతో ఉక్కిరిబిక్కిరి అయి ఉంటాడు. వియత్నాం యుద్ధం సమాప్తమైనట్టూ, చైనా వాడికి శాంతి మీద నమ్మకం కలిగినట్టూ, దేశంలో ప్రజలందరికీ కూడా గుడ్డా సమకూరినట్టూ, నాయకులందరూ దేశసేవ కోసమే నడుం కట్టినట్టూ, అప్పు చేసినవాడు చెప్పిన రోజునే బాకీ తీర్చినట్టూ, తన ఉత్తరాన్ని కూడా ప్రపంచంలోని ఎనిమిదో వింతగా చూసి విభ్రాంతి పడిపోతారు నాన్నగారు. తన ఏకైకపుత్రుడు ఇంత కాలానికి బుద్ధిమంతుడై తన పితృదేవతలకు గతి కల్పించబోతున్నాడని పుత్రోత్సాహంతో పొంగిపోతూ బామ్మని పిలిచి, "మనవడు ఉత్తరం రాశాడే! జానకిని చేసుకుంటాట్ట!" అని ఆ శుభవార్త కాస్తా ఆమె కందిస్తారు. ఆమాట చెవిని బడగానే బామ్మ పారాయణం చేస్తున్న భగవద్గీత ప్రక్కన బెట్టి పదిహేనేళ్ళ కిందట పరమపదించిన తాతయ్య బ్రతికివచ్చినంత సంతోషపడిపోతూ "ఏమిటేమిటీ! ఏం రాశాడురా శేఖరం నాయన? జానకినే చేసుకుంటానని రాశాడా? నా బంగారు తండ్రే! నా వరహాలకొండే! ఎంత మంచి మాట రాశాడు! ఒరే పరంధామయ్యా శేఖరం చివరికి ఈ విధం ఒప్పుకుంటాడని నా కెప్పుడో తెలుసురా! మన మాట కాదని వాడెక్కడికి పోతాడురా! నీదంతా అనుమానం గాని! నిండా పాతికేళ్ళు లేని పిచ్చిసన్నాసి! "నీవు గట్టిగా చెప్పితే తప్పకుండా జానకినే ఒప్పుకుంటాడురా!" అని నీ చెవుల్లో ఇల్లు కట్టుకొని పోరాడుతూ ఉంటే నీవు మాత్రం ఏమన్నావు! "లాభం లేదులే అమ్మా! వాడూ నా అంత వాడైనాడు! వాడి ఉద్దేశాలు వాడికి ఉంటాయి! ఇటువంటి విషయంలో ఒత్తిడి చెయ్యటం మనకి మంచిదికాదు. వాడి ఇష్టం వచ్చినట్టు నచ్చిన పిల్లనే చేసుకోనివ్వు!" అని మాట్లాడకుండా ఊరుకున్నావు గదా! ఇప్పుడు చూడరా! ఇప్పుడు చూడు. వాడు ఎలా మారిపోయాడో! "వద్దు" అన్న దాన్నే మళ్ళీ "సరే" అన్నాడా! వాడి స్వభావం నేనెరుగుదునురా! వాడిది తాతలాగానే మహాస్వతంత్ర బుద్ధిరా! ముందు కాదన్నా తరవాత వినే రకం వాడు! అయినా పైకి అలా అనేవాడేగాని వాడికి మాత్రం మామయ్యకూతురి మీద మనసుండదట్రా! అందులోనూ ఆమామ దగ్గరే ఆ గుంటూరులో ఉండి చదువుకున్న వాడికి ఆమాత్రం వాళ్ళ మీద అభిమానం లేకుండా పోతుందా! అక్కడ ఉన్న నాలుగేళ్ళూ ఆ జానకితో పాటు సినిమాలనీ షికార్లనీ ఆడుతూ పాడుతూ తిరగలేదూ! ఆ విశాఖపట్నంలో రెండేళ్ళూ వెలగబెట్టిన తర్వాత గదూ వాడు వాళ్ళనీ వీళ్ళనీ చూసి "పిల్ల నల్లగ ఉందనీ, చురుకుతనంలేదనీ, అదనీ, ఇదనీ వంకలు పెట్టి 'జానకి నాకక్కర్లేదు. మీరు నూరు చెప్పినా లక్ష చెప్పినా ఈ విషయంలో మీ మాట వినను' అని భల్లూకప్పట్టు పట్టింది! అయినా ఎర్రగా బుర్రగా ఉన్నారని అంతమంది పిల్లల్ని చూసివచ్చాడు గదా! ఒక్కటి గాకపోతే, ఒక్కతైనా నచ్చిందా అంట! ఎందుకు నచ్చుతుంది? ఎంత కాదనుకున్నా బ్రహ్మరాత తప్పుతుందిట్రా! వాడికీ జానక్కీ రాసిపెట్టి ఉంది. అలా జరగవలసిందే! ఇంతకీ ఇన్నా

ళ్ళకి ఈ ఇంటికి మంచిరోజులొచ్చాయి. అంతా ఆ కృష్ణ పరమాత్ముడి దయ!''' అంటూ బామ్మ ఒక్కక్షణం కూడా ఆగకుండా పెద్ద లెక్చరిచ్చి ఉంటుంది!

ఇంకా సంతోషం పట్టలేక వంటింట్లో సతమతమవుతున్న అమ్మని "ఏమేవ్ శాంతా! రావే ఇలా రా! బంగారు తండ్రి ఉత్తరం రాశాడే! శేఖరం గాడూ ఉత్తరం రాశాడు. వినిపో. నా గొంతులో ఊపిరి ఉండగానే ఆ వాలుగ క్షింతలూ వెయ్యాలనేగా నా తాపత్రయం!" అంటూ గావుకేకలు పెట్టి పిలిచి ఉంటుంది బామ్మ. అమ్మ "ఏమిటి అబ్బాయి ఉత్తరం రాశాడా! ఏమని రాశాడూ? ఎప్పుడొస్తాట్ట?" అని అడుగుతూ బయటకు రాగానే "చదవరా పరంధామయ్యా! చదువు. ఉత్తరం చదువు. అదీ వింటుంది." అని నాన్నగారిని పురమాయిస్తుంది బామ్మ. నాన్నగారు నవ్వుతూ అలాగే అని "శ్రీ నాన్నగారికి నమస్కారాలు. నేను కులాసాగానే ఉన్నాను. ముఖ్యంగా వ్రాయునది ఏమనగా నేను ఇప్పుడు నా మనస్సు మార్చుకున్నాను. ఇంత కాలంగా మీరూ, అమ్మా బామ్మా అందరూ కోరుతున్నట్టుగా నేను మన జానకినే చేసుకుంటాను. వెంటనే మన అంగీకారం మామయ్యకు తెలియపరచవలెను. వచ్చే ఆదివారం ముహూర్త నిర్ణయం కోసం మన ఊరు రమ్మని మామయ్యకు రాయవలెను. నేను తప్పనిసరిగా శనివారం సాయంత్రం బండిలో బయలుదేరి ఇంటికి వస్తున్నాను." ఇట్లు మీ శేఖరం. ఉత్తరం వినగానే అమ్మ కళ్ళు ఆనందంతో మెరిసిపోయి ఉంటాయి. "అయితే మరి మీ మీనమేషాలు లెక్కపెట్టకుండా వెంటనే ఆ సంగతి అన్నయ్యకు రాయండి." అంటూ ఉండగానే బామ్మ అందుకొని "వెళ్లరా వెళ్ళు శుభస్య శీఘ్రం" అని నాన్నగారిని పోస్టాఫీసుకు తరిమి ఉంటుంది."

ఊహాలోకంలో విచ్చలవిడిగా విహరిస్తున్న శేఖరాన్ని జాగ్రతావస్థలోకి రప్పించింది ఆ స్టేషన్లో ఆగకుండా సాగిపోతున్న గూడ్సు బండి. శేఖరం వాచీ చూసుకున్నాడు. ఎనిమిది గంటలైంది. "అబ్బో! చాలా పొద్దుపోయిందే! సరే! ఇక ఇక్కడెందుకు! వాళ్ళకు బుద్ధి చెప్పి ఆ గదిలో పడితే సరిపోతుంది!' అనుకున్నాడు శేఖరం. గొంతుక తడి ఆరినట్టు అనిపించింది. మెల్లగా ఆ పక్కన

కరిగిన కల

ఉన్న పంపు దగ్గరకు వెళ్ళి నీళ్ళు తాగి సిగరెట్ ముట్టించుకుంటూ ఉండగా కొంచెం ముఖపరిచయం ఉన్న స్టేషన్ మాస్టరు "ఏంసార్! ఒక్కరే ఉన్నారు షికారు కొచ్చారా?" అంటూ పలకరించాడు. ఆ ప్రశ్న వినగానే ఒళ్ళు మండిపోయింది శేఖరానికి. "నీ బొంద. బండి తప్పి నా ఏడుపు నే నేడుస్తుంటే షికార్లా పాడూ." అనుకోయి "అవును సార్! చల్లగాలికని ఇలా వచ్చాను." అని స్టేషన్ దాటి రోడ్డు మీద పడ్డాడు శేఖరం. నడుస్తున్నాడన్న మాటేగాని మనస్సంతా జానకి మీదికే మళ్ళి పోయింది. ఊహాలన్నీ జానకి చుట్టే పరిభ్రమిస్తున్నాయి.

"తను జానకిని చేసుకోవటానికి ఒప్పుకున్నట్లు నాన్నగారు రాసిన ఉత్తరం అందగానే అత్తయ్యా మామయ్యా ఎంతగానో ఆనందపడిపోతారు! ఇక జానకి సంగతి సరే సరి! పాపం! జానకి ఎంత మంచిపిల్ల. ఆమెను తను ఇంత కాలంగా చిన్నచూపు చూశాడు. తను ఎన్ని జన్మలెత్తినా జానకి లాంటి పిల్ల దొరకనే దొరకదు. వినయంలో విద్యలో పనిలో పాటలో ఎవరికీ తీసి పోయేది కాదు జానకి. తను గుంటూరులో ఉన్నన్నాళ్ళూ ఎంత ఆదరంగా చూసింది జానకి! ఒకసారి తనకి జ్వరం వస్తే మూడు రోజుల పాటు నిద్రాహారాలు మాని దగ్గర ఉండి తనకి ఎంతో సేవ చేసింది జానకి. తననీ జానకినీ చూసిన వాళ్ళంతా చిలకా గోరింకల్లాగా ఉంటారని మెచ్చుకొంటూ ఉంటే లోపల్లోపల ఎంత మురిసిపోయేది జానకి! 'బావని చేసుకుంటావుటే జానకీ?' అని అమ్మ అడిగితే "పో అత్తా! నీకెప్పుడూ అదే గోల!" అని ఎంత ముద్దుగా కోపం నటించేది జానకి! అటువంటి జానకిని వద్దనటం తనదే పొరబాటు! తను జానకి విషయంలో చాలా అవివేకంగా ప్రవర్తించాడని నిజానికి తను ఈమధ్య చూసిన పిల్లల్లో ఏ విషయంలోనూ జానకి కాలిగోటికి కూడా సరిపోలే వాళ్ళు లేరు. అందులో ఒకపిల్ల బి. ఏ. దాకా చదువుకొన్నదనీ, చక్కదనాల చుక్కఅనీ విని తను పెళ్ళి చూపులకి వెళ్ళితే ఏం చేసింది? "నల్లని వాళ్ళ్ని నేను చేసుకోను. పైగా కళ్ళద్దాలు పెట్టుకున్న వాళ్ళంటే నాకు పరమ అసహ్యం" అని తననీ తన నల్లద్దాల కళ్ళజోడునీ కూడా అవమానించి పంపించింది. మరొక పిల్లని "నీకు సంగీతం వచ్చునా? వంట బాగా చేతనవునా?" అని అడిగితే ఎదురు తిరిగి "మీకు టెన్నిస్ చేతనవునా? ఎప్పుడైనా రన్నింగ్ రేస్‌లో గెలిచారా? ఏవీ సర్టిఫికేట్లు?" అని ఎడతెగకుండా ప్రశ్నలవర్షం కురిపించింది. ఒక పిల్ల తండ్రిని "మీ అమ్మాయి జాతకం రాయించారా? పోనీ, జన్మనక్షత్రం అయినా జ్ఞాపకం ఉందా?" అని మాట సామెతగా అడిగితే "ఈ జాతకాల పిచ్చివాళ్ళే నేను చేసుకోను. ఇటువంటి వాడితో కాపురం చెయ్యటం కష్టం." అంటూ చివాలున లేచిపోయింది ఆపిల్ల. ఆ బెజవాడ పిల్ల నడక చూద్దామని "ఏదీ! కొంచెం లేచి అలా నడువు చూద్దాం" అంటే "ఏం మీకు కారు లేదూ! కనీసం కారు కూడా లేనివాడికి పెళ్ళేమిటండీ?" వాలుగు దులిపిపోయింది. ఆ తెనాలి పిల్లని "నీవు బి. యస్. చదివావు గదా! ఉద్యోగం చెయ్యటం ఇష్టమేనా?" అంటే "ఏం? నా సంపాదన మీద బతుకుదామనా?" అని ఇంతింత కళ్ళు చేసుకొని కసిరికొట్టిపోయింది. ఈవిధంగా తన అన్వేషణ అంతా బూడిదలో పోసిన పన్నీరైపోయింది. ఈ రోజుల్లో ఆడపిల్లలకి, పెళ్ళిళ్ళు కావటం మహాకష్టంగా ఉందో అని దేశం అంతా ఒకటే గోల. మరి ఇలాంటి పిల్లలకి పెళ్ళిళ్ళు కావాలంటే ఎలా అవుతాయ్? తన మటుకు తాను ఉదారంగా పైసా కట్నం తీసుకోకుండా నచ్చిన పిల్లని చేసుకుందామంటే ఏదీ కుదిరితేనా? తనకు నచ్చిన పిల్లలు తనని తిరస్కరిస్తే, తనకు నచ్చని వాళ్ళని తను తిరస్కరించాడు. ఇక ఈ పద్ధతిలో తనకీ ఈ జన్మకి పెండ్లిగీత ఉన్నట్లు అనిపించటంలేదు. అందువల్లనే జరిగిన సంగతులు మరిచిపోయి మళ్ళీ తనమనస్సు జానకి మీదకే మళ్ళింది. తను జానకిని చేసుకోవాలని నిశ్చయించుకున్నాడు. తన ఉత్తరం ప్రకారం మామయ్య వచ్చి వాలి ఉంటారు. కాని తను మాత్రం సమయానికి ఇంటికి చేరలేకపోయాడు. తను రాకపోవటం చూచి మళ్ళీ తన మనసు మారి ఉంటుందనీ, జానకిని చేసుకోవటం నిజంగా తన కిష్టంలేదనీ మామయ్యావాళ్ళూ సందేహపడతారు. ముందొకసారి కాదన్నందుకే మనస్సు కష్టంగా ఉన్న మామయ్య ఈసారి ఒళ్ళు మండి "ఛీ ఛీ! ఈ మాట నిలకడ లేనివాడితో మాకు కుదరదు" అని తన దారిన తాను వెళ్ళిపోతే? ఏమో! అంతా అయోమయంగా ఉంది! అనుకుంటూ ముందుకు సాగాడు శేఖరం.

అతని మనస్సంతా స్తబ్ధమైపోయింది. ఎటు చూసినా కారుచీకటి. ఆలోచనా రహితంగా సాగిపోతున్న శేఖరాన్ని గది ముంగిటకు లాక్కొనిపోయాయి కాళ్ళు. వరండా మెట్లెక్కుతున్న శేఖరం "అబ్బ!" అని అదిరిపడ్డాడు. "ఎంత గట్టి ఎదురు దెబ్బ తగిలింది! దిక్కుమాలిన మెట్లు! ఒక్కొక్కటే ఎంత ఎత్తుగా కట్టించాడో పీడ సొమ్మంతా పోయినట్లు ఈ ఇంటివాడు!!" అని గొణుక్కుంటూ గది తాళం తీసి లైటు వేశాడు శేఖరం. కుర్చీలో కూర్చొని బూట్లు విప్పుతున్న శేఖరానికి తలుపు పక్కనే పోస్ట్‌కవర్ కనిపించింది. "నాన్నగారే రాసి ఉండాలి కుటుంబ విషయాలు ఆఫీసు అడ్రస్‌కు రాస్తే ఇతర్లు చూస్తారని ఇక్కడికి రాయటం అలవాటేగా ఆయనకి." అనుకుంటూ కవరు విప్పాడు శేఖరం.

"చిరంజీవి శేఖరానికి ఆశీస్సులు. మొన్న నీ ఉత్తరంతో పాటే జానకి పెళ్ళి శుభలేఖ కూడా అందింది. పెండ్లికి మనల్ని అందరినీ తప్పక రమ్మని మరీ మరీ రాసింది జానకి. ఇందువెంట నీకు ఆ శుభలేఖ కూడా పంపుతున్నాను. గ్రహించవలెను." మీ తండ్రి పరంధామయ్య.

క్రింద జారిపడ్డ శుభలేఖ మీద పెద్ద పెద్ద అక్షరాలతో కొట్టొచ్చినట్లు కనిపిస్తున్న పేర్లు చదివాడు శేఖరం.

"వధువు: జానకి—వరుడు: రామచంద్ర ఐ. ఏ. యస్." ●

ఆలేటి లక్ష్మి

లేక్ టాహో

ఒకరోజు మా స్నేహితులు, మేము లేక్‌టాహో వెళ్లాలని అనుకున్నాము. కాని దేనికైనా సమయము రావాలంటారు పెద్దలు. మేము వెళ్లలేకపోయాము, ఇప్పుడు కొన్నాళ్ల తర్వాత సడన్‌గా మా శ్రీవారి వాళ్ల ప్రొఫెసరు లేక్‌టాహో వెళ్లమన్నారు పనిమీద. నేను లేక్‌టాహో చూడాలని అనుకున్నాను. నేను మా శ్రీవారితో బయలుదేరాను. మళ్లీ నాకు అనిపించింది. టాహో చిన్నవూరని విన్నాను. ఎందుకు చిన్నవూరు చూడడమనిపించింది. కాని, అక్కడకు వెళ్లిన తర్వాత ఆ స్థలం గొప్పతనం తెలిసింది. మూడు చెర్వులని ముందుగా చెప్పుతారు వాటిలో ముందుగా చెప్పదగినది లేక్ టాహో అట. మిగతావి రష్యాలోని బైకాల్ చెరువు, అమెరికాలోని ఔరగన్ రాష్ట్రానికి చెందిన క్రేటర్ చెరువు. కాని యీ రెండు చెరువులు ప్రజలు దర్శించేటందుకు అందుబాటులో లేవు. కాని లేక్‌టాహో జన సమృద్ధమైన రాష్ట్రాల మధ్య వుంది. కాలిఫోర్నియా, నెవాడా రాష్ట్రాల మధ్య వుంది. ప్రకృతి సహజమైన లోయలో సియారా పర్వతశ్రేణి ననుసరించి, నలువేపులా గాఢమైన చిట్టడవుల నడుమ



సియారా పర్వతశ్రేణి—దృశ్యం

తెల్లని వాతావరణం, ఎక్కడ చూసినా, తెల్లని మంచువలె కొండలు, వికసించిన పువ్వులు, పచ్చని ఆకులతో మెరుస్తున్న చెట్లు, రోడ్డు ప్రక్క చెంగు చెంగున గెంతుతోన్న లేడిపిల్లలు అన్ని చూసిన తర్వాత మళ్లీ తిరిగి ఎందుకువెళ్లుతున్నామా అనిపించింది.

అమెరికా దేశంలోని ప్రసిద్ధికెక్కిన విహారస్థలాల్లో లేక్‌టాహో (LAKE TAHOE) ఒకటి. దీన్ని సంవత్సరం పొడుగునా ప్రజలు వినోద కాలక్షేపం కోసం దర్శిస్తారు లక్షలకొద్దీ. అతి స్వచ్ఛమైన నీరు కల పెద్ద చెర్వులలో ప్రపంచమంతటిలో నిర్మలంగా, నీలిరంగు నీటితో లేక్‌టాహో కన్నులకు విందుగా ప్రకృతి సృష్టించిన వింతలా వుంటుంది. చెరువు సముద్ర మట్టానికి 6225 అడుగుల ఎత్తున వున్నది. పొడుగు 21½ మైళ్లు. వెడల్పు 12 మైళ్లు వైశాల్యం 192 చతురపుమైళ్లు దాని లోతు 1645 అడుగుల వరకు వుంటుంది. వేసంగిలో 65 డిగ్రీలు వేడి మాత్రం వుండి ఎంతో వుల్లాసంగా వుంటుంది. కాని చలికాలంలో మంచు యిళ్ల మీద పేరుకుని పోయి, రోడ్లు మూసుకుని పోయి, యిళ్లలో నుంచి బయటికి రావడానికి కష్టం అవుతుంది. ప్రతియింట్లో పారలాంటివి వుంటుంది. దానితో మంచుని తవ్వి రోడ్డు చేసుకుని, బయటికి వస్తారు. యీ చెరువు నానుకుని చిన్నచిన్న వూళ్లు 9 వున్నవి. వాటిలో దక్షిణాన బీజా, వుత్తరాన టాహో సిటీ ముఖ్యమైనవి. మిగతావి సౌత్ టాహో వ్యాలీ, స్టేట్‌లైన్, ఇన్‌క్లైన్ విలేజ్, కింగ్స్‌బీచ్, టాహో పైన్ టాహోమా, ఎమరాల్డ్ బే అన్నవి. వీటిలో ఏ ఒక్కటి 10 వేలు దాటిన జనసంఖ్య లేదు. కాని మొత్తం మీద వేసవిలో 80 వేలు పైన వుంటారు. 2010వ సంవత్సరానికి చెర్వు చుట్టూ వున్న జనాభా లక్షయాభై వేలుకి పెరగవచ్చునని అంచనా వేశారు. ప్రజలు వేసవిలో ఎక్కువగా పిక్నిక్‌లకి, జూదపు గృహాలకి, వస్తుంటారు. కాని ముఖ్యంగా యిక్కడి ప్రకృతిద్రశ్యాలు మనస్సుని ఆకర్షించే చెర్వుని చూసి, అందులో ఈది, లేదా బోటు షికారుకి వెళ్లి వినోదంగా ఆనందించడానికి వస్తుంటారు. చలికాలంలో మంచుధాటికి ఆగడానికి చెక్కలతో, రేకులతో యిళ్లు కడతారు. చలికాలంలో కొండలమీద నుంచి పేరుకున్న మంచు వేసవిలో కరిగి, చెర్వులో పడి, దానిని నింపుతుంది. ఆనీటి మట్టాన్ని నిలుపుతూ చిన్న ఆనకట్ట వుంది. ఆ నీటి ఆధారంగా చిన్న సెలయేరులాంటి ట్రక్కీనది ప్రక్కనే ప్రవహిస్తుంది. లేక్‌టాహోలోని నీరు గాఢమైన నీలిరంగులో, అందంగా వుంటాయి. 100 అడుగుల లోతున వున్న మాది కూడా మనకు స్వచ్ఛంగా కనిపిస్తుందంటే అతిశయోక్తి కాదు. చుట్టుపట్ల ప్రభుత్వం వారు వేసిన పార్కులు, చిట్టడవులతో నిండి ప్రజల్ని నిత్యం ఆకర్షిస్తుంది లేక్‌టాహో. ఇక్కడ వాళ్లు శనివారం, ఆదివారం యిళ్లల్లో వుండరు. పిక్నిక్‌కో ఎక్కడకో వెళ్లిపోతారు. చాలా మందికి ట్రయిలర్ కార్లు వున్నవి. యీ ట్రయిలర్ అన్ని సదుపాయములతో కూడిన యిల్లులా వుంటుంది. ఎక్కడ అందంగా వుంటే అక్కడ పార్కు చేసుకుని

[illegible] వంట చేసుకుంటారు. హోటలు బాధ తప్పుతుంది. ముఖ్యంగా లేక్‌టాహోలో హోటలు రేట్లు చాలా ఎక్కువ. కనీసం 10 డాలర్లు మనిషికి రోజుకి—కనీసం.


మేం చెర్వు చుట్టూ ఒకసారి తిరిగాము. అన్నిటిలో ఎమరాల్డ్‌బే అన్నచోట చాలా అందంగా కనిపించింది. రోడ్డు ఎత్తుగా పాములా మెలికెలు తిరుగుతూ అక్కడకు చేరుతుంది. అక్కడ నుంచి క్రిందకు చూస్తే 500 అడుగుల దిగువన చెర్వు కనిపిస్తుంది. అర్ధచంద్రాకారంగా వుండి, చంద్రహారంలా మెరుస్తూ వుండి నీలిపచ్చ వర్ణపు నీటితో చుట్టూ ఎత్తు పల్లపు పర్వతశ్రేణిలో, ఎంతో మనోహరంగా వుంటుంది. చాలా మంది యిక్కడ ఆగి ఎక్కువ ఫోటోలు తీసుకుంటారు. రోడ్డు ప్రక్క రాళ్ళు నున్నగా, నల్లగా వుండి, రోడ్డు మీదకి వొచ్చుకువచ్చినట్లుంటాయి. వాటి మధ్య చిన్నచిన్న, చెట్లు వుంటాయి. 'రాళ్ళు పడతాయి జాగ్రత్త' అని బోర్డులుంటాయి. శీతకాలంలో అక్కడ చాలా జాగ్రత్తగా వెళ్ళాలి. మంచు కరగడంవల్ల, ఎత్తుఅయిన ప్రదేశం అవడం వల్ల, ఎక్కువగా గవర్నమెంటు వారు కూడా ఏమీ చెయ్యలేరు.

యిక్కడ ప్రజల ముఖ్యవృత్తి, చూడ వచ్చిన వారి మీద బ్రతకడం. యిళ్ళు అద్దెకివ్వడం. దుకాణాలు పెట్టడం, ఇల్లు కొని, అమ్మడం, బోట్లు అద్దెకివ్వడం లాంటివి. ముఖ్యంగా చలికాలంలోస్కీయింగ్ (Skying) నేర్చుకోడానికి ఎన్నో, స్కూళ్ళు వున్నవి. చాలామంది స్కీయింగ్ కోసం వస్తారు. స్కీయింగు చేయలేని వాళ్ళు పైనుంచి చూడడానికి 'రోప్‌వే' లున్నవి. గంట తిరగడానికి 2 డాలర్లు అద్దె. ఆ కొండకూ, యీ కొండకూ మధ్య తాడు లాంటిది వ్రేళ్ళాడ గట్టి అటు నుంచి యిటు చిన్నగాజు టద్దాల పెట్టెలో కూర్చుని దాటడం అన్నమాట. ఒక్కొక్క దాంట్లో యిద్దరి కంటే ఎక్కువ వుండరు. పైనుంచి క్రిందకి చూస్తే, చాలా భయంగా వుంటుంది కొత్తలో. దానికి తోడు అపరి మితమైన చలి. మంచి వున్నిబట్టలు కట్టుకోకపోతే చాలా కష్టం. నవంబరు నుంచి మంచుపడ్డం ప్రారంభిస్తుందిక్కడ. డిసెంబర్లో స్కీయింగు బాగా రద్దీగా వుంటుంది. కాళ్ళు మంచులో కప్పుకుపోతే అది ఎక్కడ వుందో తెలియక, కొందరు, పారలు పట్టుకొని ఆ మంచు కొండల్ని తవ్వుతుంటే మాకు చాలా తమాషా అనిపించింది. చాలామంది వేసంగిలో వాటర్ స్కీయింగ్ చేస్తారు. అంటే ముందు పడవ వెళ్తుంటే వెనుక ఒకళ్ళు రెండు తాళ్ళు పట్టుకుని నీటి మీద తేలుతూ వెళ్తుంటారు. చాలామంది వాళ్ళ స్వంత బోట్లు కారు వెనక కట్టి తెచ్చుకుంటాడు. పడవలు అద్దెకిస్తారు లేనివాళ్ళకి. ఎక్కువగా ఆడ వాళ్ళు యీ స్కీయింగు చేస్తారు. సంవత్సరానికి, యీ వాటరు స్కీయింగు చెయ్యడానికి పోటీలు పెడతారు, వేసంగిలో. ప్రతి బీచి జనంతో నిండి కిటకిటలాడుతూ వుంటుంది. అరదుకు కొంచెం రద్దీ తగ్గడానికి ప్రయివేటు బీచికి టిక్కట్ కొని జనం వెళ్తుంటారు. యీ బీచిలన్నీ రంగు రంగుల స్విమ్మింగు డ్రెస్సులతో చూడ్డానికి చాలా అందంగా వుంటాయి.

లేక్‌టాహోదగ్గర యిళ్ళు కట్టి అమ్మడం పెద్ద పరిశ్రమ. ప్రయివేటుగా కొంత మంది యిళ్ళు కట్టి, వెనుక కాలువలు త్రవ్వి వాటిని చెరువులోకి కలుపుతారు. యిలా వుండటం వల్ల యింట్లో నుంచి తిన్నగా చెర్వులోకి పడవలో రావచ్చన్నమాట. దీనికి ధరలు విపరీతముగా వుంటవి. కాని దీనివల్ల చెర్వు పరిశుభ్రత పాడవుతుందని ప్రభుత్వంవారు వీటిని అరికట్టడానికి ప్రయత్నిస్తున్నారు. చెర్వు యొక్క స్వచ్ఛతని కాపాడడానికి రెండు రాష్ట్రాల ప్రజలు, ప్రభుత్వం ఎన్నో కోట్లు డాలర్లు ఖర్చు పెడుతున్నారు. చెర్వులో చేపలు పట్టడం కూడా (లైసన్సు లేకుండా) ప్రభుత్వం నిషేధించింది. చాలామంది యింజనీర్లు, శాస్త్రజ్ఞులు యీ నీటియొక్క స్వచ్ఛతను ప్రజల వాడకం నుంచి రక్షించడానికి నిరంతరం పాటు పడుతున్నారు. ఎందుకంటే యీ చెర్వు ఎప్పుడైతే నీలిరంగు నుంచి ఆకుపచ్చగా మారుతుందో, అప్పుడు దాని వుపయోగం చాలభాగం తగ్గిపోతుంది. ప్రజలకు, ప్రభుత్వానికి దాని మీద ఆదాయం తగ్గిపోతుంది.

లేక్‌టాహో గురించి యింతగా చెప్పి జూదపు గృహాల గురించి (Casinos) చెప్పకపోతే యీ వ్యాసం పూర్తి కానట్టే. అమెరికా అంతటా జూదం నిషిద్ధం. ఒక్క నెవాడా రాష్ట్రంలో తప్ప. అది అమెరికాలో అన్నిటిలో పెద్దరాష్ట్రం (జనసంఖ్యలో) అయిన కాలిఫోర్నియా ఆనుకుని వుంది. అందుచేత లాస్‌వెగాస్, రీనో, లేక్‌టాహోలలో నెవాడా సరిహద్దు మీద కాసినోలను నిర్మించారు. వీటిని చూడ్డానికి, జూదం ఆడడానికి, రాత్రింపగలు దేశం నలుమూలల నుంచి జనం వస్తుంటారు. వేలకొలదీ. 21 సంవత్సరాలు పైబడ్డ ప్రతివారూ యీ జూదపు గృహాలలోకి వెళ్ళి జూదం ఆడవచ్చు. లేక్‌టాహోలో ఎక్కువగా, దక్షిణాదిన 5 పెద్ద జూదపు క్లబ్‌లున్నవి. అవి: హారాస్, హార్వేస్, హెరాల్డ్స్, సహారా, నెవాడా లాడ్జి అన్నవి. యిక్కడకు వస్తామంటే బస్సులకి, విమానాలకి, ధర తగ్గిస్తారు. భోజనం చౌక. రాత్రిళ్ళు రంగురంగుల దీపాలతో అందంగా వుంటాయి రాత్రిళ్ళు ఏ క్లబ్బులో కెళ్ళినా జనము విస్తారముగా వుంటారు. ఎక్కువగా ముసలి వాళ్ళు, ప్రొద్దుటే వచ్చి డబ్బు పోయే వరకు ఆడుతూనే వుంటారు. వాళ్ళని చూస్తే జాలి, విచారం వస్తుంది.

ఎవరైనా కాలిఫోర్నియాను దర్శిస్తే యీ ప్రాంతాన్ని చూడ్డం వల్ల ఒక కొత్త రకం అనుభవాన్ని పొందడం తథ్యం. ●







జరిగిన కథ

సత్యమూర్తి, ప్రకాశం చిన్ననాటి స్నేహితులు. చాలాకాలానికి అనుకోకుండా కలిశారు. సత్యమూర్తి చెల్లెలు కల్యాణి ఎక్కడికో వెళ్ళిపోయింది. అతను తల్లిని తీసుకుని రామవరానికి మకాం మార్చి, ప్రకాశం షుగర్ ఫ్యాక్టరీలో అకౌంటెంటుగా చేరాడు. ఆ ఊళ్ళు ప్రక్కల ప్రకాశానికి ఎక్కువ పరపతి వున్నట్లు గ్రహించాడు. మూర్తిప్పుడు పంచాయతీ బోర్డు ప్రెసిడెంటయేందుకు ప్రకాశం సహాయం చేస్తున్నాడు. కాలేజీ వక్తృత్వపుపోటీల్లో మొదటి బహుమతినందుకున్న భానుమతి, ఉమ చక్కని స్నేహితురాళ్ళయారు. భారతి చదువు బాబాయి ఔదార్యంతో సాగుతోంది. తన భర్త తను ఎలా వేర్పడ్డారో భారతికి చెప్పింది ఉమ. భానుమతి, ఉమ, రమ, పద్మిని, శ్యామసుందర్, రమణమూర్తి తరచు కలుసుకొనే మిత్రబృందం.

8

కుమారస్వామి రామవరం వచ్చి రెండు నెలలు పైగా దాటింది. అతనికి నలుగు రైదుగురు మంచి స్నేహితులు దొరికారు. సూర్యం తరుచూ వచ్చి బాతాఖానీ కొట్టుతుంటాడు. సత్యమూర్తితో పరిచయం బాగా వృద్ధయింది. వేణుగోపాలరావని మరొక వ్యక్తి, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసులో పని చేస్తున్న వ్యక్తితో కూడా పరిచయము అయింది. వీరందరితోనూ తరుచుగా కబుర్లు చెప్తూ కాలం గడుపుతూండడం అతనికి అలవాటయింది. ఆ రోజు సుకుమార్ అనే ఒక యువకుడితో మాట్లాడుతున్నాడు. సుకుమార్ ఆ వూళ్ళో ప్రసిద్ధ వ్యాపారస్థుడైన వెంకయ్యగారబ్బాయి. అతనికి ఇరవై రెండేళ్ళుంటాయి. నల్లటి రూపైనా కళ్ళు విశాలమై, కోలమొహం కావటం వలన చూడటానికి ఆకర్షణీయంగా వుంటాడు. ఎప్పుడూ సిల్కుబట్టలే కట్తాడు. కుమారస్వామికీ అతనికీ రెండునెలల నుండి పరిచయం ఆరంభమైంది. సుకుమార్‌కు ఆయనంటే చాలా ఇష్టం ఏర్పడింది.

"పెళ్ళయినంత మాత్రాన భార్యను ప్రేమగాచూడడం సాధ్యమవుతుందా? అందులోనూ భార్య, తను మొదటి నుండీ ఎరిగిన వ్యక్తి అయినప్పుడు, ఆ వ్యక్తిని అంతకు ముందు ఏ భావంతో చూసామో ఆ భావమే చాలాకాలం నిలుస్తుందిగాని అది అంత త్వరగా పోదు." అన్న సుకుమార్ మాటలకు కుమారస్వామి చిరునవ్వు నవ్వాడు.

"మీ ప్రవర్తనను మీరు సమర్థించుకుంటున్నారుగాని, మీకు మాత్రం ప్రపంచ వ్యవహారం తెలియదా? ఒక స్త్రీ తన భార్య అయిన క్షణం నుండీ ఆమె యందు భర్తకు ఒకవిధమైన అనురాగం జనిస్తుంది. అలాగే భార్యకు కూడా, భర్త అంటే ఎంతో గౌరవం, ప్రేమా కలుగుతాయి. ఏదో విపరీత కారణముంటే తప్ప ఒకరినొకరు పాత దృక్పథంతో చూడలేరు."

"మీరన్నది అందరి విషయాలలోనూ జరుగదు." అన్నాడు సుకుమార్. వారిద్దరూ, సుకుమార్ యొక్క వైవాహిక జీవితం గురించి చర్చిస్తున్నారు. అతనికి వివాహమై ఆరు నెలలయింది. భార్య కాపురానికి వచ్చి మూడునెలలైంది. కాని అతను భార్యతో సరిగా మాట్లాడడనీ, ఆమె నాదరించటం లేదనీ వెంకయ్యగారూ, ఆయన భార్యా తెలుసుకున్నారు. కానీ తామే ఆ విషయంలో చెప్పటం కన్నా, అతని స్నేహితుల ద్వారా చెప్పిస్తే మంచిదని, వెంకయ్యగారు కుమారస్వామితో విషయమంతా చెప్పి, తన కొడుకుకు నచ్చచెప్పమన్నారు. అసలీ వివాహం సుకుమార్‌కు ఎంతమాత్రం ఇష్టంలేదు. అతను వెంకయ్యగారి ఏకైక పుత్రుడు. అతను పుట్టకముందు వెంకయ్యగారు, తన తమ్ముడి కూతుర్ని పెంచి పెద్ద దానిని చేసి వివాహం చేసారు. సుకుమార్‌కు ఆమె కూతుర్ని చేసుకుంటామని మొదటి నుండీ అనుకున్నారు. ఆ పిల్లను చేసుకోనని సుకుమార్ చాలాకాలం పేచీ పెట్టాడు. కాని చివరకు తలిదండ్రుల బలవంతానికీ, తల ఒగ్గక తప్పలేదు. వివాహం చేసుకున్నాడు గాని, భార్య నాదరించడు. దీనికి అసలు కారణం వేరే వుంది. వెంకయ్యగారి ఇంటి ప్రక్కనే సత్యనారాయణ అని ఒక పెద్ద మిల్లు ప్రొప్రయిటరు వున్నాడు. ఆయనకు ముగ్గురు, పెళ్ళి కెదిగిన పిల్లలున్నారు. పెద్దమ్మాయి శారద సుకుమార్ కన్నా ఒక ఏడాది చిన్న. వారిద్దరూ చిన్నప్పటి నుండీ స్నేహంగా పెరిగారు. యుక్తవయస్సులు వచ్చాక అది అనురాగంగా మారింది. ఇద్దరి కులమూ ఒకటి కాకపోవటం వలన, వివాహం జరుగలేదుకాని వారిద్దరి మధ్యా ఏర్పడిన అనుబంధం తెగలేదు. సుకుమార్‌కు వివాహమైనా కూడా వారిద్దరూ రహస్యంగా కలుసుకుంటూనే వున్నారు. అందువలన సుకుమార్ తన భార్యను సరిగా చూడటం లేదు. తమ పుత్రుని అభిప్రాయానికి వ్యతిరేకంగా వివాహం చేశామే అని కొంతవరకూ బాధపడుతున్న వెంకయ్య దంపతులు, ఆ వివాహం అతనికి సుఖప్రదం కాదేమోనని మరింత బాధ పడుతున్నారు. సుకుమార్‌కు తలిదండ్రులను బాధపెట్టడం ఇష్టంలేదు గాని, శారద తన మనసుని ఆక్రమించుకోవడం వలన భార్యను సరిగా చూడలేకపోతున్నాడు.

"మిస్టర్ సుకుమార్, మీకొక విషయం చెప్తా వినండి. వివాహం అంటే ఒక పవిత్రమైన బాధ్యత అనే విషయం చాలామంది గుర్తించరు. దీనికి కారణం ఈ రోజుల్లో సంప్రదాయం మీదా, పాత పద్ధతుల మీదా గౌరవం పోవటమూ, తత్ఫలితంగా పెద్దవాళ్ళని చేసినా హేళనగా చూడటం, పరిపాటయిపోయింది. పిల్లల ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా వారి వివాహాన్ని నిర్ణయించడం, పెద్దవాళ్ళ తప్పుకావచ్చు. కాని, ఏ కారణం వలనైనా వివాహాన్ని అంగీకరించి, అగ్నిసాక్షిగా వివాహం చేసుకున్న భార్యను సరిగా చూడకపోతే అది మరీ తప్పు. ఇది అనుభవం వృద్ధవుతున్న కొద్దీ జీవితంలో మనం గ్రహించే సత్యం" అన్నాడు కుమారస్వామి.

సుకుమార్ చాలాసేపు ఏమీ మాట్లాడలేదు.

"నమస్తే." అంటూ ఒక వ్యక్తి ప్రవేశించాడు. ఆయన గురించి కుమారస్వామి అంతకు పూర్వమే విని వున్నాడు. ఆయన ఖద్దరు లుంగీ, ఖద్దరు బనీనూ వేసుకొని చేతికర్రతో, తిరుగుతూండడం కూడా చూసాడు. ఆయన వయస్సు అరవై అయినా దృఢమైన శరీరం గలవాడు. నల్లగా, మెరిసే కన్నులతో, పిలకతో ఆయన రూపం చూళ్ళ వాతిలో ఆసక్తి కలిగిస్తుంది. ఆయన గురించి ఆ వూరిలో అనేకులకు అనేక రకాలైన అభిప్రాయాలున్నాయి. కొందరాయన చాలా విజ్ఞానం గలవాడంటారు. మరికొందరాయన మాటలన్నీ వట్టి బూటకాలంటారు.

ఆయన స్వతంత్రంగా బ్రతికే వ్యక్తి, చిన్నప్పుడు గవర్నమెంటు ఉద్యోగానికి, గాంధీజీ స్వాతంత్ర్య సమర శంఖారావం వినడంతోనే రాజీనామా ఇచ్చి, జైలుకు వెళ్ళి రెండేళ్ళు జైలులో గడిపి వచ్చిన దగ్గర్నుంచీ, తన కున్న ఇంగ్లీషు భాషాపటిమతో, ట్యూషను చేసుకుంటూ, వచ్చిన కొద్దిపాటి డబ్బుతోనే కాలం గడుపుతున్నారు, గోపాలరావుగారు.

"నమస్కారం. రండి." అని ఆయన్ని ఆహ్వానించాడు కుమారస్వామి. ఆయన లోపలికి వచ్చి కుమారస్వామి కెదురుగా కూర్చున్నారు.

"మీ [illegible] రమ్మన్నారని వేణుగోపాల్ చెప్పాడు."

"మీకు జ్యోతిషం తెలుసునని విన్నాను."

"నా కొక్క జ్యోతిషమే కాదు అనేక విద్యలు తెలుసు. వైద్యంలో హోమియోపతీ, ఎలోపతీ, ఆయుర్వేదం, యునానీ హెర్బో మినరల్, సైకో ఎనాలిసిస్, మొదలైన విధానాలన్నీ తెలుసు. సైన్సులో ఆటామిక్ థీరీలో డాక్టరేట్ పొందాను. మత విషయంలో వేదాలూ, ఉపనిషత్తులూ, వేదాంతం, అన్నీ నాకు కొట్టిన పిండి. ఇక సాహిత్యంలో కావ్యాలూ, నాటకాలూ, సంస్కృతంలో, ఛందో, అలంకార శాస్త్రాలూ నేను చదివినన్ని మరెవరు చదవలేదు. పామిస్ట్రీ ఆస్ట్రాలజీలు చాలా పరిశోధన చేశాను. మీకు కావాలంటే 'సైకో—ఫిజికో—ఆస్ట్రో—పామిస్ట్రీ చెప్పగలను."

"అబ్బా మీకు ఇన్ని విషయాలు తెలుసునన్నమాట!"

"ఇవేమిటి. ప్రస్తుతం నేను హిందూ సంస్కృతి గురించి రీసెర్చి చేస్తున్నాను. అది పూర్తి కాగానే డాక్టరు రాధాకృష్ణను కలుసుకుని మాట్లాడి అచ్చు వేయిస్తాను. ఇక భారత వేదాంత సభలో మాట్లాడడానికి రమ్మన్నారు. కాని నాకు టైంలేక వెళ్ళలేదు."

ఆయన మాటలకు మనసులోంచి వస్తున్న నవ్వు నాపుకుంటూ, కుమారస్వామి "అలాగా!" అని, ముఖంలో ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచాడు. సుకుమార్, గోపాలరావు గారి వైపు తిరిగి, "మీరు కాశీనుంచి ఎప్పుడు వచ్చారు?" అని అడిగాడు.

"వారం రోజులైంది" అన్నారాయన.

"మీరు కాశీ వెళ్ళారా?" అని అడిగాడు కుమారస్వామి.



"అవును. అక్కడ బెనారస్ హిందూ యూనివర్సిటీలో నా స్నేహితులు కొందరుంటే వారిని కలుసుకొని మాట్లాడడానికి వెళ్ళాను." ఆయనన్న మాటలకు సుకుమార్‌కు కోపం వచ్చింది. ఎందుకంటే, ఆయన కాశీ ఎందుకు వెళ్ళారో అతనికి తెలుసు. అది మభ్యపరిచి మాట్లాడుతున్నారని గ్రహించాడు. కాని అతనేమీ అనకుండా వూరుకున్నాడు.

"మీ రేదో సైకో, ఫిజికో, అన్నారు దాని అర్థమేమిటండీ?" అడిగాడు కుమారస్వామి.

"సైకో—ఫిజిక్—ఆస్ట్రో—పామిస్ట్రీలో మనస్తత్వశాస్త్రం, విజ్ఞానం, జ్యోతిషం, వేదాంతం, హస్త సాముద్రికం ఇవన్నీ వుంటాయి."

"అంతా 'మిస్టరీ'లా వుంది."

"అంతేకాదు, ముఖవైఖరీ విద్యా, అంగవైఖరీ విద్యా మొదలైన విద్యలనేకం వున్నాయి. మీలాంటి వారికివేమీ తెలియవు. ఇదంతా మన మహర్షులు కనిపెట్టిన శాస్త్రం."

"అయితే మా భవిష్యత్తు గురించి చెప్తారా?"

"మీరు పుట్టిన సమయం, తేదీ చెప్తే జాతకం వేసి చెప్తాను. అదికూడా ఇతరులు వేసిన జాతకం నాకు పనికిరాదు. జాతకం వెయ్యడానికి వారంరోజులు కావాలి. ఫలితాలు చెప్పాలంటే ఆరునెలలు ఆ జాతకం పరిశీలించాలి. మరి దానికి తిరుగులేదు."

ఆయన మాటలు తమాషాగా కన్పించినా ఆయన జ్యోతిషం బాగా చెప్తారని విని వుండడం వలన కుమారస్వామి ఆయనకు తన జనన తేదీ మొదలైన వివరాలు కాగితం మీద వ్రాసిచ్చాడు. ఆ కాగితం తీసుకుని మళ్ళీ వారంరోజులలో కలుస్తానని చెప్పి గోపాలరావుగారు వెళ్ళిపోయారు. ఆయన వెళ్ళిపోగానే సుకుమార్, "ఈయన వన్నీ అబద్ధాలే. పైగా డాబులు. మా ప్రక్కింటాయన కొడుకు ఇంటర్మీడియట్ పాసై, ఇంజనీరింగు సీటు కోసం ప్రయత్నించి ఎక్కడా దొరకకపోతే, ఈయన వాళ్ళతో, బెనారస్ హిందూ యూనివర్సిటీలో తనకు తెలిసిన వాళ్ళున్నారనీ, తన వాళ్ళతో మాట్లాడి సీటు ఇప్పించగలనన్నాడు. వాళ్ళీయన మాటలు నమ్మి, ఈయననూ ఆ అబ్బాయినీ, ఖర్చులిచ్చి కాశీ పంపించారు. తీరా వెళ్తే అక్కడ ఈయనకు తెలిసిన వాళ్ళెవరూ లేనేలేరుట. పూరికే, ఆ ప్రిన్సిపాలునీ, లెక్చరర్నీ కలుసుకొని, సీటు లేదని విని వచ్చుకున్నారట. ఒక వారంరోజులు కాశీ యాత్ర చేసి మొన్ననే తిరిగొచ్చారు. ఆయన కాశీ సరదా తీర్చుకున్నారు."

"బాగుంది. ఆయన చెప్పడం, వాళ్ళు నమ్మడం రెండూ తమాషాగానే వున్నాయి. కొందరికి తమ గురించి గొప్పలు చెప్పుకోవడం ఒక అలవాటుగా అయిపోతుంది. నమ్మే వాళ్ళుంటే బోల్తా పడతారు."

"అవును ఆ అవసరం ఎలా అనిపిస్తుంది.

సుప్రభాతం

మీకు జ్యోతిషం చెప్పించుకోవాలని వుంది కాబట్టి, ఆయన జ్యోతిషం గురించి చెప్పిన మాటలు నమ్మారు. అలాగే వాళ్ళకు ఇంజనీరింగు సీటు అవసరం కాబట్టి, ఆ మాటలు నమ్మారు." అన్నాడు సుకుమార్.

"అవును." అన్నాడు కుమారస్వామి లేలో చిస్తూ.

సూర్యం ప్రవేశిస్తూ, "అయ్యా, రేపటి నుండీ శ్రీరామనవమి ఉత్సవాలు జరుగుతాయి. మనకు కొంత కాలక్షేపం." అన్నాడు.

"ఏముంది పురాణాలూ, హరికథలేగా" అన్నాడు సుకుమార్.

"అవే చాలు. కొంత సందడి కల్పిస్తాయి."

"ఈ వూళ్ళో బాగా చేస్తారా?" అని కుమారస్వామి అడిగాడు.

"ఓ! చాలా చందాలు వసూలు చేశారు"

"ఎవరు, ఈ ఉత్సవ నిర్వహణ అంతా?"

"బదిరీ, రంగారావు, దామోదరయ్యరు, గోపాలన్, మొదలైన ప్రభృతులంతా వున్నారు. అంతా ప్రకాశంగారి మనుషులే. ఆయన ఈ కమిటీకి ప్రెసిడెంటు. అప్పుడే కొన్నివేలు వసూలయ్యాయి."

"అవును. వాళ్ళు తల్చుకుంటే తిరుగేముందీ. ప్రకాశం, పర్తికు అందరికీ, 'మీవంతు ఇంత.' అని కబురంపితే చాలు వాళ్ళు గడగడ వణుకుతూ ఇచ్చేస్తారు. అయినా ఇందులో సగమైనా ఉత్సవానికి ఖర్చవుతుందో లేదో! తక్కినదంతా, దేవుడి పేరు చెప్పి 'శ్రీ మద్రమా రమణ గోవిందో హరి!'" అన్నాడు సుకుమార్, చేతితో నోటిని చూపిస్తూ.

"మీ నాన్నగారు చందా వెయ్యలేదుటగా?" అన్నాడు సూర్యం.

"అవును. వీళ్ళ దురహంకారానికి మితి లేకుండా వుంది. ఆయనను సవ్యంగా చందా ఇమ్మని అడిగివుంటే, ఏదోఇచ్చేవారు. కృష్ణంనాయుడు నోటి కొచ్చినట్లు వాగాడు. దాంతో ఆయనకు వళ్ళు మండి, నాటు పదార్లు కన్నా ఎక్కువివ్వనన్నారు. వాళ్ళు తీసుకోము అన్నారు."

"కృష్ణంనాయుడంటే మునసబు కదూ?" అనడిగాడు కుమారస్వామి, సూర్యం అవునన్నాడు.

తరువాత కొద్దిసేపు సంభాషణ ప్రొఫెసరు గోపాలరావుగారి మీద జరిగింది. ఆయనను అంతా అట్లా పిలుస్తారు. సూర్యం ఆయన గురించి మరికొన్ని తమాషాలు చెప్పుకుంటూ వచ్చాడు. అంతా కాసేపు నవ్వుకున్నారు. సుకుమార్ తన "ఆక్వేరియం" చూడటానికి రమ్మని కుమారస్వామిని ఆహ్వానించి వెళ్ళిపోయాడు. అతను తమ ఇంట్లో, హాల్లో గాజుతొట్టె పెట్టి, అందులో నీళ్ళుపోసి, రకరకాల రంగురంగుల చేపల్ని పెంచుతున్నాడు. అదంటే అతనికి విపరీతమైన సరదా. ఆ గాజు తొట్టెలో అడుగున ఎలెక్ట్రిక్ బల్బులను కూడా అమర్చాడు. ఆ బల్బుల వెలుగులో, ఆ చేపలు తమ వింత రంగులతో, పైకీ, క్రిందకీ తిరుగుతూ ఉంటే చూసే వారికి చాలా ఆనందంగా వుంటుంది. అతను తన ఇంటికి వెళ్ళేసరికి, ఫ్యూజుపోయి, ఇంట్లో దీపాలారిపోయి వున్నాయి. వెంటనే ఒకవైరు ఫ్యూజు కారియర్‌లోవేసి లైట్లు వెలిగేట్లు చేశాడు. కొద్దిసేపు, తన ఆక్వేరియం వద్ద గడిపి, భోజనానికి లేచాడు.

మరునాడు శ్రీరామనవమి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆంధ్రదేశంలో చాలా వూళ్ళల్లో శ్రీరామనవమి ఉత్సవాలు విరివిగా జరుగుతాయి. పెద్దపెద్ద పందిళ్ళు వేసి, పురాణాలూ, ఉపన్యాసాలూ, హరికథలూ, వుండేట్లు ఆ మందిరము కట్టించాడు. ప్రజలలో భక్తిప్రపత్తులు అత్యధికంగా వున్నాయనటకు నిదర్శనంగా ఈ ఉత్సవాలకు చందాలూ బాగానే వసూలవుతాయి. కార్యక్రమాల్ని చూడటానికి జనం, చుట్టుప్రక్కల పల్లెటూళ్ళ నుంచి కూడా వేల సంఖ్యలో వస్తారు. స్త్రీలు చాలామంది వస్తారు కాబట్టి, కార్యక్రమాలెలా వున్నా నయనానందకరంగా యువతీజన సందర్శనమైనా చెయ్యవచ్చునని, యువకులనేకులు వచ్చి ఓపికతో కార్యక్రమాలు వింటూంటారు. విధిగా ఈ కార్యక్రమాలలో పాల్గొని, భక్తిని విశేషంగా ప్రదర్శించే వారిలో సత్తెయ్య సెట్టిగారూ, ఆయన భార్యా ముఖ్యులూ. ఆ తొమ్మిది రోజులూ, తమ భారీ దేహాల్ని ఈడ్చుకుంటూ వెళ్ళి, ఆ పురాణాలూ, హరికథలూ, శ్రద్ధగా విని, హరికథకులకు విధిగా ఒక్కొక్క రూపాయైనా దక్షిణ సమర్పించి, తమ భక్తినీ, రసికతనూ చాటుకుంటూంటారు. ఎర్రటి పట్టుబట్ట కట్టుకున్న

క్రాపు మీద పిలకతో, నుదుట నామాలతో పెద్దపొట్టతో, 'శెట్టిగారూ, ఆయన భార్య నీలిరంగు పట్టుచీర కట్టుకుని, ఒంటి నిండా నగలతో, పెద్ద నడుముకి, పెద్ద వడ్డాణంతో, కళ్ళజోడుతో, తిరుగుతూ ఉండే ఆ వుత్సవాలకు నిండుగా వుంటుంది. ఇంకా మరికొంత మంది వ్యక్తులు తమ భక్తిని ఆ రోజుల్లో వ్యక్తంచేస్తూ, కార్యక్రమాలకు స్వచ్ఛంద సేవ చేస్తూంటారు కాని, శెట్టిగారి సాటి ఎవరికీ రాదు.

ఆంధ్రదేశంలో శ్రీరామ భక్తి హెచ్చు. మన పోతరాజుగారూ, త్యాగరాజుగారూ భద్రాచల గోపరాజుగారూ, రాముణ్ణి తమ హృదయాలలో నిలుపుకోవడమే కాకుండా, ఆంధ్రదేశంలోని ప్రతివ్యక్తి హృదయానికీ సన్నిహితమయ్యేటట్లు తమ కవితగానాలతో రామభక్తిని ప్రభోదం చేసారు. 'రామభద్రుడు పలికిస్తున్నాడు, నేను పలుకుతున్నాను' అని పోతన్నగారూ, 'ఉండేది రాముడొకడు, ఊరక చెడిపోకే మనసా' అని త్యాగయ్యగారూ, 'రాముని కంటే వేరు దైవమికలేడని' రామదాసుగారూ, ఆంధ్ర హృదయాలు భక్తితో పులకించి, ఆనంద పారవశ్యతలో మైమరిచిపోయేటట్లు చేసారు. బెంగాల్‌లో కాళికా రాధనా, తమిళదేశంలో శైవారాధనా, మరి ఇతర రాష్ట్రాలు కొన్నిట్లో కృష్ణభక్తీ హెచ్చుగా వున్నట్లు ఆంధ్రదేశంలో రామభక్తులు చాలామంది వున్నారు, ఆరాధనా విరివిగా జరుగుతుంది.

మొదటిరోజు శ్రీరామ విగ్రహం, సీతా లక్ష్మణ ఆంజనేయాది విగ్రహాలతో సహా ఊరేగింపు జరుగుతుంది. ఆ గ్రామంలోని పెద్దలంతా, ఆ ఊరేగింపులో పాల్గొని, దేవుణ్ణి ఊరేగిస్తూ తీసుకువచ్చి మందిరంలో నిలుపుతారు. ఆ యేడాది, సాయంకాలం ఆరు దాటాక ఉత్సవం ప్రారంభిస్తూ, బాణా సంచా ఉత్సాహంగా కాలుస్తూ, బాండు మేళంతో, రామవిగ్రహాన్ని పల్లకీలో వుంచి ఊరేగింపు ఆరంభించారు, మొదటిరోజున పెద్దలంతా, రామవరం బజారు వీధిలో ఇంటింటా హారతులూ, కొబ్బరికాయలూ స్వీకరిస్తూ, మెల్లిగా సాగుతోంది ఊరేగింపు. వర్తకులు చాలామంది ఆ ఊరేగింపులో పాల్గొంటారు. వెంకయ్యగారు తమ కొట్టు మీద కూర్చొని, ఊరేగింపులో పాల్గొనాలా? వద్దా? అని ఆలోచిస్తున్నారు. పండా దగ్గర వచ్చిన పేచీవల్ల, ప్రకారం మనుషులంతా తన మీద గుర్రుగా వున్నారని ఆయనకు తెలుసు. కృష్ణంరాయుడు ప్రకాశానికి కుడిభుజం. కాని అతి దుర్మార్గుడు. వీళ్ళదే పైచెయ్యి అన్నట్లున్నా.

ఊరేగింపు బజారులో ముందుకు వెళ్ళేకొద్దీ జనంలో భక్త్యుత్సాహాలు పెరుగసాగాయి. ఆశ్రిత జనపాలకుడూ, ఆపద్బాంధవుడూ సంరక్షకుడూ, భక్తజన పరిపాలకుడూ అయిన ఆ శ్రీరామచంద్రమూర్తి సపరివారంగా, తరలి వస్తున్నట్లుంది వారికి.

వెంకయ్యగారి కెళ్ళై అయిదేళ్ళంటాయి. పంచెకట్టు మీద తెల్లని చొక్కా, కండువాతో ఆయన తన కొట్లో పచారు చెయ్యసాగారు. ఉత్సవాన్ని చూస్తూంటే తనూ ప్రతి సంవత్సరంలాగే, ఆ జనంలో పాల్గొంటే బాగుండుననిపించింది. కాని మాట మాత్రంగానైనా ఎవరూ తనను పిలవలేదు. వెళ్తే వాళ్ళు తనను అదోక లాగ చూస్తారేమోననిపించింది. తన తోటి వర్తకులు, అధికార్లంతా, పల్లకీ వెనకాల నడుస్తున్నారు. ఆయనది విశాలమైన మొహం, నెరిసిన జుట్టూ. అసందిగ్ధత ఆమోహంలో ప్రస్ఫుటమౌతోంది. ఆయన గుమాస్తాలు ఆయన చిరాకు గమనించారు.

అయినా ఇది భగవంతుని ఊరేగింపు రావడానికి ఎవరికీ హక్కులేదు, రమ్మని ఎవరిని పిలువానక్కరలేదు. తనే వెళ్ళి వాళ్ళలో కలుద్దామనుకునే సరికి, తన యింటి దగ్గర నుంచి, వెంటనే రమ్మని కబురొచ్చింది. కోలాహలంగా జరుగుతున్న ఉత్సవం మధ్యగా, ఇంటికి తొందరగా వెళ్ళవలసి వచ్చింది.

సుకుమార్ ఆరోజు సాయంకాలం ప్రతిరోజూ తన అలవాటు ప్రకారం షికారు వెళ్ళివచ్చి, బట్టలు విప్పుకుంటూ, తన అక్వేరియం వైపు చూశాడు. ఆ గాజు తొట్టికి ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ బల్బు [illegible] వెలగటంలేదు. అది సరిచేద్దామని అక్వేరియం వద్దకు వెళ్తూంటే, తల్లి భార్యా కూడా, భోజనంచెయ్యడానికి రమ్మని పిలవసాగారు. 'ఇప్పుడే వస్తా'నని వాళ్ళకు జవాబు చెప్పి ఆ గాజు తొట్టె వద్దకు వెళ్ళాడు. వెళ్తూనే ఆ తొట్టెలోని నీళ్ళలోకి చెయ్యిపోనిచ్చాడు. అంతకుముందే వైరొకటి తెగిన కారణంగా, కరెంటు ఆ నీటిలోకి వచ్చి వుంది. అటువంటి నీటిలో చెయ్యి పెట్టేసరికి, కొన్నివందల యూనిట్ల కరెంటు ఒక్కసారిగా అతని శరీరంలోకి ప్రవేశించింది. ఇంట్లోని లైట్లన్నీ ఒక్కసారిగా ఆరిపోయాయి. ఇంట్లో వాళ్ళంతా ఒక్కసారి కేక వేశారు. అంతకు కొద్ది సెకనుల ముందే కేక వేసిన సుకుమార్ శరీరంలోని జ్యోతి కూడా ఆరిపోయింది. ఆ ప్రక్కింటి మనుష్యులు వచ్చి, విషయం తెలుసుకుని ఒకరు వెంకయ్యగారి కోసం, మరొకరు డాక్టరు కోసం, మరొకరు ఎలక్ట్రీషియన్ కోసం పరిగెట్టారు.

సుకుమార్ శరీరాన్ని ఇవతలకు లాగి దానిలో ప్రాణమేమైనా వుందేమోనని డాక్టర్ వచ్చేలోగా తక్కినవాళ్ళు చూశారు. కమిలిపోయి, నల్లగా మాడిపోయిన ఆ శరీరంలో ఎక్కడా ఊపిరి పీలుస్తున్న గుణం లేదు. వెంకయ్యగారు, కొడుకు దేహాన్ని చూచి గుండె చెరువై నోట మాటరాక స్తంభించిపోయారు. ఆయన భార్యా, కోడలు ఏడుస్తూనే వున్నారు. ఎలక్ట్రీషియన్ వచ్చి, ఫ్యూజును పరీక్ష చేసి, ఎవరో తెలియని వాళ్ళు ఫ్యూజు వెయ్యడంవల్ల, అంత కరెంటు ప్రవహిస్తూంటే అది తెగిపోకుండా నిల్చిందని గ్రహించాడు. అది ఆ క్రితం రోజు సుకుమార్ చేసిన పనే. సరియైన తీగ అందుబాటులో లేకపోవడం వలన, దగ్గర వున్న ఏదో ఒక తీగ వేశాడు.

ఇల్లంతా లైట్లు మళ్ళీ వెలిగాయి కాని సుకుమార్ దేహంలోని దీపం వెలుగలేదు. డాక్టరు రెండుగంటల సేపు తంటాలు పడ్డాడు, పోయిన ప్రాణాన్ని రప్పించడానికి వెంకయ్యగారి తృప్తి కోసం.

దేవుడి ఊరేగింపు వైభవంగా సాగిపోతోంది. ఆ గ్రామంలోని పెద్దలంతా ఉత్సాహంతో ముందు నడుస్తున్నారు. గొప్ప వాళ్ళ ఇళ్ళ వద్ద హారతు లందుకోవటానికి కొద్ది నిముషాలు నిలుస్తున్నాడు దేవుడు. బీదవాళ్ళు ఆయనను దూరం నుంచి చూసే ప్రార్థిస్తున్నారు. స్త్రీలలో, పురుషులకన్నా భక్తి విశేషంగ వుంటుంది. వారిది కోమలమైన మనసు. తమ ఇంటి గడపలలోనూ కిటికీల వద్దా నుల్చుని భక్తిపూరిత నయనాలతో ఆ భక్తవరదుడి విగ్రహాన్ని చూస్తున్నారు.

వెంకయ్యగారికి సంభవించిన ఆపద, ఊరేగింపులో వున్న పెద్దలకు తెలిసింది.

తెల్లవారి పూరుకున్నారు. మునసబు కరణాల మధ్య సంప్రతింపులు జరిగాయి. ఊరేగింపులో నడుస్తుండగానే దామోదరయ్యరుని కదిపి చూశారు. వారి ఊహల్ని అతనూ ఆమోదించాడు. పంచాయతీ జరపందే శవాన్ని ఎలాగా, బయటకు కదపలేరు కాబట్టి, వెంకయ్య తన చేతిలోనే వున్నాడని వారికి తెలుసు. నరవాసన వేసిన రాక్షసుల్లా ఆనందించారు. దేవుడు తనకేమీ తెలియనట్లు అభయహస్తం లోకానికి ఇస్తూనే ఊరేగుతున్నాడు.

ఊరేగింపు రామమందిరంవద్దకు వచ్చాక దేవుడి విగ్రహాన్ని, వేదపఠనం చేస్తూ మందిరంలోకి తీసుకువెళ్ళి పూజ చేశారు. ఆరాత్రి జరుగవలసిన హరికథా కార్యక్రమం ప్రారంభమైంది.

ఒక వైపున, డాక్టరు ఇంక ఎంత ప్రయత్నించినా పోయిన ప్రాణం తిరిగిరాదని చెప్పి వెళ్ళిపోవడం, మరొక వైపున శవాన్ని పంచాయతీ చెయ్యందే కదపడానికి వీల్లేదని మునసబు దగ్గర నుండి కబురు రావడం ఒకేసారి జరిగాయి. ఆ కబురులో వున్న అర్థం వెంకయ్యగారికీ, ఆయన బంధువులకీ బాగ తెలుసు. వెంకయ్యగారు అసలు తను స్పృహలో వున్నాడో లేదో ఆయనకే తెలియనంత దుఃఖంలో వున్నారు. అందువలన ఆయన అన్నగారి అబ్బాయి, మోహనరావు, పూనుకుని కృష్ణంరాయుడితో సంప్రతింపులు ప్రారంభించాడు.

కృష్ణంరాయుడు ఎప్పుడూ డోసుతోనే వుంటాడు. పరమ రౌడీ. మొహంలో, క్రూరత్వం ఉట్టిపడుతూ వుంటుంది. మోహనరావుతో మూడే ముక్కలు చెప్పాడు. పదివేలు ఇస్తే, శవాన్ని కదలనిస్తామనీ, లేకపోతే పంచాయతీలో, దీనిని హత్యగా తేల్చి 'పోస్టుమార్టమ్' కు పంపిస్తామనీ చెప్పాడు. పెద్దింటి కుర్రవాడి శవాన్ని పోస్టుమార్టమ్‌కు పంపించడానికి ఎవరంగీకరిస్తారు?

నాటిలో, శవాన్ని నక్కలు కాసినట్లు, పెద్దమనుషులంతా శవాన్ని అమ్మే డబ్బు కోసం మూగారు. మోహనరావు చాలాసేపు బతిమాలాడు, అంత డబ్బు ఇచ్చుకోలేమని మరో సందర్భంలోనయితే విషయం ప్రకాశం వద్దకు వెళ్ళేది. అతను కొంత పట్టూ విడుపూ కల మనిషి కాబట్టి, కొంతైనా

ణా
రాయుడు ఎదురు చెప్పడు. కాని ప్రస్తుతం ఉత్సవాల చందా విషయంలో, వెంకయ్యగారి మీద ప్రకాశానికి కోపం వచ్చిందని అందరికీ తెలుసు. అందువలన ప్రకాశంవద్దకు వెళ్తే లాభంలేదని రెండు వైపుల వారికీ తెలుసు. చివరికి వెంకయ్యగారి బంధువు అంతా ప్రతివాదాలగా, కొద్ది మొత్తాన్ని తగ్గించి, చివరకు, రాత్రే పంచాయతీ ముగించి, శవాన్ని దహన కార్యానికి విడుదల చేశారు, కృష్ణారాయుడి ముఠా. ఇరవై రెండేళ్ళ కొడుకుని పోగొట్టుకున్న వెంకయ్యగారూ, వివాహమైన కొద్ది కాలంలోనే భర్తను పోగొట్టుకొన్న ఆయన కోడలూ ఒక్కగా నొక్క బిడ్డను కాటి కప్పగిస్తున్న ఆయన భార్యా, దుఃఖంతో తెల్లవార్లూ కుమిలిపోయారు. ప్రొద్దునే సుకుమార్‌కు అంత్యక్రియలు జరిగాయి. వీరందరితో పాటూ పక్కింటి శారద కూడా దుఃఖించింది.

(సశేషం)



వారఫలం

23-12-1966 శుక్రవారం మొదలు
29-12-1966 గురువారం వరకు.

మేషం : వృత్తివ్యాపారాల్లో యిదివరకు యేర్పడిన చికాకులు తొలగిపోతాయి. అవసరానికి యేదో ఒక విధంగాడబ్బు చేతికి వస్తుంది. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ప్రయాణాలు కొంచెం శ్రమమీద ఫలిస్తాయి.

స్త్రీలకు— కుటుంబ కార్యక్రమాలు నిరాటంకముగా నెరవేరుతాయి. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృషభం : వారం ప్రారంభంలోనే వృత్తివ్యాపారాల్లో చికాకులు యేర్పడతాయి. తరువాత సర్దుకొంటాయి. కొన్నివ్యవహారాల్లో అధికవ్యయం జరగడంవలన ఆర్థికంగా వత్తిడి వస్తుంది. భారీఎత్తున చేసేవ్యాపారాలు వాయిదా వేయడం మంచిది. ఆరోగ్యభంగం కలుగుతుంది. మిత్రులవల్ల వస్తువులు పోవచ్చును.

స్త్రీలకు— ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. బంధుమిత్రులను కలుసుకొంటారు.

మిధునం : కొన్ని వ్యవహారాలు సులువుగా నెరవేరినా, మరికొన్నింటిలో శ్రమపొందవలసి వస్తుంది. వృత్తిలో యెవరినీ విశేషంగా నమ్మడంతగదు. సాహసముతోకూడిన వ్యవహారాలు కొంతవరకు లాభిస్తాయి. వారం మధ్యలో చికాకులు వస్తాయి. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో అధికవ్యయం జరుగుతుంది. ప్రయాణాలోచనలు చేస్తారు.

కర్కాటకం : వ్యాపారంలో మీఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. వృత్తిలో ప్రయోజనం గల వస్తువులను కల్పుకొంటారు. ఆర్థిక వ్యవహారాలు యిదివరకటికంటే బాగా ఉంటాయి. ఉద్యోగంలో మిత్రులకు ఉపకారం చేయగలరు. వారాంతంలో ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది.

స్త్రీలకు— ఆరోగ్యంబాగానె ఉంటుంది. బంధువుల వ్యవహారాల్లో మీకృషి ఫలించగలదు.

సింహం : వృత్తి వ్యాపారాల్లో మీకు ముమ్మందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు. ఆర్థిక వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. ఉద్యోగంలో అధికారులుకూడా మీ అభిప్రాయాలు ఆమోదిస్తారు. ప్రయాణాలు ఆర్థిక వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. ప్రయాణాలు లాభదాయకంగా ఉంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

స్త్రీలకు— కుటుంబ కార్యక్రమాలు సంతృప్తికరంగానెరవేరుతాయి. విలువవస్తువులు కొంటారు.

కన్య : వ్యవహారాలమాట యెలాగ ఉన్నా, వృత్తి వ్యాపారాల్లో మొత్తంమీద ఆదాయంమాత్రం బాగా ఉంటుంది. వారం ప్రారంభంలో సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. నూతన వ్యాపారాలు కొంచెం శ్రమమీద లాభించగలవు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతిలభిస్తుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యవిషయంలో జాగ్రత్త అవసరం. సంతోషకరమైనవార్తలను వింటారు.

తుల : వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరుతాయి. వారం మధ్యలోమాత్రం చికాకులు యేర్పడినసర్దుకొంటాయి. భాగస్వాములతోకలిసిచేసే వ్యాపారాల్లో నూతనావకాశాలు లభిస్తాయి. రాజకీయవ్యవహారాలు ప్రోత్సాహకరంగ ఉంటాయి. మిత్రులకు సహాయంచేస్తారు.

స్త్రీలకు— కుటుంబకార్యక్రమాలు కొంచెం శ్రమమీద నెరవేరతాయి. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృశ్చికం : ప్రయత్నించిన పనులకు ఆటంకాలు రావడం అనుకోనివ్యవహారాలు నెరవేరడంవంటి సంఘటనలు జరుగుతాయి. మీరుయిదివరకు జరిపిన వ్యవహారాలవల్ల యిప్పుడు ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. ప్రయాణాలు శ్రమమీద ఫలిస్తాయి. పైటివారిలో గౌరవంబాగా ఉంటుంది. అనుకూల వార్తలను వింటారు.

స్త్రీలకు— ఆరోగ్యంబాగా ఉంటుంది. సాహిత్య కళారంగాల్లో మీకృషి రాణిస్తుంది.

ధనుస్సు : వృత్తి వ్యాపారాల్లో కొంచెం శ్రమ కలిగినా, దానికితగిన ప్రతిఫలం లభించగలదు. సమయానికి యేదోఒకవిధంగా డబ్బుచేతికి వస్తుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సాంఘికవ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాటివారితో మాటపట్టింపులకు దిగడం తగదు.

స్త్రీలకు— కుటుంబ కార్యక్రమాలకు అనేకో మార్పులు వస్తాయి. దైవకార్యాలు నెరవేరుతాయి.

మకరం : ప్రయత్నించిన ప్రతిపని నెరవేరుతుందికాని ఫలితంమాత్రం సంతృప్తికరంగా ఉండదు. వృత్తిలో కొత్త వారితోపోటీని యెదుర్కోవలసివస్తుంది. రాజకీయవ్యవహారాల్లో ప్రతిపక్షాలసంచలనం పెరుగుతుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీకృషి రాణించగలదు. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది.

స్త్రీలకు— ఆరోగ్యంబాగానె ఉంటుంది. శుభకార్యాలవిషయంలో అనుకూలవార్తలను వింటారు.

కుంభం : వ్యాపారవిస్తరణ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. అధికారులవలన జరుగవలసిన వ్యవహారాలు కొంచెం శ్రమమీద నెరవేరతాయి. వృత్తిరీత్యా చేసేప్రయాణాలు ప్రయోజనకరంగా ఉంటాయి. ఉద్యోగంలో మీసమంచితనమే మీకు యిబ్బంది కలిగిస్తుంది. మిత్రులకు సహాయం లభిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలుసామాన్యంగా ఉంటాయి. సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది.

మీనం : మీరుయిప్పుడు జరిపే వ్యవహారాలవల్ల తక్షణం తాత్కాలికమైన లాభమేకాకుండా ముమ్ముందు కూడా ఉపయోగం ఉంటుంది. రావలసినడబ్బు సమయానికి అందుతుంది. సాహసముతోకూడిన వ్యవహారాలుకూడా లాభించగలవు. కోర్టు వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతానానికి విద్యావిషయంలోమేలు లభిస్తాయి.

—మహేష్

కమ్యూనిస్టు దేశాలలో కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్

(గత సంచిక తరువాయి)

ఆర్. వెంకట్రామన్

"మాస్కో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ది పీపుల్స్ ఆఫ్ ఆసియా" అనే సంస్థ ఒక్కటి రష్యాలో వుంది. భాషలకు సంబంధించిన పెక్కు పరిశోధనలను ఆ సంస్థ జరుపుతున్నది. ఆ సంస్థకు వెళ్ళిన కామరాజ్‌కు ఆ సంస్థ డైరెక్టర్ శ్రీ కకొవిరొవ్ స్వాగత మిచ్చారు. భారతీయ భాషలలోని గ్రంథాలలో ఏఏ గ్రంథాలు రష్యా భాషలోకి అనువదించబడుతున్నాయనే విషయాన్ని, వాటిని చదవడానికి ఏఏ వసతులు చేయబడ్డాయనే విషయాన్ని గురించి, ఆ డైరెక్టర్ వివరించారు.

బెంగాలీ, హిందీ, తమిళ భాషలలోని గ్రంథాలను రష్యన్ భాషలోకి అనువదించామని, ఈ భాషలను పలువురు రష్యా వారు నేర్చుకొంటున్నారని డైరెక్టర్ తెలియ జేశారు. తమిళం నేర్చుకొనే రష్యన్ విద్యార్థి ఒక్కరు తమిళంలో కొంత మాట్లాడారు. కొన్ని మాటల వుచ్చారణ మినహాయిస్తే, చక్కని తమిళంలోనే ఆయన మాట్లాడారు. తర్వాత కామరాజు పెక్కు రష్యా— తమిళ గ్రంథాలను వారికి స్నేహ ఓహుమతిగా ఇచ్చారు. మేము తీసుకొని వెళ్ళిన కొన్ని తమిళ గ్రంథాలను ఆ సంస్థకు బహూకరించారు కామరాజు.

రష్యాలోను మనదేశంలోలాగే బహిరంగ సభలు విశేషంగా జరగవు అలా జరిగే కొన్ని బహిరంగ సభలు ఏదో హాలులో జరుగుతాయి.

సోవియట్— భారత సౌహార్ద సంఘం పక్షాన ఒక బహిరంగసభ ఏర్పాటయింది. హాలు పట్టని జనం. దానికి శ్రీమతి నినా పపోవా అధ్యక్షత వహించారు ఈమె విదేశ సౌహార్ద సంఘాల యూనియన్ (యూనియన్ ఆఫ్ సొసైటీస్ ఆఫ్ ఫ్రెండ్‌షిప్ విత్ ఫారిన్ కంట్రీస్) అధ్యక్షురాలు.

కొన్ని సంవత్సరాల క్రితం రష్యా సాంస్కృతిక శాఖా మంత్రిగా వున్న శ్రీమతి నినా పపోవా భారత దేశానికి వచ్చారు. అందువల్ల కామరాజు ఆమెను బాగా తెలుసు.

బహిరంగ సభలో కామరాజుకు గొప్పగా స్వాగతమిచ్చి ప్రసంగించారు నినాపపోవా. భారత సోవియట్ సత్సంబంధాలను గురించి, ఈ సత్సంబంధాలు ప్రపంచ శాంతికి ఎంత అవసరమన్నదానిని గురించి ఆమె వివరించారు. కామరాజు రాకతో సోవియట్— భారత ప్రజల మధ్య విడదీయరాని సంబంధం ఏర్పడినదని కూడా ఆమె అన్నారు.

కామరాజు చాల గొప్పగా సమాధానం చెప్పారు. సోవియట్ దేశంలో ఆయన చేసిన ప్రసంగాలలో చాల దీర్ఘమైనది ఇదే. 30 నిమిషాల పాటు ప్రసంగించారు కామరాజు.

"నేను సోవియట్ దేశంలో అడుగు పెట్టినది మొదలు ప్రతి రంగంలోను మీరు పొందిన మహత్తర పురోభివృద్ధిని చూస్తున్నాను ఉదాహరణంగా, ఆర్థిక రంగంలో మీరు వెళ్ళే వేగం ఇతరులకు ఆశ్చర్య విభ్రాంతులను కలిగిస్తున్నది. సోవియట్ భారత దేశాల మధ్య సుదీర్ఘ కాలంగా సత్సంబంధాలు అభివృద్ధి అవుతున్నాయి. సరిహద్దుల దృష్టితో మన దేశాలు కలిసివుండకపోయినప్పటికీ, అంతరంగంలో ఉభయ దేశాలూ పరస్పరం పెనవేసుకుని వున్నాయి.

"మీ దేశంలో జరిగిన మహత్తర విప్లవాన్ని మా విప్లవ కవి భారతి ప్రశంసిస్తూ, అద్భుతమైన గీతాలు వ్రాశారు మీ విప్లవ నాయకుడు లెనిన్ 'భారత దేశం స్వతంత్రమయితే బీదలైన ఆసియా దేశాలు కూడా విడుదల పొందుతాయి' అని విశ్వసించారు. మేము స్వాతంత్ర్యం పొందిన పిదప, మన ఉభయ దేశాల అంతరంగ సంబంధం బలపడింది. ఆర్థిక రంగంలో సహకారం, సాంస్కృతిక రంగంలో ప్రతినిధి వర్గాల ఏర్పాటు, రాజకీయ రంగంలో సద్భావం— ఇవన్నీ అభివృద్ధి చెందాయి.

"మా ప్రథమ ప్రధాని నెహ్రూజీ మీ దేశానికి 1927 లో మొదటిసారిగా విజయం చేశారు. ఆటు తర్వాత పెక్కుసార్లు సద్భావ రాయబారిగా విచ్చేశారు. మీ దేశం అభివృద్ధిని చూచి, అదేవిధమైన అభివృద్ధి భారతదేశంలోను ఏర్పడాలనే దృష్టితో ప్రణాళికా సంఘం నియమించి ప్రోత్సహించారు. మీరు వ్యవసాయ రంగంలో సూరత్‌గఢ్ వ్యవసాయ సహకార క్షేత్రానికి చేసిన సహాయం, పరిశ్రమ రంగంలో భిలాయ్ వంటి ఉక్కు కర్మాగారాలకు చేసిన సహాయం, విద్యుద్రంగంలో నెయ్‌వేలి విద్యుదుత్పత్తి కేంద్రానికి చేసిన సహాయం మొదలయిన వాటికి మేము ఎంతో ఋణపడి వున్నాము.

"నేడు వియత్నాంలో జరుగుతున్న యుద్ధం మూడవ ప్రపంచ యుద్ధంగా పరిణమించరాదనే మేము కూడా ఆందోళన పడుతున్నాము. వియత్నాం యుద్ధాన్ని నిలపడానికి చేసే ప్రయత్నాలలో అన్ని దేశాలూ పాల్గొనాలి. దీనిని గురించి మా ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి స్పష్టంగా చెప్పే వున్నారు. వియత్నాం పోరాటం ఆపడానికి అమెరికా వెంటనే విమాన దాడులను ఆపాలనేది మా కోరిక. శాంతి దృష్టిగల దేశాలన్నీ దీనికోసం తీవ్రమయిన ప్రయత్నాలకు పూనుకోగలవని నేను విశ్వసిస్తున్నాను.

"మా భారత పిత గాంధిజీ ప్రపంచ శాంతి దూత. ప్రపంచంలో యుద్ధం అన్నదానినే రూపుమాపాలని ఆయన కలలు గన్నారు. ఆయన మార్గములో నడచిన మా నాయకుడు జవాహర్‌లాల్ నెహ్రూ దానికోసం నిరంతరం పాటు పడ్డారు. ఐక్యరాజ్య సమితిలోను, వెలుపలను ప్రపంచ శాంతికి మన ఉభయ దేశాలూ అనేక మైత్రి కృషి చేస్తున్నాయి.

"మీరు మా భాషా సంస్కృతిని చాల గౌరవిస్తున్నారు. మీ దేశంలో లాగే మా దేశంలోను పెక్కు భాషలు మాట్లాడు తున్నాము. మీరు భాషా సమస్యను పరిష్కరించుకున్నట్లే మేము పరిష్కరించుకో గోరుతున్నాము.

"తమిళ భాష చాల ప్రాచీన మైన భాష. దానిలో గ్రంథాలు అసంఖ్యాకంగా వున్నాయి. వాటిని మీలో కొందరు చదువడం చూచి, నేను చాల సంతోషాశ్చర్యాలు పొందాను.

"మీరు చూపిన ఆదరాభిమానాలు నా మనసులో నిండి పోయాయి. భారత ప్రజలకు మీ స్నే



సోవియట్ కళాప్రదర్శనాన్ని తిలకిస్తున్న కామరాజ్

కామరాజ్

తున్న సద్భావం, వారి పురోభివృద్ధి మీరు చూపే శ్రద్ధాసక్తులు నన్ను ఆనందమగ్నుణ్ణి చేస్తున్నవి. సోవియట్, భారత్ సత్సంబంధాలు ఉత్తరోత్తరా అభివృద్ధి పొందాలని చెబుతూ నా మాటలు ముగిస్తాను'' అని కామరాజ్ ప్రసంగించారు.

కామరాజ్ ప్రసంగాన్ని సెమియోన్ రూడిన్ రష్యన్ భాషలో అనువదించారు. ముఖ్యమైన సందర్భాలన్నిటిలోను శ్రోతలు కరతాళ ధ్వనులు చేసి ప్రశంసించారు. రూడిన్ అనువాదం చక్కగా వుందని అర్థం చేసుకోగలిగాము.

ఆ తర్వాత అక్కడ కొన్ని నృత్య సంగీతం కళా ప్రదర్శనాలు జరిగాయి. గారడీ విద్యలు, ఉజ్బెక్ నృత్యం, రష్యా సంగీతం మొదలయినవి జరిగాయి. ఈ రమ్యమైన కార్యక్రమం ముగిసే టప్పటికి ప్రజల వుత్సాహం పొంగి పొర్లింది. అందరూ కామరాజ్ వద్దకు వచ్చి, ఆయనను చూడాలని ఆతుర పడ్డారు, ఒకరిని ఒకరు తోసుకుని ముందుకు వచ్చి కామరాజ్‌తో కరచాలనం చేశారు.

జూలై 30 వ తేదీ ఉదయం కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి కపితో నోవను కలుసుకున్నారు కామరాజ్.

సోవియట్ దేశం కమ్యూనిస్టు పార్టీ లక్ష్యాలను కపితోనోవ్ వివరించి చెప్పేరు, సోవియట్ దేశంలో 12 లక్షల మంది పార్టీ సభ్యులు వున్నారని, వారిలో 51 శాతం కర్షకులు, కార్మికులనీ, మిగతావారు వృత్తి నిపుణులు, ఇంజనీరింగు సాంకేతిక శాస్త్ర నిపుణులు, సాంస్కృతిక కార్యకర్తలు అని తెలిపారు. ప్రజల శ్రేయస్సే పార్టీ శ్రేయస్సని, ప్రజల శ్రేయస్సుకు ప్రతికూలంగా పార్టీ ఎలాంటి పనికీ పూనుకోదని అన్నారు.

పార్టీ మహాసభలలోనే పార్టీ ప్రణాళికలు నిర్ణయించబడతాయని, వాటిని రూపొందించడంలో కార్మిక సంఘ ప్రతినిధులు, వ్యవసాయ సంఘ ప్రతినిధులు, ఇంజనీరింగు నిపుణులు, సాంస్కృతిక కార్యకర్తలు— అందరూ కలుసుకుంటారని కపితోనోవ్ తెలిపారు. ఆ విధంగా రూపొందించిన విధానాలను దేశ పరిపాలన బాధ్యత వహించిన ప్రభుత్వము నెరవేర్చాలని ఆయన అన్నాడు.

కొన్ని సమయాలలో పార్టీ శ్రేయస్సుకు, లక్ష్యానికి ప్రతికూలంగా కొందరు పని చేయ వచ్చునని, అపుడు ఆ సభ్యులపై క్రమశిక్షణ చర్య తీసుకుంటామని, అవసరమైతే, వారిని పార్టీ నుంచి బహిష్కరించడం కూడా జరుగుతుందని ఆయన తెలిపారు.

'మేము అసలు వరసే ప్రణాళికలు, పథకాలు అన్నింటిపైన కింది స్థాయి నుంచి, వాద ప్రతివాదాలు జరుగుతాయి. అదేవిధంగా పార్టీ తీర్మానాలు గూడా కిందిస్థాయి వరకు పోయి చర్చించబడుతాయి. దీనిని 'డెమోక్రాటిక్ సెంట్రలిజం' అని అంటాము.

"పార్టీ సభ్యులను ఎన్నుకున్న తర్వాత వారికి శిక్షణ ఇవ్వబడుతుంది. దానికోసం శిక్షణ పాఠశాలలు వున్నాయి" అని ఆయన తెలిపారు.

''పార్టీ నిర్ణయాలను ప్రభుత్వం అమలు జరపకపోతే! ఏమి జరుగుతుంది?'' అని అడిగారు కామరాజ్.

"పార్టీ నిర్ణయాలను అమలు జరిపే బాధ్యత ప్రభుత్వానిది. వాటిని సక్రమంగా అమలు జరపడానికి ఆటంకాలు ఏర్పడితే, వాటిని పార్టీకి ప్రభుత్వము వివరించాలి. పార్టీ వాటిని మరొకమారు పరిశీలించి, మార్పులు చేయవలసి వస్తే చేస్తుంది, అయితే, పార్టీ అనుమతి లేకుండా ప్రభుత్వం తనకు తానై ఏమీ చెయ్యడానికి లేదు.'' అని కపితోనోవ్ సమాధానం చెప్పారు.

తర్వాత కామరాజ్ విద్యాశాఖా మంత్రి శ్రీ ఎలుడిన్‌ను కలుసుకుని సంభాషించారు.

బొంబాయిలో వున్న వృత్తి శిక్షణ కళాశాల ఐ. ఐ. టి. సోవియట్ యూనియన్ సహాయంతో నడుస్తున్నది. దానిలో 50 మందికి పైగా రష్యన్ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. మూడు వందలకు పైగా భారతీయ విద్యార్థులు రష్యాలో విద్య, శిక్షణ పొందుతున్నారు.

రష్యాలో 42 విశ్వవిద్యాలయాలు 714 కళాశాలలు ఉన్నాయి. విద్యార్థులలో 52 శాతం బాలురు, 48 శాతం బాలికలు. మొత్తం విద్యార్థులలో 40 శాతం ఇంజనీరింగు చదివే వారు, 12 శాతం వ్యవసాయ శాస్త్ర విద్యార్థులు, 8 శాతం వైద్య విద్యార్థులు, 25 శాతం ఉపాధ్యాయ శిక్షణ పొందుతున్నవారు, 15 శాతం గణితం, విజ్ఞాన శాస్త్రం మొదలయినవి చదువుతున్నవారు.

రిపబ్లిక్కుల బోధన భాష ఆయా ప్రాంతాల భాషలోనే జరుగుతున్నది. కళాశాలలు, పరిశోధన శాలలు కేంద్ర ప్రభుత్వం బాధ్యతతో నడుస్తున్నాయి.

"ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థ గనుక ఒక్కొక్క రంగంలో ఎంతమంది శిక్షణ పొందినవారు కావాలనేది మొదట్లోనే నిర్ణయం చేసి, దానికి కావలసినన్ని స్థానాలే ప్రత్యేకించబడుతాయి.'' అని వివరించారు విద్యామంత్రి ఎలుడిన్.

'మా దేశంలో కళాశాల ప్రవేశానికి పెద్ద పోటీ వుంటున్నదే, మీ దేశంలో పరిస్థితి ఏమిటి?'' అని ప్రశ్నించారు కామరాజ్.

"మా దేశంలోను అదే పరిస్థితి. ఒక్కొక్క స్థానానికి ముగ్గురు, నలుగురు పోటీ పడుతున్నారు. యోగ్యతను బట్టి అవసరమయినంత మందిని మాత్రం ఎన్నుకుని స్థానాలు పూర్తి చేస్తుంటాము." అన్నారు ఎలుడిన్.

విజ్ఞాన శాస్త్ర రంగంలో 50 శాతానికి పైగా విద్యార్థులు చేరుతున్నారని తెలుసుకుని ఆశ్చర్య పడ్డారు కామరాజ్. సోవియట్ దేశం పరిశ్రమ రంగంలో పురోగమించడానికి ఇది ముఖ్య కారణమని అన్నారు కామరాజ్.

విద్యామంత్రితో సంభాషించి తిరిగి వస్తుండగా దారిలో పిల్లలకోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టోర్సును చూశాము. ఆ స్టోర్సులో గుంపు కిటకిటలాడు తున్నది. "పెద్దలంతా పిల్లలకు కావలసిన వస్తువులను తీసుకోడానికి గుంపుగా నిలబడ్డారు! పిల్లలను పరామరిక చేయడంలో సోవియట్ ప్రజలు ఎంత శ్రద్ధ తీసుకుంటున్నారు.'' అని ఈ దృశ్యాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు కామరాజ్.

(సశేషం)

—అనువాదం: తి. రా.

[అనంతవికటన్ సౌజన్యంతో]

ఋణం



తాడిగిరి పోతరాజు

రైలు ఆగింది.

తనను ముసురుకొంటూన్న ఆలోచనలకు స్వస్తిచెప్పి మెల్లగా దిగాడు అతను. లుంగీ చుట్టుకొన్న పొట్లాం చంకలో పెట్టుకొని టిక్కెట్టు ఆ తెల్లకోటు వాడి చేతిలో పడవేసి 'బాబుగారూ రిక్షా. రిక్షా బాబు గోరూ' అంటూన్న రిక్షావాళ్ళ కేకల మధ్య నుంచి దూసుకొని ముందుకెళ్ళాడు.

పెళపెళమని కాస్తూన్న ఎండ అతనిలో కుతకుత లాడుతూన్న ఆవేశం, రోడ్డుపై కరుగుతూన్న తారు, మనసులో మరుగుతూన్న ఆలోచనలు మోటారు, హారన్లు రిక్షా మువ్వల చప్పుళ్ళ మధ్య అలవాటయిన కాళ్ళు దారి చేసికొంటూ సందులూ అనుబంధపు గొందులూ దాటి పోయ్యాయి.

చెడిపోయిన పాత ఇనుపసామాన్లు, విరిగి ముక్కలయిపోయిన మోటారుపావూ [illegible] గుట్టలు గుట్టలుగా పేర్చిన ఆ చిపరిచితమైన సందుబారుకు నడిచి ప్రక్కకు తిరిగి అమూలాలపై నున్న ఇంటిముందు ఆగి పోయ్యాడు.

తుప్పుపట్టిన తాళం మండ్రగబ్బలా ఉంది తలుపుపై. జీర్ణమైన తాటాకులతో నల్లగా ఉన్న పంచపాళి వసారా గచ్చంతా చిందరవందరగా ఉంది. పిచ్చుకలు రాల గొట్టిన తాటాకులతో దిమ్మ ప్రక్కగా ఆన్చిన నులకమంచం. విసురుగా వెళ్ళి మంచం వాల్చుకొని పడుకొన్నాడు. జేబులో చెయ్యి పెట్టుకొని.

జేబులో ఉత్తరం తగిలింది.

దాన్ని బయటికి తీసి గచ్చుపై దానితో సున్నాలు చుట్టసాగాడు.

అదే ఉత్తరం తన నక్కడకు తీసు కొచ్చింది. ఆ ఉత్తరం వ్రాసిన వ్యక్తితో ముఖాముఖి మాట్లాడి తాడో పేడో తేల్చు కొని పోవటానికి తాను హుటాహుటి బయలుదేరి వస్తే అతను లేడు......

ఉక్రోషంతో అతను మంచంపై బడి అటూ ఇటూ దొర్లాడు.

మడతలతో చిల్లులుపడి నలిగిపోయిన ఆ ఉత్తరం పైకి అతని చూపులు ప్రాకాయి. ఉత్తరాన్ని ఉండలా నలిపి గుప్పిట ముడుచు కున్నాడు.

"ఎలాగో ఈ నెలపాటు సర్దుకోవా లిట.. ఎలా సర్దుకోవాలి?.. అదసలే విశాఖ పట్టణం. అన్నం కొలిచి అమ్ముకుంటారు హోటల్‌వాళ్ళు... చదివించలేని వాళ్ళు ముందుగనే ఆలోచించుకోవాలి... చదువు కని తన నక్కడికి పంపించి తన నెందుకలా హింసించాలి.. తన వద్ద లేకపోతే మరొకరి వద్ద అప్పు తీసికొని పంపాలి.. అసలు పంపా లనుంటేగా ఈయనకు— ఈయనకున్నా తను పడనియ్యవద్దూ. ఆమెగారు గీచిన గీటు దాటడే మహాశయుడు.. పైకి మాత్రం ఏమీ ఎరగనట్లే నంగనాచిలా మాట్లాడ్తుంది..."

ఉక్రోషం పట్టలేక అతని మనస్సు లోలోన తిట్టుకోసాగింది. గట్టిగా కళ్ళు మూసికొని ప్రక్కకు పత్తిగిలి పడుకొన్నాడు. మూసిన అతని కనురెప్పల వెనుక వారిద్దరి ఆకారాలూ కదలసాగాయి. కసిగా వాళ్ళను స్మృతిపథంలో అవలోకించసాగాడు.

"చూడు సీలా.. వీడికి రెండు సంవత్స రాలవయస్సప్పుడే తను కళ్ళు మూసింది. ఇప్పటివరకూ నేనే వీడికి తల్లీదండ్రీనూ,

అలాగా.. పొలాలో పోతూ, పిల్లల పాటలు పోతున్నావో... పిచ్చి నీ చేతుల్లో పెడు తున్నా... నాయనా!... అమ్మ''..

తనను దగ్గరకు తీసికొంది ఆమె. ప్రేమగా ముద్దుగా తలనిమిరి, తన చుబు కాన్ని పైకెత్తి లాలసగా తన కళ్లలోకి చూసింది అంతా నటన. నివురు కప్పిన నిప్పు. తన తండ్రిని మోసగించటానికి మెత్తని చిరునవ్వు.

ఆమె చేతిని తొలగించుకొని దూరంగా జరిగిపోయ్యాడు తను కొరకొరా చూస్తూ.

''తప్పు నాయనా..రా.. అమ్మ.. పిలు స్తూంటే అలా నిర్లక్ష్యంగా వెళ్లవచ్చా... రా''.. మళ్లీ పిలిచింది.

''నీవు, అమ్మవుకావు!.. పిన్నివి''..

''మంచిది.. వెళ్లి ఆడుకో''.. ఇలానే లేనిపోనివి,నూరిపోసి పిల్లల్ని చెరుపుతారు.'' ఆయనన్నాడు సుదీర్ఘంగా తనకేసి చూస్తూ.

ఆనాటి నుండే తనకు సవతితల్లి ప్రాప కంలో పెరిగే దుర్దశ సంభవించింది. పెళ్లయిన మరుక్షణంలోనే ఆయనను తన నుండి వేరు చేసింది. అంతకుముందు అల్లారుముద్దుగా చూసిన తండ్రి తనపై చిటికినవేలికి చేయి చేసికొనేగాడు. కానీ.. ఆరోజు...

ఆరోజుతోనే ఆమె ఆట కట్టింది.

ఆనాటి నుండి అనిష్టమైన ఇంటి నుండి విముక్తి లభించింది.

''ఏరా.. ఇటురా!.. వెధవ.. వేలెడులేవు. నీకు సిగరెట్లు కావల్సి వచ్చాయా?...రా, ఇటు''..

భయపడుతూ భయపడుతూ తను ముందుకు జరిగాడు.

''లేదు నాన్నా.. నేను తాగటంలేదు, కావాలంటే 'వదినీ' వడగండి.. మరింకా''

''వెధవ.. పైన అబద్ధాలు చెబుతావా దగ్గరకు రా.. నీవు సిగరెట్లు తాగకపోతే నీ జేబులోకివి ఎలా వచ్చాయి.. రా'' ఆయన చేతిలో నలిగిపోయిన సిగరెట్లు. కోపంతో ఎర్రబారి కంపిస్తూన్న ముఖం.

''ఏదో ఆటకాయతనం పోనివ్వండి.. పదేపదే అడిగితే వాడు మాత్రం ఏం చెబు తాడు.. రా. నాయనా''.. దగ్గరకు తీసి కొంది తను.

''నీవలా వాణ్ణి గారబం చేసి పాడు చేస్తు న్నావ్.. వదులు వాణ్ణి.. ఏమన్నా భయముగా ఉంటేనా?... ఇప్పుడే వీడలా తయా రయితే రేపు పెరిగాక ఏంటౌతాడో?..వరుస పైగా అబద్ధాలు..ఇది రెండో తప్పు.''...

ఆమె వెనుక దాక్కున్నాడు తను. తనకు దెబ్బలు తగలకుండ నాన్న బారి నుండి తనను తప్పించటానికి ప్రయత్నించింది. రెండుమూడు దెబ్బలు ఆమెకు కూడ తగి లాయి. ఆమెను బలంగా నెట్టివేసి తన ఒళ్లంతా హూనం చేశాడు.

''తాగుతావా.. చెప్పు.. తాగుతావా!''

''తాగను నాన్నా.. తాగను.. తాగను.''

''చంపెయ్యండి లేకపోతే.. వదలండి''.. ఆమె అడ్డొచ్చి ఆయన చేతిలో బెత్తం లాక్కుంది.

''అదికాదు. నీవు మూడబట్టి వరి పోయింది.. లేకపోతే ఎన్నాళ్ల మన కళ్లు కప్పేవాడో!.. అసలు మొదలుపెట్టి ఎన్నాళ్ల యిందో... ఇంకా ఏమున్నాయి సిగరెట్లేనా! ఎప్పుడు చాకలికి వేసినా వీడి బట్టలు జాగ్రత్తగా చూడు.. తోలు వలుస్తా..పో, నా కళ్లముందు నుండి''.. అయన ఆయా సంతో గాలి పీల్చుకొంటూ అన్నాడు.

ఆ మాటతో తన కర్థమైంది. ఆ తెర వెనుక నాటకమంతా చాకలికి ఇస్త్రీగుడ్డలు వెయ్యబోయ్యే ముందు తన జేబులు వెదకిన అమ్మకు, తనని తప్పించటానికి మంచి ఛాన్సు దొరికింది. ఒకవేళ అమ్మ బ్రతికి ఉంటే అలా చేసేదా?.. కొప్పడి ''ఇలా రెండోసారి చూస్తే నాన్నతో చెబుతా''నని బెదిరించేది... తనంటే పిస్సికి కచ్చ.. సవతి కొడుకంటే ప్రేమ ఎలా ఉంటుంది..చాడీలు చెప్పి తనను కొట్టించి పైకి ఏమీ తెలియ నివ్వకుండ నంగనాచిలా అడ్డొచ్చింది.. అబ్బ.. ఒళ్లంతా ఎలా వాతలు తేలి పొయ్యాయి.. అమ్మ ఉంటే ఇలా కొట్ట నిచ్చేదా?''.. దుఃఖం ఆగిందికాదు తనకా వేళ. ఏడుస్తూ అమ్మమ్మను వెతుక్కుంటూ ప్రక్క ఇళ్లల్లోకి నడిచాడు.

''అయ్యో..అయ్యో.. ఇదేం వాతలా. బంగారంలాటి పిల్లాడ్ని కొట్టటానికి చేతు లెలా వచ్చాయో... ఇంతకుముందు లేదమ్మా ఇది.. చిటికీమాటికి కొట్టటం చీదరించుకో వటం. కన్నకొడుకు, కొడితే మాత్రం, ఎక్కడికి పోతాడు.. ఇంకా ఎన్ని లగచట్లు పడాలోరా తండ్రీ.. ఈ ఈడు పిల్లలన్నీ తెలిసే చేస్తారా?.. చెప్పండమ్మా?... ఏదో సిగరెట్టు ముక్క తాగినందుకు ఇలా గొడ్డును బాదినట్లు బాదుతారా?.. నాయనా అతల్లి ఇంట్లో కాలు పెట్టినప్పుడే అనుకొన్నారా! పద.. నాయనా ఒకళ్లతో చెప్పుకుంటే తీరేనా, మన కష్టాలు... అయ్యో అయ్యో కన్నకడుపయితే కొడుతూంటే చూస్తూ ఊరుకొంటుందా!''.. వాత లన్నిటిని తరచి తరచి పరిశీలిస్తూ ముక్కు చీదుకోసాగింది అమ్మమ్మ.

''సవతితల్లి సవతితల్లే పిన్నిగారూ? తల్లితో సమానమౌతుందా? పిల్లవాడ్ని ఇక్క డ్నించి తీసికెళ్లండి''..సానుభూతిని వ్యక్త పరచింది పొరుగింటావిడ.

''అంతే తల్లి.. అదే..నేనూ అను కొంటున్నా!... నా బిడ్డ పేరు మీదుగా మిగిలిన ఈ ఒక్క నలుసు...మహానమ్మారి ఏమందో—నాకో పెద్దంచనే భయం కొర్కి వేస్తూ కొడుకులను వదిలి ఇక్కడ్నే ఉండి పొయ్యా.. ఇక ఉండలేం.. పద నాయనా!. మావయ్య గారింటికి పోదాం.''...

తను వెళ్లిపోబొయ్యే ముందు ఆయన అనుమతి తీసికోలేదు. వెళ్లకూడదని నిర్బం ధిస్తారేమోనని అమ్మమ్మ భయపడి తన ఒంటిపై మున్న చొక్కా లాగుతోనే మేన మామల పంచ చేర్చింది.

ఆ తరువాత తనను పంపించెయ్యమని ఆయన రాయబారాలు పంపాడు కెది రించాడు.. పసేమిలా పంపమన్నారు.. తన భోజన ఖర్చుల క్రింద చదువుకూ ఖర్చు లకూ నెలకు ఇరవై రూపాయలు పంపేలా నిర్ణయం జరిగింది. ఆ విధంగా తాను ఆ ఇంటి నుండి నిష్క్రమించిన నాటినుంచి ఆమె అధికారం సుస్థిరమైపోయింది.

వసారాలో ఎవరిదో అడుగుల సవ్వడి విని పించింది.

కళ్లు విప్పి చూశాడు.

తెల్లగా మారిన కనుబొమల క్రింద కాంతిని కోల్పోయిన కళ్లు తనను గుర్తింప టానికి శ్రమపడుతున్నాయి. ఎర్రని చెం పలు లొత్తలు పడిపోయి కాటుక రంగు పొడలు చూపుతున్నాయి. తెల్లబారిన మాసిన గడ్డం. బొత్తాములు ఎగుడు దిగుడుగా పెట్టుకోవటం వలన ఒకమూలగా పీక్కు పోయింది సాగడలు పోయిన లాల్చీ..చేతిలో కూరగాయల సంచి.

''నాన్న..నాన్న''.. అతని గుండెలు గుబ గుబ లాడాయి.

ఒక్కక్షణం క్రితం వరకూ అవ్యక్తమై

తాను చేసిన ఆలోచనలన్నీ అదృశ్యమై పోయాయి. అనిర్వచనీయమైన భక్తి భావమూ జాలి.. వాత్సల్యమూ అవాలోచితంగా తన హృదయ కుహరంలో చిగురించాయి. కానీ అప్పటివరకూ తనలో చెలరేగిన భావాలు తిరిగి విజృంభించాయి. పట్టుదల మొండిగా భీష్మించుకు కూర్చుని మనస్సుకు ఎదురు తిరగసాగింది.

అనూహ్యమైన తన రాకకు ఆయన కళ్ళు విప్పారాయి.

ఆ కళ్ళలో ఆప్యాయత, పుత్రవాత్సల్యం ఏమీలేవు. కేవలం సాధారణ పరిచితుణ్ణి కళ్ళతో పల్కరించే చూపులు. ఆచూపులో వాళ్ళిద్దరి మధ్యదూరం ప్రస్ఫుటమౌతోంది.

గాలి స్తంభించి ఉక్కబోయ నారంభించింది. పెద్దతుఫానుకు ముందుండే గంభీర ప్రశాంతత అలముకొంది.

"ఎంతసేపయింది వచ్చి..రా"..ముభావంగా పల్కరిస్తూ తాళం తీసి లోనికి నడిచాడు. దానితో అతనిలో ఉద్రేకం పొంగి పరుగులెత్తింది.

"పదిహేను రూపాయలు పంపితే, నాకెలా సరిపోతుందనుకున్నారు. వాటితో నీవు చావూ ... బ్రతుకూ— నాకేం" అనే మీ ఉద్దేశ్యం.. చదివించటం ఇష్టం లేకపోతే మానెయ్యాలి.. అసలు చదివించమని ఏడ్చిం దెవరాంట... చదివించటం నా కిష్టంలేదని తెల్చి చెబితే నాదారి నేను చూసుకుంటాగా—"

అప్పటివరకూ స్తంభించిన గాలి విసురుగా వీచి కిటికీలు తలుపులనూ గజగజలాడిస్తూ లోనికి ప్రవేశించింది. అతని ముఖంపై స్వేద బిందువులు మొలిచాయి. కోపంతో పెదవులు కంపించ సాగాయి. తండ్రి కేసి కొరచూపు చూడసాగాడు. ప్రత్యుత్తరానికి నిరీక్షిస్తూ.

అచంచలంగా నిలబడి ప్రశాంతమైన చూపులతో ఆయన వీధికేసి చూడసాగాడు.

ఒంటెద్దు బండి ఒకటి గతుకుల్లో పడి అటూ ఇటూ ఊగుతూ మెల్లగా నడుస్తోంది. ఆ ఇరుకు సందులో బండి నిండా మంచాలు, విరిగిన కుర్చీలు, ఓం టెలు ఏవేవో పాతసామాన్లు. బండివాడు ఎద్దు పుండుపై పొడుస్తున్నాడు. మెడ సాగబెట్టి ముసలి ఎద్దు గింజుకొంటోంది.

"అవును. నిన్ను.. చదివించటం నా పొరపాటు. అదే నేనిప్పు డనుకొంటున్నాను"

ఆ పెత్రి

అంతర్ముఖుడై తనలో తాను మాట్లాడు కొంటున్నట్లు పలికాడు ఓ నిముషమయ్యాక.

అనూహ్యమైన ఆ సమాధానానికి తాను మరింత రెచ్చిపోయవ్యాడు.

"సరే. మీ ఉద్దేశ్యమేమిటో ఇప్పటి కయినా బయటపెట్టారు.. మీరు చేసే పనులను బట్టి మీ అంతర్యం నేను గ్రహించకపోలేదు. కానీ అదేదో మీ నోటి మీదుగా వినాలనే ఇంతదూరం వచ్చాను. సెలవు.. నా బ్రతుకుదెరువేదో నేను చూసు కొంటాను. వెళతాను.." రెండడుగులు వేశాడు.

"వెళ్ళిపోతానని బెదిరించితే.. బతిమాలుతా ననుకొన్నావా.. ఒరేయ్. ఇటు చూడూ.''..

తీక్షణంగా ఉన్నాయి ఆయన చూపులు. తనను భస్మీపటలంచేసేలా ఆయన చూపుల్లో అగ్నిజ్వాలలు.

"నీవు ఏనాడు నా అనుమతి లేకుండా సరులపంచన చేరావో అప్పుడే ఈ ఇంటి నుండి నీవు వెళ్ళిపొయ్యావ్.. ఆరోజు నుండీ నాకు కొడుకే లేడనుకున్నాను. తెలిసిందా?''..గాయపడ్డ మనస్సు కళ్ళలో మూల్గింది బాధగా.

"అవును. ప్రేమ మమకారాలు కరువైన చోట ఎవరైనా ఎలా ఉండగలరు?''

"అదే నేనూ చెబుతున్నాను. నిన్ను ఎవరు ప్రేమించుతున్నారో వాళ్ళ దగ్గరికే వెళ్ళు.. నీ మేనమామలే నీకు అయినవాళ్ళు కదా?...నే నెవర్ని నన్ను డబ్బడగటాని కొచ్చావ్?..పో..వెళ్ళు. వాళ్ళనే అడుక్కో'' కంఠంలో చీత్కారం.

"వెళ్ళక ఉంటావా ఇక్కడ.. తప్పక వెళతాను.. మళ్ళీ జన్మలో ఈ గడప తొక్కను.''

గిర్రున వెనుతిరిగి విసవిసా నడిచి వెళ్ళిపొయ్యాడు వసారా దాటి. ముక్కుకు సూటిగా చూసికొంటూ పెద్దపెద్ద అంగలు వేస్తూ వీధికి అడ్డపడి నడవసాగాడు. తండ్రి మళ్ళీ పిలుస్తాడేమోనని ఎదురు చూశాడు. కానీ మలుపు తిరిగినా ఆయన పిలువలేదు. అహం పూర్తిగా దెబ్బతిని పోయి, తిరిగి వెళ్ళటానికి మనస్కరించక కాళ్ళీడ్చుకొంటూ మలుపు తిరిగి నాల్గడుగులు వేశాడు.

"ఎవరూ.. నాయనా!..మూర్తి..నా" ఆప్యాయత ఉట్టి పడుతోంది కంఠంలో. ప్రక్కకు తిరిగి చూశాడు. నెరసిన జుట్టు కలయ తిప్పుతూన్న బామ్మగారు భుజం మీదుగా పమిట లాక్కుంటూ లోనికాహ్వానించింది

'విశాఖ నుండేనా రావటం..మంచినీళ్ళివ్వనా.. ఎండనబడి వచ్చావ్!''.. అంటూ తన ప్రత్యుత్తరం కోసం ఎదురు చూడకుండనే గ్లాసుతో చల్లని మంచినీళ్ళు అందించింది.

"ఎంత చల్లని చూపులు ఎంత ఆప్యాయత. తను పరాయివాడయినా నోరారా పిలుస్తుంది. నాన్నట.. నాన్న.. ఈయన కన్నా పరాయివాళ్ళు నయం''..కోపంతో మనసు కుతకుతలాడిపోయింది.

"ఇంకా ఎన్నాళ్ళకు చదువు ముగుస్తుంది నాయనా?''

"ఇంకో ఏడాదయితే అయిపోతుంది బామ్మగారూ''.. అరుగుపై ఖాళీ మంచి నీళ్ళ గ్లాసు పెడుతూ అన్నాడు.

"ఈ ఏడాది ఎలానో కళ్ళు మూసికొని చదివెయ్యి. కష్టాలు కలకాలముంటాయా!. పాపం.. మీనాన్న నీ కోసమని అడగకూడని వాళ్ళను కూడ అడుగుతున్నాడు పైకం. నిన్న మా ఇంటికొచ్చాడు ఒక యాభై రూపాయలుంటే సర్దమని. మా వాడిదీ అంతంతమాత్రపు సంసారం''...

తను కూర్చున్న కుర్చీలో నుండి ముందుకు జరిగాడు. ఆమె మాట్లాడుతున్న దేమిటో తన కర్థంకానట్లు నివ్వెరపోయి ఆమెకేసి చూశాడు విస్ఫారిత నేత్రాలతో.

ఆమె తన కళ్ళముందు కదులుతూన్న స్మృతులలో విలీనమైపోయి చెప్పుకుపోసాగింది.

"అన్నట్టు మూర్తి.. మీ పిన్ని పొయ్యాక నీవు రావటం ఇదే కదూ.. కానీ పోయి నప్పుడు రాలేకపోయినా శ్రాద్ధానికైనా వస్తే ఎంతో బాగుండేది పల్లెటిలో''.

చివ్వున తల పైకెత్తాడు. ఎవరో బలంగా వీపుపై చరచినట్లు రక్తం గడ్డ కట్టుకపోయింది. మూగవాడయి ఆమెకేసి చూశాడు–భ్రుకుటి పైకెత్తుకుని.

"నాయనా!... ఏ అమ్మ గన్నతల్లివో గానీ పచ్చని చెట్టుక్రింద కూర్చోని చెబుతున్నావు. ఉన్నమాట ఉన్నట్లు చెప్పు

కోవాలి. వింత గుబ్బుగల మనిషి. తన జీతం రాళ్ళలోనే వాళ్ళిద్దరి పొట్టా గడుపు కొంటూ నిన్ను కాలేజీ చెప్పించింది. గుణ వంతురాలు కాబట్టి సరిపోయింది కానీ మరొకర్తె ఎవరైనా మిడిసిపాటు గల మనిషయితే 'నా కేందుకొచ్చిన తద్దినం'మని నీ చదువు ఎప్పుడో మాన్పించు.. మనతో మనమాట వాయవా.. నీవు తనకేమవుతావని తాను నిన్ను చదివించాలి.''

మనస్సు కలుక్కు మంది. హృదయం పరితాపంతో నిండిపోయింది. కనుకొలకుల్లో గిర్రున నీరు తిరిగింది. పెల్లుబికి వస్తున్న దుఃఖాన్ని దిగమింగుకొంటూ పెదవులు తెరచి పట్టుకొన్నాడు.

''ఆ.... ఎలా పోయిందంటే....'' ఆమె ఆకళింపు చేసికొంటున్నట్టు కళ్ళు పెట్టింది.

''ఆ.... రక్తపోటు....రక్తపోటు వచ్చి ఒక రోజు ఉన్నపళంగా విరుచుకు పడిపోతే ఆస్పత్రిలో చేర్పించారు. ఎన్ని మందు లిచ్చినా తగ్గు ముఖం పట్టక మూడో రోజు కన్ను మూసింది.... అయితే ఆ రెండు రోజులూ నిన్ను చూడాలని ఉందని పిలిపించ మనీ కలవరించిందట— ఆ జబ్బున్న వాళ్ళకు దిగులుండ కూడదు బాబూ!... మంచి మంచి వాళ్ళను భగవంతుడు పిలుస్తాడు—... పోతు ముందను.... నన్ను తీసుకు పోకూడదూ.... అయ్యో— మూర్తి వెళ్ళిపోతున్నావా,''.... చివరి మాటలు బిగ్గరగా పలికింది.

సూర్యుడు నడి నెత్తిమీద కొచ్చాడు.

భయంకరమైన వడ గాలులు లేచి వూపి దుమ్మంతా నెత్తిన పోస్తున్నాయి.

పశ్చాత్తాపంతో అతని హృదయం దహించుకు పోసాగింది. మానసిక సంక్షోభంతో కరగిపోతూ మెల్లగా ఇంటికేసి నడిచాడు.

తలుపులు బార్లగ తెరచి ఉన్నాయి.

పొగ చూరిన గోడలు— గోడలపై బూజు గూళ్ళతో కనిపించిన ఫోటోలు— చిందర వందరగ సామాను— ఆస్పత్రిలో మంచాలు ఖాళీలేక నేలపైన పడుకున్న రోగుల్లా— పాతగుడ్డలు— మాగుడు కంపు కొడుతున్నాయి.

అతని చూపులు తండ్రిని అన్వేషిస్తూ వంటగదిలోకి ప్రాకాయి. చుట్టూ నల్లగా దుమ్ముపట్టిన రేకు డబ్బాలు— వంట పాత్రలు— వాటి మధ్యన చిన్న అంగవస్త్రం నడుంకు చుట్టుకొని కూర్చున్న తండ్రి....



ఇటీవల నిర్వహించిన కాల్గేట్ బేబీ కొడక్ ఫోటో పోటీల్లోని విజేతలు— వెయ్యి రూపాయలు బహుమతిపొందిన పై రెండు చిత్రాలు పంపినవారు శ్రీ ఆర్. దయాళ్. చిరంజీవుల పేరు: బ్రహ్మమ్; యస్. బల్బీరా. ఐదువందలు బహుమతి పొందిన తరువాతి రెండు పంపినది—శ్రీ యస్. ఆర్. శేఖర్. చిరంజీవి శ్రీ కృష్ణశేఖర్ మూర్తి. మొత్తం పదివేల రూపాయల మేరకు నిర్వహించిన ఈ పోటీలో మరో 148 కన్సొలేషన్ బహుమతులు ఇవ్వబడ్డాయి.

అమ్మ

ముఖం నిండా చాలా రాలిపోయిన ముడుతలు కనబడుతున్నాయి.

అటు తిరిగి కుంపటి ఊదుతున్నాడు. కుంపటి నుండి పైకి లేస్తున్న తెల్లని పొగ తలపై తెరచుకొంటోంది. మధ్యాహ్నము ఒంటి గంటకు తాగేదు టియ్యం తింగించుకొంటున్నాడు.

మురారి భరించిన దైన్యం— తను—

ఆయన జీవితంలో ఎన్నో కష్టాలు సంభవించినా తనకు తెలియపర్చలేదు— అన్నిటినీ మింగుకొని దిక్కులేని వాడిలా ఈ పొడుబడిన కొంపలో తలదాచుకోవటమే తన సంకల్పం. కానీ పెదవి విప్పి ఎవరికీ చెప్పుకోడు. ..... చివరికి తనకు కూడా....

తనవోక పరాయి వాడిగా తండ్రి భావించటం గ్రహించి అతని గుండె తరుక్కుపోయింది.

చెయ్యి విరిగిపోయిన కుర్చీలో కూలబడ్డాడు.

టేబిల్ పై చిందర వందరగా పుస్తకాలు —చినక జారిన మలోచరాల జోడు— ఆరిపోయిన అగరు వత్తుల చట్రం— పుస్తకాలను తీసి ఒకదానిపై మరొక దానిని పెట్టటాని కుపక్రమించాడు— అలాలోచించా.

పాత పుస్తకంలో నుండి జారిపడింది కవరు—

తెన్ను పెయ్యవలసిన కవరు— పిన్నమ్మ దస్తూరితో వ్రాయబడి వుంది. ఆతృతతో దాన్ని అందుకున్నాడు— పై చిరునామా తనదే— వెంటనే చించి చదువసాగాడు.

చిరంజీవి మురారికి,

మురారీ,

భగవత్కృపవలన మేము క్షేమం. ఇప్పటివరకూ నేనెప్పుడూ ఉత్తరం వ్రాయకపోయినా ఈ వేళ వ్రాస్తున్నానంటే నీవు చిన్ననాటి మురారివి కావనే విశ్వాసం తోనే. చిన్నతనంలో నా మీద కోపంతో అలిగి పొయ్యావ్... ఇన్ని సంవత్సరాలు గడిచినా — 'అమ్మా— నాన్న' లపై కోపం తగ్గలేదా?

నీ మనస్సు నొప్పించేలా నేమైనా ప్రవర్తించను. నీవు ఇంటికి తిరిగిరా.... నీకు స్వంత ఇల్లు— తల్లిదండ్రులుండగా చుట్టాల పంచలో ఏ ఆశ్రయమూ లేని వాడిలా పెరగటం నాకిష్టం లేదు. వాళ్ళు పైకి ఏమీ అనకపోయినా లోలోపల బాధ పడతారు. ఎవరి పిల్లలు వాళ్ళకే బరువైన ఈ రోజుల్లో నీవు వాళ్ళకెంత భారమో ఆలోచించు. ఒకవేళ నీకు అక్కడే బాగుంటే మామయ్య గారింటి వద్దనే ఉండు— నిన్ను బలవంతాన ఇక్కడ ఉంచటం నా అభిమతం కాదు. కానీ మధ్య మధ్య మమ్మల్ని కూడ వచ్చి చూసి పోతూండు— నిన్నేనాడయిన నాటి నుండి నా కళ్ళకు మనస్సు స్థిమితం లేదు.

మాకు నీవు తప్ప వేరే ఎవరున్నారు? నీకు తమ్ముణ్ణి కానీ— చెల్లిని కానీ అందివ్వలేని నిర్భాగ్యురాలను. నీచే 'అమ్మా' అని పిలిపించుకోటానికి నోచుకోలేదా బాబూ! నీవు— 'అమ్మా— నాన్నా' అంటూ ఇంటిలో తిరుగుతూంటే మాకెంత ఆనందంగా ఉంటుందో చెప్పలేం — సెలవులకు ఇక్కడికే రా..... నా మాట తీసివెయ్యవు కదూ!

ఇట్లు
ఆశీస్సులతో
అమ్మ
పిలవేటి—

కడుపులో చెయ్యి పెట్టి ఎవరో దేవినట్లు అనిపించింది.

తల్లిని చిన్నతనంలోనే పోగొట్టుకున్నాడు. ఆమె రూపు రేఖలెలా ఉంటాయో తానెలా ఉంటుందో తనకు తెలియదు. తనకు మరో మాతృదేవిని దైవం ప్రసాదించాడు. ఆమెనూ కోల్పోయ్యాడు. 'అమ్మా' అని ఎవరినీ పిలిచి ఎరుగడు. తను ఎంత పాపిష్టి వాడు.

"అమ్మా...." గుండెల్లో గునపం దింపినట్లు కేకపెట్టి ముందుకు వంగిపడి పోయ్యాడు.


"ఎవరూ?"

అలికిడి విని వెను తిరిగి చూసిన వృద్ధుడు మెల్లగా లోనికొచ్చాడు. కవరు ముఖానికి అడ్డు పెట్టుకుని కుమిలి కుమిలి ఏడుస్తున్న పుత్రుడు. ఆ ఆకస్మిక పరిణామానికి కారణ మేమిటో వూహించలేక స్థాణువులా నిలబడి పొయ్యాడు.

"నాన్నా... అమ్మ.... అమ్మ.... విషయం —నాకెందుకు తెలుప లేదు....''

ఏడుపులో స్పష్టంగా పెగిలిరాని పలుకులు బొంగురుగా వినిపించాయి. తాను ఉద్దేశించిన "అమ్మ" ఎవరో స్ఫురించక తికమక పడిపోతూ— పుత్రునికి చేరువగా జరిగి అలాగే చూస్తూండి పోయ్యాడు— ఆ వృద్ధుడు.

అతని పాదాలపై రెండు కన్నీటి బొట్లు వెచ్చగా రాలి పడ్డాయి. ●



ఏంటోయ్! నా భుజంతో పెన్సిల్ చేసి పెట్టుకున్నావా?

కిలా ప్రతి
పీల్పులో ఉల్లాసం

SPECIAL
QILA
SPECIAL



ఇపుడు
ఆకర్షణీయమైన
ఈ పెట్టెలో
దొరకును

QILA
SPECIAL CIGARETTES


వజీర్ సుల్తాన్ తయారీ.

మధురగాయని సుశీల



మోహన్‌కుమార్

"కోడి ఒక కోనలో, పుంజు ఒక కోనలో పిల్లలేమో తల్లడిల్లె ప్రేమలేని కానలో" "పిల్లలూ దేవుడూ చల్లనివారే" ఆంధ్ర దేశంలో యీనాడు యింటింటా బహుళ ప్రచారం పొందుతున్న పాటలివి. వీటిని రాసింది ఒకరే అయినా, ఒకరే సంగీత దర్శకత్వం వహించినా, ఒకే చిత్రం లేత మనసులు లోనివి అయినా ఈ పాటలను పాడింది కూడ ఒక్కరేనన్న విషయాన్ని గుర్తించుకోవలసి ఉంటుంది. ఒక దానిలో సంతోషం మరొక దానిలో కరుణ, దుఃఖం నిండి వుండే యీ పాటలు తొమ్మిదేళ్ల పాప నోటి ద్వారా చిత్రంలో వినిపిస్తవి. గొంతులో పసిదాని ధోరణినీ, సంతోష, కరుణ, దుఃఖరసాలను ఆయా సందర్భాలలో నింపుకొని ఆలపించడం కష్టతరమయిన కార్యం.

ఈ కార్యాన్ని నేర్పుతో సాధించిన కంఠం పి. సుశీలది. ఇవే కాదు. ఇలాంటి ఎన్నో పాటల్ని ఆమె గత పదమూడేళ్ళుగా గానం చేస్తూనే ఉన్నది. నేటి మన ప్రముఖ నటీమణులు అంజలీదేవి, సావిత్రి, జమున, దేవిక, కృష్ణకుమారి, సరోజాదేవి, రాజశ్రీ, జయలలిత మొదలయిన వారందరికీ నేపథ్యంలో పాడేది ఎక్కువగా సుశీలే!! సుశీల పాట లేని తెలుగు చిత్రమయినా ఉంటుం దేమోకాని, తమిళ చిత్రం ఉండదంటే, అత్యుక్తి కానేరదు. ఒక్క తెలుగు, తమిళాలే కాదు. దక్షిణభాషా చిత్రాలన్నింటిలోను పాడింది. పాడుతూంది. నిరంతరం పనిపాటలతో అలసిపోయే లక్షలాది ప్రజానీకాన్ని సుశీల తన గాన మాధుర్యంతో ఆనందపరవశుల్ని చేస్తున్నది.

* * *

సుశీల విజయనగరంలో జన్మించింది. ఆమె తండ్రి స్వర్గీయ పులపాక ముకుంద రావుగారు. ఒకప్పుడు పేరుమోసిన క్రిమినల్ లాయరు. ఆయనకు కలిగిన సంతానంలో ఆరుగురు ఆడపిల్లలూ, ముగ్గురు మగ పిల్లలూను. ఆడపిల్లలు ఆరుగురిలోను సుశీల నాలుగవది. ముకుందరావుగారు బ్రతికున్న రోజుల్లో వీణ ఎంతో చక్కగా వాయించేవారు.

సుశీల విజయనగరంలోని మహారాజా సంగీత కళాశాలలో సంగీతం అభ్యసించి "డిప్లొమా" పొందింది. చాలా కచేరీలు చేసింది. విజయనగరంలోగాని, ఆ పరిసరాల్లోగాని ఎక్కడ సంగీత కచేరీలు జరిగినా సుశీలదే అగ్రతాంబూలం.

మద్రాసు వచ్చాక సినిమాలలో పాడటానికి ముందు, రేడియో కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉండేది. ఒకసారి రేడియోలో పిల్లల కార్యక్రమంలో పాడుతున్నపుడు ఒకప్పటి నటుడు, దర్శకుడు, నిర్మాత శ్రీ కె. యస్. ప్రకాశరావు గారు విని ఎంతో ముచ్చటపడి సంగీత దర్శకుడు శ్రీ పెండ్యాలతో చెప్పారు. పెండ్యాలగారు సుశీలను పిలిపించి 'ఆడిషన్' జరిపారు. గొంతు చాలా చక్కగా ఉన్నదని మెచ్చుకుని ఆయన అపుడు ప్రకాశరావుగారు నిర్మిస్తున్న "కన్న



'ఉత్తర దక్షిణాలు'
లతామంగేష్కర్‌తో ముచ్చటిస్తున్న సుశీల

తల్లి" చిత్రంలో పాడించారు.

1953 లో "కన్నతల్లి" చిత్రం ద్వారా సుశీల ఆంధ్రులకు నేపథ్య గాయనిగా పరిచయం అయింది. నాటినుంచి నేటి దాకా ఎన్నో గీతాలను వైవిధ్యంతో ఆల పించింది. పాడినవి వేలసంఖ్యలో ఉంటవి గనుక 'ఎన్ని పాడింది?' అంటే, 'ఇన్ని' అని ఖచ్చితంగా చెప్పడం కష్టం.

ఏదైనా పాట పాడవలసి వచ్చినపుడు, సంగీత దర్శకుడు ముందుగా పాట విని పిస్తాడు. ఒకసారి ఆపాట విన్న వెంటనే చిత్రంలోని సన్నివేశాన్ని దృష్టిలో పెట్టు కొని భావయుక్తంగా రసపోషణ చేస్తూ — పాడేయగలిగే సామర్థ్యమూ, చాకచక్యమూ సుశీలలో ఉన్నవి. ఆయా సందర్భాలను అనుసరించి ఆనందం, ఉద్వేగం, వీర, రౌద్ర, కరుణ, దుఃఖ, హాస్య, శృంగార రసాలను గొంతులో నింపుకొని ఆలాపన చేయాలి. అప్పుడే ఆ పాటలు రసపుష్టిని కలిగి ఉం టవి. అలాంటి నైపుణ్యం సుశీలలో ఉన్నది. అందుకే ఆమె పాటలు ఒక ప్రత్యేకతను సంతరించుకొని ఉంటవి. దక్షిణాదిలో గల అందరి సంగీత దర్శకుల వద్దా సుశీల దాదాపు పాడిందనే చెప్పవచ్చును.

సుశీల కంఠాన్ని తెలుగువారి కన్న, తమిళులే చక్కగా వినియోగించుకున్నా రేమోననిపిస్తుంది. ఒక్కో తమిళ చిత్రం లోని ఆమె పాటలు వింటూంటే ఎంతో ఆశ్చర్యం వేస్తుంది. "ఈ పాటలు పాడింది మన సుశీలేనా? ఇంత బాగానూ పాడగలుగు తుందా? అయితే మరి మన చిత్రాల్లో ఇంత బాగా ఎందుకు వినిపించవు?" అనే ప్రశ్నలు యీ పాటలు వింటున్నపుడు మనలో ఉదయించక మానవు. మచ్చుకి, 'రాజావిన్ పార్వై రాణియిన్ పక్కమ్', 'లవ్‌బర్డ్స్' (అన్బేవా) 'కణ్ణన్ ఎన్నన్ మన్నన్"— 'అమ్మమ్మా' (వెణ్ణిర్ ఆడయ్) 'యారై త్తాన్ నంబువదో' (పరక్కుంపావై) అనేవి చాలు, సుశీల గొంతులోని గొప్ప తనం వెల్లడించేందుకు.

లతా మంగేష్కర్ పాటలంటే సుశీలకు మక్కువ. సుశీల పాటలంటే లతాకు ఆసక్తి. వీరిరువురి మధ్యా చక్కటి మైత్రి ఉన్నది. "జై జవాన్, జై కిసాన్" అనే హిందీ చిత్రంలో యిటీవల సుశీల రెండు పాటలు పాడింది.

తీరికగా ఉన్నపుడు కచేరీలకు వెళ్లడం, సంగీత రసప్రధాన చిత్రాలు చూడడం శ్రీమతి సుశీలకు అలవాటు. స్నేహితులు ఎవరైనా విదేశాలకు వెళుతున్నపుడు అక్కడి సంగీతాన్ని టేప్ ద్వారా తెప్పించుకుని విని ఆనందిస్తుంది.

1957 మార్చి 4 తేదీన డాక్టర్ డాక్టర్ రామమోహన్ రావుగార్ని వివాహం చేసు కొని శ్రీమతి అయింది సుశీల. వివాహం మద్రాసులోనే జరిగింది.

సుశీల మితభాషిణి. అధిక ప్రసంగాలు చెయ్యదు. స్టూడియోకు వస్తే తనే మిటో, తన పనేమిటో అంతవరకే! పాట పాడేసిన తర్వాత తలవంచుకుని తిన్నగా కార్లో యింటికి వెళ్లిపోతుంది. సుశీలన్న తెలియని కొంతమంది ఆమెకు అహంభావం అనుకుంటారు. కాని, ఆమె గొంతులో ఎంత శ్రావ్యత, మధురిమ నిండి ఉన్నవో మని షిలో అంత మంచితనం, మర్యాద ఉట్టి పడుతవి.

సంగీత సాధనలోను, అనురాగం పంచి యిచ్చే భర్త సాన్నిధ్యంలోను సుఖప్రదమైన జీవితం గడపటం కన్న - స్త్రీగా సుశీలకు కావలసింది ఏమున్నది?



'శ్రీమతి'లో కాంతారావు, శారద

[illegible],

శ్రీమతి

ప్రేమ [illegible] జీవితం వస్తుంది [illegible]. తప్పనిసరిగా అనుభవిస్తుంటారు [illegible] పిచ్చివాళ్ళయే వాళ్ళు కొందరు, [illegible] కాని కొందరు, ఆత్మహత్యలు [illegible] కూడా చేసుకొంటారు. ఇటువంటి [illegible] ప్రేమించిన గాథ [illegible]. ప్రేమించానని [illegible], [illegible] తిరిగి వర్తించరు. [illegible] ప్రేమించుకున్న వ్యక్తి మధ్య [illegible] జరుగుతుంది; కట్టుబాట్ల [illegible] ప్రతిసక్తులూ కలబడ [illegible]. విరుద్ధ నిర్ణయం తీసుకున్నాడే [illegible] కథ సాగుతుంది. ఇది ప్రేమకు పెళ్ళికి మధ్య జరిగిన పరీక్ష. ప్రేమ [illegible] నెగ్గినప్పుడు ఏ శక్తులూ అడ్డు నిలవ్వు. భయపడి అవే పారిపోతాయి. ప్రేమించిన మనసు ద్వేషించదు. పవిత్రమైన ప్రేమ బలి కోరదు. ప్రతీకారానికి పూనుకోదు. కాని, ఆవేదన భరించరాని స్థితివచ్చినప్పుడు తనకు తానే శిథిలమైపోతుంది. తనకు తానుగానే నాశనమైపోతుంది. ఆత్మ [illegible]తో తన ప్రేమను అంకితం చేస్తుంది. ఇది ఆత్మబలానికి పరీక్ష; ప్రగాఢ విశ్వాసానికి రక్ష; ప్రతిసక్తులకు శిక్ష; ప్రేమలో దైవత్వమున్న దనడానికి సాక్షీభూతమైనదిసు.—ఇదంతా ఈ చిత్రంలోని కథా భావానికి సంక్షిప్త సమీక్ష. 'పడతి, ప్రేమించిన వాడితో కాకుండా మరొకడితో పెళ్ళవుతున్నప్పుడు అది రెండో పెళ్ళే అవుతుంది, అలానే మగాడూను.' అనే పరమ సత్యాన్ని [illegible] వ్యసేందు సాక్షి చిత్రం శ్రీమతి. 'సినిమాల్లో ప్రేమ వుండడం వేరు, ప్రేమలో సినిమా నిండడం తీరు వేరు.' ఈ చిత్రం తీరుతెన్నులు మహో[illegible]ంగా వున్నాయి. అయితే ఇంత బరువైన కథను మనవాళ్ళు [illegible] ఆయుగలరా అనేదే ప్రశ్న. కథలో ప్రేమకు ఎలాగైతే పరీక్ష పెట్టబడిందో, అలాగే జనంలో 'శ్రీమతి'కీ ఒక పరీక్ష!

'రాయనివాడు కవికాడు.., ఏడ్వనివాడు ప్రేమికుడు కాడు..' అంటూ కెంటూ వేశాడు రవి. పర్యవసానంగా శ్రీమతి చుట్టూ రంగులరాట్నం తిరిగింది. ఆ రాట్నంలో రకరకాల మనుష్యులు, విభిన్నశక్తులు ఆవిష్కరించారు. నవ్వారు, ఏడ్చారు, ఉసిగొల్పారు. ఇది కథలో పాత్ర గొప్పతనం కోసమా? నటనలో గీటు పెట్టేందుకా? అనే ప్రశ్న ఉదయిస్తుందిక్కడ. పోటీమేటి తారల్లో పోటీ పడిన శారద, నటనలో విశారద అనిపించుకొంది. ప్రేమించిన రవిగా 'కాంతారావు' పిచ్చివాడయితే, ప్రేమించిన సరోజగా ప్రేమించినప్పుడే పెళ్ళాడేశానే శ్రీమతి 'శారద' చుట్టూ సాలెగూడు అల్లుకుంది. ఆ గూటిలోంచి బయటపడే నాటికి రవి బాట మారిపోయింది. కథ ఇక్కడే మలుపు తిరిగి, అనేక ప్రశ్నార్థకాల చిక్కుల్లో ప్రేక్షకులు ఉక్కిరిబిక్కిరవుతారు.

కాలేజీలో ప్రేమించుకుని పెళ్ళికి మళ్ళీ కలుసుకుందామనుకున్న సరోజ, రవిల జంట మధ్య సరోజ సవతి తల్లి, ఆ తల్లి[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. ఉత్తర ప్రత్యుత్తరాల్ని [illegible] [illegible] [illegible] [illegible] చచ్చిపోయాడని సరోజకు, సరోజ పెళ్ళి చేసుకుందని రవికి చెప్పింది [illegible] మధ్య ద్వేషం పెంచి స్వార్థం పండించుకుంటారని వ్రాశారు. సవతి తల్లిగా [illegible] [illegible] వేషం వేసుకుంది. రవి పిచ్చివాడయ్యాడు. ప్రేమించి [illegible] [illegible] [illegible] పద్మగా 'వాసంతి' రవిని పిచ్చి నుండి తప్పించి మనిషిని చేసి అతనిలో [illegible], [illegible] తీసింది. ఇక్కడ వెంకట్‌గా 'చలం' చక్కని పాత్ర ధరించి ప్రేమకు ప్రాణం పోశాడు. [illegible] అయిన సరోజను శ్రీమతిని చేసి [illegible] [illegible] పద్మ.

కాంతారావు నటనలో కొత్తదనమూ విశేషమూ వుంది. పాత్ర ఎంత క్లిష్టమైందీ అన్న అభిప్రాయం శారద నటనలో మాయమైపోతుంది. సరళమైన ఉచ్చారణ, నటనలో సహజత్వం, భావప్రకటన ఇత్యాది గుణగణాలు అందమైన అమ్మాయిలో వుండడం ఒక ప్రత్యేకత. వాసంతి తన బరువు పాత్రను చక్కగ నిర్వహించింది. ప్రేమకే కాకుండా తన పాత్రకూ ప్రాణం పోశాడు చలం. సవతితల్లిగా సూర్యకళ, తమ్ముడు శేషుగా సత్యనారాయణ యధోచితంగా నటించారు. ఏకాంబరంలో రంగులు వెదజల్లాడు రామన్నపంతులు, తిమ్మయ్యగా అల్లు రామలింగయ్య హాస్యయ్య అనిపించాడు. ప్రభాకుమారి, బాలకృష్ణ పాత్రల మేరకు పరవాలేదు. [illegible] పేకేటి శివరాం గిలిగింతలు పెట్టగా, నిర్మల తన పాత్రలో వైశిష్ట్యాన్ని చక్కగా పోషించింది. కొత్త సినిమాల్లో కూడ లేమనుకున్న కె.[illegible] రాజారావు, కె. వి. యస్. శర్మ ఈ చిత్రంలో నవీనంగా కనిపిస్తారు.

'మోగింది గుడిలో గంట...', 'వెలిగెను చీకటిలో..' కుతూహలాన్ని కలిగిస్తాయి. పాటలు రాసినవారు శ్రీశ్రీ, పినిశెట్టి, ఆరుద్ర; మాటలు: పినిశెట్టి; కథ: టి.యస్.రాయుడు. శ్రీ [illegible] సంగీతం శ్రవణానందంగా వుంది. చిత్రం ఇంత కట్టుదిట్టంగా చిత్రీకరించడానికి కారణం దర్శకుడు విజయారెడ్డి అని వేరే చెప్పక్కర్లేదు. ఈ చిత్రనిర్మాణ సంస్థ శ్రీనిలయం పిక్చర్స్ బహుధా ప్రశంసనీయమైంది.

— పి. కనకాంబరరాజు.

చిత్రలహరి

సాయంకాలం ఆరుగంటల వేళ. వీనస్ స్టూడియోలో మూడవఫ్లోరు బయట కుర్చీలో కూచుని షూటింగు విరామ సమయంలో వెలగపండు తింటున్నది, నటి దేవిక. ఆమె చెంతకు వెళ్ళి "వెలగపళ్ళు అంటే మీకు యిష్టమా?" అడిగాను. "ఏం, మీరేమన్నా రాస్తారా?" అంటూ నవ్వింది



'సత్యమే జయం'లో రాజశ్రీ.

కాని, తనకు యిష్టమైనా, అయిష్టమైనా, చెప్పనేలేదు. ఆమెలో లౌక్యం ఉంది. అంత టప్పున పట్టుబడదు. పక్కన మరో అయిదారు వెలగపళ్ళు ఉన్నవి. వాటిని బట్టి చెప్పవచ్చు, ఆమెకి యిష్టమని. వాటిలోంచి ఒకటి తీసి నాకు యిచ్చింది. "పంచదార అద్దుకు తినండి, బావుంటుంది" అన్నది. ఎవరో పంచదార తీసుకొచ్చి అందించారు. దేవిక ఉన్నచోట ఎంతో సందడిగా ఉం

కొత్త శీర్షిక ఎందుకు?

సినిమా శీర్షికలో 'కొత్తదనం' కావాలని కోరేవారికి కొత్త ఆకర్షణ!! (అందుకే...)

ఎందుకు?

మీకు సందేహాలేమైనా ఉంటే 'ఎందుకు?' కేరాఫ్ 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక', పో. బా. 212, మద్రాసు-1కి రాయండి.

ఒక సుప్రసిద్ధ పాత్రికేయుడు మీ సందేహాలను 'తీరుస్తారు'

రెండు వారాలకొకసారి వచ్చే

'ఎందుకు?'

శీర్షికకు ప్రతిసారి ఆ సంచికలోని 'ఉత్తమ ప్రశ్న'కి రు. 10లు బహుమతి ఇస్తాము!

సందేహాలున్నవాళ్ళంతా మీ ప్రశ్నలను 'ఎందుకు'కు పంపించండి!!

ఇక— కొంటె ప్రశ్నలు వేసేవారు కొంటె సమాధానాలనే ఎదురుచూడవచ్చు!! (పోతే ఇక— బహుమతి ఎలా, ఎందుకు ఇచ్చారని వివాదం అనవసరం...)



'రక్తసింధూరం'లో రాజశ్రీ, శోభన్‌బాబు.

చిత్రలహరి

ఉంటాడు. చిన్నపిల్లలా ఆడుతూ అల్లరి చేస్తూ సరదాగా ఉంటుంది. ఎదుటి వారిని నవ్విస్తూ తను హాయిగా నవ్వుతుంది.

* * *

ఫ్లోర్ కోసం ఉన్న సెట్ శ్రీకాంత్ ప్రొడక్షన్స్ వారి "పిన్ని" చిత్రానికి సంబంధించినది. ఇందులో దేవిక సీత పాత్ర ధరిస్తున్నది. ఈ పాత్ర బహు కష్టతరమైనది. ఇంటికి పెద్దకూతురై కుటుంబానికి బరువు బాధ్యతలు మోయవలసి రావటం, కుటుంబ సౌఖ్యం కోసం తన ప్రేమను త్యాగం చేసి—పిల్లాజెల్లలతో ఉన్న ఒక విధురునికి రెండవ అర్ధాంగి కావటం, ఆ పిల్లలను కన్నతల్లి కన్న మిన్నగా సాకటం, వాళ్ళందరి సుఖదుఃఖాలను అనుభూతులను తనవిగా చేసుకుని అనుభవించటం యీ పాత్ర లక్షణాలు. చిత్రంలో మిగిలిన అన్ని పాత్రలూ సీత పాత్ర చుట్టూ తిరుగుతవి. ఈ పాత్ర పోషణలో దేవిక ఎంతో మెలకువ, నేర్పు కనపరచింది. ఆమె తమ్ముడుగా శోభన్‌బాబు, మారుటి కుమార్తెగా విజయనిర్మల, భర్తగా రేలంగి, ప్రియుడుగా కాంతారావు నటిస్తున్నారు. ఈ చిత్రం విడుదల అయింతర్వాత దేవిక 'కేరెక్టర్ స్క్రీన్' అనిపించుకుంటుంది.

* * *

కేరెక్టర్ స్క్రీన్ అంటే జ్ఞాపకం వచ్చింది. ఇటువంటి అవకాశం ఒకటి కృష్ణకుమారికి వచ్చింది ఈ మధ్యనే. శరత్ బాబు నవల "రామేర్ సుమతి" ఆధారంగా బాబు మూవీస్‌వారు నిర్మిస్తున్న సినిమాలో ఆ అవకాశం కృష్ణకుమారికి లభించింది. బాగా చెయ్యాలనే ఉత్సాహమూ, కృషీ తపనా ఉన్న 'కృష్ణ'కు యీ అవకాశం రావటం అభినందించదగ్గది. 30 రోజులు ఇన్‌డోరూ, 15 రోజులు అవుట్‌డోర్ తోనూ యీ చిత్ర నిర్మాణం ముగుస్తుంది. ముళ్ళపూడి వెంకటరమణ సంభాషణలూ, అశ్వత్థామ సంగీతమూ, ఎం. కె. రాజు ఛాయాగ్రహణ దర్శకత్వమూ వహిస్తున్న యీ చిత్రానికి ప్రతిభాశాలి శ్రీ కె. ప్రత్యగాత్మ దర్శకుడు. నిర్మాత అక్కినేని సంజీవరావు.

* * *

"రాత్రి బొంబాయి నుంచి తెలిగ్రాఫ్ ట్రంక్ కాల్ వచ్చింది. "చోటాభాయి" బాగా వెళ్తున్నదని! అప్పుడే బాబు మూవీస్ కార్యాలయంలోకి అడుగు పెడుతూ చెప్పారు, శ్రీ ప్రత్యగాత్మ. ఈ వార్త తెలిసిన దాటికి ఆ చిత్రం మూడవవారంలోకి ప్రవేశించింది. చోటాభాయి చిత్రాన్ని చూసి, ప్రఖ్యాత హిందీ నటుడు రాజేంద్రకుమార్ ఎంతో మెచ్చుకున్నారుట. మెచ్చుకుని "నా కన్న నా మిసెస్ తీర్పు ఖచ్చితంగా ఉంటుంది" అన్నారుట. మిసెస్ రాజేంద్రకుమార్ కూడా చూసి "ఇందులో పాత్రధారులను కదలించే సంఘటనలెన్నో ఉన్నాయి. చిత్రం చూస్తూ నేను చాలాచోట్ల ఏడ్చేశాను. ఇంత మంచి చిత్రాన్ని ఈ మధ్యకాలంలో చూడలేదు" అని చెప్పారుట. ఉత్తరాది వారందరి దృష్టిని ఆకర్షించే విధంగా "చోటాభాయి" చిత్రాన్ని రూపొందించిన తెలుగు దర్శకుడు ప్రత్యగాత్మను చూసి, తెలుగు వాళ్ళందరూ గర్వించదగ్గ విషయం. ప్రస్తుతం ఆయన "తమన్నా" అనే మరో హిందీ వర్ణచిత్రానికి దర్శకత్వం నెరపుతున్నారు. నవంబరు 2న బొంబాయిలోని రూప్‌తారా స్టూడియోస్‌లో యీ చిత్రానికి ప్రారంభం జరిగింది. మాలాసిన్హా, బిశ్వజిత్, శశికళ, ముఖ్య పాత్రధారులు. చోటాభాయి విజయాన్ని పురస్కరించుకొని పలువురు బొంబాయి నిర్మాతలు తమ చిత్రాలకు దర్శకత్వ



'[illegible]'లో [illegible], [illegible].

కల్పించవలసిందిగా శ్రీ ప్రత్యగాత్మను కోరుతున్నారు.

"జనవరిలో రెండు హిందీ చిత్రాలకి పికప్ చేద్దామనుకుంటున్నాను" అంటూ చెప్పారు ప్రత్యగాత్మ "అప్పటికి [illegible] చిత్రనిర్మాణం పూర్తి అవుతుంది." "[illegible] చిత్రం ఎప్పుడు ప్రారంభిస్తారు?" అని అడిగాను. "బహుశా మార్చి వరకూ పడుతుంది" అన్నారు.

ఆత్రేయ వెయ్యి తిరిగిన రచయిత. ఆ సంగతి యిప్పుడు ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేకపోయినా, సందర్భం వచ్చింది కనుక యిక్కడ చెప్పుకోవలసి వస్తున్నది. నాటక రచనలోనూ, గేయ రచనలోనూ, విశేషమయిన అనుభవం ఉన్న వ్యక్తి. నాటక, గేయ సాహిత్యాలలో ఏది గొప్పగా రాయగలరూ అంటే రెంటినీ దేనికది ప్రత్యేకతగా రాయగలరని చెప్పవలసి ఉంటుంది. ఆయనలో భావసంపద అమితంగా ఉంది. సజీవ సాహిత్యం ఉంది. అందుకే ఆత్రేయ రచనలు సహజత్వాన్ని సంతరించుకొని ఉంటవి. "మనిషి ఓ మనిషి యుగయుగాలుగా తరతరాలుగా మంచిని హింసించినదీ, వంచించినదీ.. నువ్వు! నువ్వు! నువ్వే!!" మనిషిలోని లోపాన్ని ఎత్తిచూపుతూ సనాతనత్వానికి మేలుకొలుపు పాడే పాట! స్వంత చిత్రానికని రాసుకున్నారు. దేవుడు, దైవత్వం మీద కన్న, మానవత్వం, మానవశక్తి మీద ఆయనకి నమ్మకం ఎక్కువ. స్వంత చిత్రనిర్మాణం ఆరంభించారు. మిత్ర ప్రొడక్షన్స్ పేరిట "చిన్నారి మనసులు" చిత్రం తీస్తున్నారు. ఇది పిల్లల చిత్రం కనుక, పిల్లలకు నెహ్రూజీ యిష్టుడు గనుక, నెహ్రూజీ పుట్టిన రోజు (నవంబరు 14న) నైన చెప్పుకున్న పాట రికార్డింగ్‌తో ప్రారంభించారు. సాధారణంగా ఎవరైనా ఒక చిత్రం మొదలు పెడుతున్నప్పుడు దేవుళ్ళ పటాలు పెట్టి పూజచేసి కొబ్బరి కాయ కొట్టడం ఆనవాయితీ. అలాంటి దేమీ లేకుండా ఆత్రేయ నెహ్రూజీ పటానికి మాలవేసి పాటతో ఆరంభించారు. పాడింది సుశీల. చక్కని వరుసవేసి సంగీతం సమకూర్చింది సంగీత దర్శకుడు సత్యం. పాట మధ్యలో సుశీల కంఠంతో పాటు మరో భావయుతమైన అమ్మాయిల కంఠాలు కూడా వినిపిస్తవి. ఈ చిత్రానికి కథ, మాటలు, పాటలు రాయడంతోపాటు దర్శకత్వపు బాధ్యతనూ వహిస్తున్నారు, ఆత్రేయ. పిల్లల చిత్రం నిర్మించాలని చిరకాలంగా ఆయనకు ఉన్న కోరిక ఇన్నాళ్ళకు యిలా నెరవేరబోతున్నది.



'కన్నెపిల్ల'లో జయలలిత.

"పీరమేడు చూశారా?" అడిగింది శారద. జార్జెట్ సిల్కు చీర కట్టుకుని గులాబీరంగు బ్లవుజు వేసుకున్నది. మెడలో ఒంటిపేట బంగారు గొలుసు అందంగా మెరుస్తున్నది. "లేదు. ఎక్కడుంది?" అన్నాను. "చూడవలసిన పట్నమండీ! కొచ్చిన్‌కి ఎనభయ్ మైళ్ళ దూరాన ఉంది. కేరళకు హిల్‌స్టేషన్. ముఖ్యంగా సమ్మర్‌లో ఎంతో బావుంటుంది.. నాకు అక్కడ మలయాళ చిత్రాల షూటింగులు ఉంటుండటం వల్ల అప్పుడప్పుడూ వెళ్తుంటాను." అన్నది. కేరళకీ హిల్‌స్టేషన్ ఉంది. ఎటొచ్చీ చెప్పుకోదగింది మనకే లేదు.

"కాస్ట్ ఆఫ్ లివింగ్ కూడా తక్కువే. నేనొకసారి పీరమేడు షూటింగ్‌కి వెళ్ళినప్పుడు ఒక హోటల్లో దిగాను. పెద్దగది. అధునిక సౌకర్యాలు అన్నీ ఉన్నాయి. అది ఏ యాభై రూపాయలో, అరవై రూపాయలో ఉంటుందనుకున్నాను. తీరా కనుక్కుంటే ఎనిమిది రూపాయలట! చాలా ఆశ్చర్యం వేసింది." అన్నది శారద నవ్వుతూ. తీరిక చేసుకుని వెళ్ళగలిగేవారికి [illegible] ఉంటుంది మన పీరమేడు!


—మోహన్ కుమార్



'బంగారుకలలు'లో నాగేశ్వరరావు, వాణిశ్రీ

జవాబులు


(క) "మొదటి గ్లాసులోని పాలు ఎక్కువ బయటికి పోయాయి" అంటారు చాలా మంది. "ఏమంటే చిక్కని పాలు తీసుకుని, పాలు కలిపిన నీళ్ళు తిరిగి పోశావు కదా" అంటారు. కాని, నిజానికి పాల గ్లాసులో నుంచి బయటికిపోయిన పాలు' నీళ్ల గ్లాసులో నుంచి బయటికి పోయిన నీళ్ళు సరిగ్గా సమానం! నమ్మకం కలగడం లేదా? అల్లా అయితే ఈ తర్కం వినండి. సౌలభ్యంకోసం మొదటి గ్లాసులో 4 ఉగ్గు గిన్నెల పాలు, రెండో గ్లాసులో 4 ఉగ్గు గిన్నెల నీళ్ళు ఉన్నాయనుకుందాం. పాలగ్లాసులో నుంచి ఒక గిన్నెడు పాలుతీసి













నీళ్ళగ్లాసులో పోస్తే, అందులో 5 గిన్నెల మిశ్రమం ఉంటుంది. అందులో 1/5 పాలు 4/5 నీళ్ళూనూ. ఈమిశ్రమం ఒక గిన్నెడు తీసి పాలగ్లాసులో కలిపితే, అందులో ఇదివరకున్న 3 గిన్నెల పాలకు, 1/5 గిన్నె పాలు, 4/5 గిన్నె నీళ్ళు అదనంగా వచ్చి చేరేయి అంటే అందులో 3 1/5 గిన్నెల పాలు 4/5 గిన్నె నీళ్ళుంటాయి. నీళ్ళగ్లాసులో 3 1/5 గిన్నెలనీళ్ళు, 4/5 గిన్నెపాలు మిగులుతాయి. కనుక పాలగ్లాసులో నుంచి బయటికి పోయిన పాలు, నీళ్ల గ్లాసులో నుంచి బయటికి పోయిన నీళ్ళు సరిసమానం.

అన్నట్టు మిశ్రమాలను సరిగ్గా కలిపినా కలపకపోయినా మన సమాధానం మారదు.

అనిపిస్తుంది. ఒక కోడిగుడ్డును చిదిపి, సగం అమ్మితారా ఎక్కడేనా? మిగిలిన సగం గుడ్డూ చేతబట్టుకుని కొంత దూరం వెళ్ళి మరొకడికి ఎల్లా అమ్మగలిగింది? మరోసారి జాగ్రత్తగా ఆలోచిస్తే ఈ అనుమానాలు రావు. మొత్తం గంపలోని గుడ్లు 295.

(ట). ఈ లెక్కచేయడం అసాధ్యం!

(త). 203=7×29 అని వ్రాయవచ్చు. లేక గణిత పరిభాషలో 203కి, 7,29 అనేవి రెండేగుణకావయవాలు. ఇందులో ఒకటి పిల్లల సంఖ్య, మరొకటి ఐస్‌క్రీమ్ ఖరీదు అయి ఉండాలి. ఐస్‌క్రీమ్ ఖరీదు పదిపైసలకు పైన కనుక పిల్లలు ఏడుగురు, ఐస్‌క్రీమ్ ఖరీదు ఒక్కొక్కటి 29 పైసలు అని తెలుసుకోవచ్చు.

(ప). పగలు 7 గజాలు ఎక్కి, రాత్రి 5 గజాలు జారిపోతోంది కనుక రోజుకి 2 గజాలు ఎగబ్రాకుతోంది నత్త. మొత్తం 20 గజాలు పాకిరావాలి కనుక, పదిరోజులు పడుతుంది అనుకునేరు. కాదు. 7 రోజులు పూర్తి అయేసరికి 14 గజాలు ఎక్కుతుంది. ఇంక 6 గజాలు మిగిలేయి. 8వ రోజున చీకటి పడకముందే— సూర్యాస్తమానం అవడానికి ఇంకా గం. 1.43 ని. ఉండగా— మిగిలిన 6 గజాలు ఎగబాకి నూతి బయటికి వచ్చేస్తుంది. బయటికి వచ్చాక ఇంక జారదుగా. ●

పుస్తకాలు

రాధిక:

రచయిత్రి శ్రీ [illegible]. వెల రు. 4—50. ప్రతులకు: నవజ్యోతి పబ్లికేషన్స్, [illegible] రోడ్, విజయవాడ —2.

ఈ నవల 'ముందు మాట'లో శ్రీ [illegible] వెంకటేశ్వరరావు ఇలా అన్నారు: "రాధిక నవల బహుశా రచయిత్రి ప్రథమ ప్రయత్నం. అయితేని [illegible] భాష [illegible], [illegible] [illegible] ఇంతకంటె [illegible] సృష్టిని [illegible]."

[illegible] ఒక్కొక్కరి [illegible] రచయిత్రి. [illegible], గ్రామోద్ధరణ, [illegible], [illegible] విశేషం, [illegible] పంపిణీ, సంఘసేవ, [illegible] కంట్రోలు — మొదలయిన ఈ నాటి ముఖ్య సమస్యలన్నీ నవలలో ప్రతిబింబిస్తున్నాయి.

ముగ్గురూ అప్పుడప్పుడు. [illegible] కథానాయకుడు గోపాల్. అతడు పరికట్నం లేకుండా పెళ్లాడిన రాధిక కథానాయిక. అన్న లిద్దరూ అన్యాయం చేసి ఆస్తులు పంచుకుపోగా, తనవంతు వచ్చిన కొద్ది ఆస్తితోనే తృప్తిపడి పూరుకున్నాడు గోపాల్. భూసారాన్ని నమ్ముకుని బంగారుపంట పండించాడు. కృషికి తగినట్టు ప్రభుత్వ బహుమతులూ, ప్రశంసలూ అందుకున్నాడు.

గోపాల్ తల్లి పార్వతమ్మ. పెద్ద కోడళ్ళ తియ్యతియ్యటి కబుర్లకు మోసపోయి, తన నగా— నట్రా, డబ్బూ— దస్కమూ వాళ్లకి ముట్టచెపుతుంది. అవిడ చేతిలో పైసా తమ చేతుల్లో పడగానే, అత్తగారిని తరిమివేశారు వాళ్ళిద్దరూ. ఇప్పుడు పార్వతమ్మకు ఖర్త చెప్పిన తుది పలుకు గుర్తుకొచ్చింది — ఎప్పటికైనా కడసారి హాడి దగ్గరే ఉండి, రోజులు గడుపుకోమని. అలాగే అవిడ గోపాల్ పంచని చేరి, మనుగడ సాగిస్తుంది.

ఈ నవల చదువుతున్నంతసేపూ లియోటాల్‌స్టాయి ప్రసిద్ధ కథ 'ఐవన్ ది ఫూల్' జ్ఞాపకానికి వస్తుంది. రెండవ సగంలో తగిలే 'విజయ వృత్తాంతం' తెచ్చి పెట్టినట్టు అనిపిస్తుంది.

ఎత్తుబడి ఎంతో ఆహ్లాదంగా ఉంది. పుస్తకానికి 'రాధిక' పేరు పెట్టిన కారణం చివరికి వెల్లడి కాలేదు. ఇది ఒక ప్రశ్న.

—[illegible]

ఇందిరా గాంధి

ఇందిరాగాంధి జీవిత [illegible] ఈ పుస్తకానికి 'ప్రపంచ రత్నం' ఇందిరాగాంధి అనే నామకరణం చేశారు. రచయిత 'సదీరా'. పిల్లలుచదువుకొడానికి అనువుగా వుండేందుకు [illegible] అక్షరాలో పవిత్రంగా ముద్రించిన ఈ 120 పేజీల పుస్తకం వెల రు. 2—50. ప్రతులకు: కొండా శివయ్య అండ్ సన్స్, పబ్లిషర్స్, హైదరాబాదు.

జీసను సందేశం

క్రైస్తవ చరిత్రను [illegible] ఈ [illegible] రచన టాల్‌స్టాయ్. శ్రీ [illegible] ప్రకాశకులు చేసిన అనువాదానికిది రెండవ కూర్పు. 56 పేజీలు పుస్తకం వెల—60 పైసలు. ప్రకాశకులు:

అంత్యోదయ మండలి, [illegible] (వయా) హైదరాబాదు, [illegible].

వేంకటేశ శతకము

'[illegible]' అనే [illegible] వద్యాల వాగంటి [illegible] తంత్రరావు బి. ఏ. గారు. [illegible] 'రాము [illegible]' [illegible] లోనే ఈ శతకం [illegible]. 19 పేజీల్లో 11[illegible] పద్యాలు గల ఈ శతకం వెల 50 పైసలు. [illegible] పేర [illegible] రాస్తే పుస్తకం దొరుకుతుంది.

—నీరజా ●

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S.Sambhu Prasad.

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA




వస్తోంది!
గౌరి ప్రొడక్షన్స్ వారి
గోపాలుడు భూపాలుడు
నిర్మాత: కె.భావనారాయణ దర్శకత్వం: G.విశ్వనాథం
NAVRANG

తప్పక చూడండి

మనిషిలో మంచి అన్నది పెంచుకుంటేనే తప్ప
మానవ జాతికి మనుగడే లేదని నిరూపించే
నిరుపమాన చిత్రం

వాహినీ వారి

రంగుల రాట్నం

నిర్మాత-దర్శకుడు

బి.యన్.రెడ్డి

రచన:నరసరాజు..కెమెరా:రాజగోపాల్
కళ:శేఖర్..కూర్పు:మణి
సంగీతం:రాజేశ్వరరావు-గోపాలం



ఆంధ్ర-సీడెడ్: విజయ రిలీజ్ * నైజాం ఉషాఫిలిమ్స్
మైసూర్ విజయ పిక్చర్స్ సర్క్యూట్